నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

v i s yi t a u a s c @o m h t t p : / / e సంపుటి11 | సంచిక 98a

శుక్రవారం | 2 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : విదియ మ.3.57, మఖ సా.5.00, వర్జ్యం రా.11.50 నుంచి 1.22 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 8.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు సూర్యోదయం : ఉ.6.52 గం; సూర్యాస్తమయం: సా. 6.08 గం.



పల్లెబాటన పద్దు

గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం లక్ష్యంగా బడ్జెట్

• పార్లమెంట్ ఎన్నికలకు ముందు మోడీ సర్కార్ చివరి పూర్తి స్థాయి బడ్జెట్ • జీఎస్టీ అమల్లోకి వచ్చాక ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ • అధికమొత్తం వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయింపు • సంస్కరణలతో భారత్‌ను గాడిన పెట్టామన్న జైట్లీ • బడ్జెట్ అంచనా రూ. 21.57 లక్షల కోట్లు • డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం రూ. 80 వేల కోట్లు • ద్రవ్య లోటు 3.3 శాతం • పెరిగిన ప్రత్యక్ష పన్ను చెల్లింపుదారులు • జీఎస్టీ వసూళ్లు కూడా పెరిగాయన్న జైట్లీ • రూ. 1.58 లక్షల కోట్ల రైల్వే బడ్జెట్ • చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలకు రూ. 3,790 కోటు • గ్రామీణ పారిశుద్ధ్య పథకానికి రూ. 16,713 కోట్లు • వ్యవసాయ రుణాలకు రూ. 11 లక్షల కోట్లు • ఎస్సీల సంక్షేమం కోసం రూ. 56 వేల కోట్లు, ఎస్టీలకు రూ. 39 వేల కోట్లు • రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ల వేతనాలు పెంపు • ప్రస్తుతం భారత్ ఏడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ • కొత్తగా 8 కోట్ల మంది పేద మహిళలకు ఉచితంగా ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు: జైట్లీ

సంగ్రహంగా బడ్జెట్ : కీలక గణాంకాలు


అంకెలు కోట్ల రూ.	2016-17 అసలు	2017-18 బడ్జెట్ అంచనాలు	2017-18 సవరించిన అంచనాలు	2018-19 బడ్జెట్ అంచనాలు
రెవెన్యూ వసూళ్లు	13,74,203	15,15,771	15,05,428	17,25,738
క్యాపిటల్ వసూళ్లు	6,00,991	6,30,964	7,12,322	7,16,475
మొత్తం వసూళ్లు	19,75,194	21,46,735	22,17,750	24,42,213
మొత్తం వ్యయం	19,75,194	21,46,735	22,17,750	24,42,213
రెవెన్యూ లోటు	3,16,381	3,21,163	4,38,877	4,16,034
ప్రభావిత రెవెన్యూ లోటు	1,50,648	1,25,813	2,49,632	2,20,689
ద్రవ్యం లోటు	5,35,618	5,46,531	5,94,849	6,24,276
ప్రాథమిక లోటు	54,904	23,453	64,006	48,481

న్యూఢిల్లీ: 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అంతకు ముందు లోక్‌సభలో సభ్యులందరూ ఎంపీ చింతామణి మంగ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం స్పీకర్ అనుమతితో జైట్లీ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. 2018-19 సార్వత్రిక బడ్జెట్‌కు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పార్లమెంటు హాలులో ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి మండలి బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసింది. ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. జీఎస్టీ మిగతా 6లో



రూపాయి రాక


1 అప్పులు : 19
2 కార్పొరేషన్ పన్ను : 19
3 ఆదాయపు పన్ను : 16
4 కేంద్ర ఎక్సైజ్ పన్ను : 8
5 జీఎస్టీ, ఇతర పన్నులు : 23
6 పన్నేతర ఆదాయం : 8
7 కస్టమ్స్ : 4
8 రుణేతర మూలధన వసూళ్లు : 3



గణాంకాలన్నీ పైసల్లో

రూపాయి పోక

1 ఇతర ప్రణాళికేతర వ్యయాలు : 8
2 పెన్షన్లు : 5
3 పన్నుల్లో రాష్ట్రాల వాటా : 24
4 ఫైనాన్స్ కమిషన్, ఇతర బదలాయింపులు : 8
5 రక్షణ రంగం : 9,
6 సబ్సిడీలు : 9
7 వడ్డీ చెల్లింపులు : 18
8 కేంద్ర రంగ పథకం : 10
9 కేంద్రం అందించే పథకం : 9




ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం



దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబం చేలా బడ్జెట్ ఉందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. సామాన్యులు, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఎంతో అనుకూలంగా ఉందన్నారు. రైతు లు, దళితులు, గిరిజనులకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందని అభిప్రాయప డ్డారు. ఈ బడ్జెట్ దేశ ప్రగతికి దిశానిర్దేశం చేసేలా ఉంది. సులభతర జీవన విధానానికి వూతమిచ్చేలా ఉంది.

పేద, మధ్యతరగతి వర్గానికి ఉపయోగం



ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని నితిన్ గడ్కరీ కొనియాడారు. ఇది దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. అంతే కాకుండా బడ్జెట్‌లో ప్రకటించిన యూనివర్సల్ హెల్త్ స్కీమ్ దేశంలోని 40 శాతం మంది ప్రజలకు ప్రయోజకరంగా ఉందని ట్విట్టర్ పేర్కొన్నారు.

చర్యల కోసం వేచి చూడాలి




ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యం బడ్జెట్ విషయంలో తన దయాగ్నసిస్‌ను వినిపిం చారు. మరి రోగి (ఆర్థిక శాఖ, మోడీ ప్రభుత్వం) దీని గురించి సరైన చర్యలు తీసుకుంటుందో, లేకపోతే పట్టించుకోకుండా వదిలేస్తుందో వేచి చూడాలి అంటూ అంటూ ప్రభుత్వంపై పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఏవి ఖరీదు, ఏవి చౌక


ప్రియం అయ్యే వస్తువులు



కార్లు, మోటార్‌సైకిళ్లు,
మొబైల్ ఫోన్‌లు
వెండి, బంగారం, వజ్రాలు
కూరగాయలు, పండ్ల రసాలు




సన్‌గ్లాస్‌లు
పర్ఫ్యూమ్‌లు, టాయిలెట్ వాటర్స్



సన్‌స్క్రీన్, సన్‌ట్యాన్, మానిక్యూర్, పెడిక్యూర్ ప్రిపరేషన్‌లు
ప్రీ షేవ్, షేవింగ్ లేదా ఆఫ్టర్ షేవ్ ప్రిపరేషన్‌లు



ట్రక్, బస్సు రేడియల్ టైర్‌లు
పట్టు వస్త్రాలు, పాదరక్షలు



ఇమిటేషన్ ఆభరణాలు
స్మార్ట్ వాచ్, ఎల్ఇడి టివి



ఫర్నీచర్, బల్బులు
ట్రైసైకిళ్లు, బొమ్మలు, అన్ని రకాల పజిళ్లు
వీడియో గేమ్ కన్సోల్స్



సిగరెట్, ఇతర లైటర్లు, కొవ్వొత్తులు
గాలిపటాలు, ఆలివ్ ఆయిల్, వేరుశనగ నూనె వంటి ఖాద్య తైలాలు

చౌక కానున్న వస్తువులు



ముడి జీడిపప్పులు
సోలార్ టెంపర్డ్ గ్లాస్



కాక్లియర్ ఇంప్లాంట్‌ల తయారీలో ఉపయోగించే ముడి వస్తువులు, భాగాలు లేదా అనుబంధ వస్తువులు



బాల్ స్క్రూలు, లీనియర్ మోషన్ గైడ్స్ వంటి ఎంపిక చేసిన ఎలక్ట్రానిక్స్, క్యాపిటల్ గూడ్స్

ఉప ఎన్నికల్లో బీజేపీకి పరాభవం

రాజస్థాన్‌లో రెండు సిట్టింగ్ ఎంపి స్థానాల్లో ఓటమి

• రెండు లోక్ సభ స్థానాలకు ఉప ఎన్నికలు • రెండింటిలోనూ కాంగ్రెస్ విజయం • సిట్టింగ్ స్థానాలను కోల్పోయిన బీజేపీ • ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందంటున్న విశ్లేషకులు

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో దాదావు 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి రెఫరెండంగా భావించిన పార్లమెంటు ఉప ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచాయి. మూడు నియోజకవర్గాల్లో (2 పార్లమెంట్, ఒక అసెంబ్లీ) ఉప ఎన్నిక జరుగగా, అత్యంత కీలకమైన అల్వార్, అజ్మీర్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బీజేపీ మిగతా 6లో

నూకారపుతో ఆర్.కృష్ణయ్య భేటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బడుగు నేత, సూర్యపత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశ్‌రావును బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దాదాపు గంటన్నరపాటు బడుగుల అభ్యున్నతి, బడుగుల రాజ్యాధికారంపై విస్తృతంగా చర్చించారు. రాబోయే ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు కలిసికట్టుగా రాజ్యాధికారాన్ని సాధించే అంశంపై చర్చించినట్లు సమాచారం.

అంతే ఇంతే!



ఇక రైతు ఆత్మహత్యలుండవా సార్

గద్దెనెక్కిన సమ్మక్క

పులకించిన భక్త జనం


• నేడు మేడారానికి ఉపరాష్ట్రపతి, సీఎం కేసీఆర్ • ప్రముఖుల రాకకు భారీ బందోబస్తు • ఉపరాష్ట్రపతికి వెండి కుంకుమ భరిణె, జ్ఞాపిక సిద్ధం • కేంద్ర, రాష్ట్ర మంత్రులకూ కానుకలు సిద్ధం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : మేడారం జనజాతరకు సిఎం చంద్రశేఖర్ రావు నేడు రానున్నారు. సమ్మక్క సారక్క దర్శనం కోసం శుక్రవారం మధ్యాహ్నం 3గంటల వరకు మేడారంలో ఉంటారు. ఉద్యమనేతగా కేసీఆర్ చివరిసారి 2012 లో సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. ఇప్పుడు సీఎం హోదాలో వస్తున్నారు. మహాజాతరకు జాతీయహోదా సాధనదిశగా ముందుకెళ్తున్న కేసీఆర్‌మధ్యాహ్నం 12.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరుతారు. మధ్యాహ్నం మిగతా 6లో



తెలుగు ప్రజలకు మొండి చేయి

• బడ్జెట్ సాయంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఏపీ, తెలంగాణ • విభజనచట్టం హామీల అమలుకు రెండు రాష్ట్రాలు ప్రతిపాదన • ఏపీ, తెలంగాణ ప్రతిపాదనలు పట్టని కేంద్ర మంత్రి జైట్లీ • అరకొర సహాయంతో చేతులు దులుపుకున్న వైనం • పోలవరం, కాళేశ్వరం ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుపై స్పష్టత కరువు







ఢిల్లీ, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్‌తో తెలుగు రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరిని కదిపినా కేంద్ర బడ్జెట్‌పై పెదవి విరుస్తున్నారు. ఏపీ, తెలంగాణకు కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ మొండిచెయ్యి చూపించారని రాజకీయనేతలు, ఆర్థిక నిపుణులు మండిపడుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు కేంద్ర బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆశించిన మేర కేటాయింపులు జరగలేదంటున్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ఎన్నో ఆశలు పెట్టుకుని, ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీని కలిసి ప్రతిపాదనలు అందజేశాయి. అయితే ఏపీ, తెలంగాణ చేసిన ఏ ఒక్క ప్రతిపాదనను జైట్లీ పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించలేదు. తాజా బడ్జెట్‌లో ఏపీ నూతన రాజధాని నిర్మాణానికి నిధులు, ఆర్థిక సంఘం నిధులు, ద్రవ్యలోటును భర్తీ చేసేందుకు సాయం, పారిశ్రామిక ప్రోత్సహకాలు, రైల్వేజోన్ ప్రకటన ఇలా రాష్ట్ర విభజనలో ఇచ్చిన పలు హామీలపై బడ్జెట్ సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆశించింది. అయితే బడ్జెట్‌లో వాటి ఊసే లేకపోవడం అధికార తెలుగుదేశం పార్టీ నాయకులను విస్మయానికి గురి చేసింది. పోలవరం ప్రాజెక్టు స్థితిగతులు, నిర్మాణానికి నిధుల ఊతంపై బడ్జెట్‌లో భరోసా కల్పిస్తారన్న అంచనాలను సైతం కేంద్రం విస్మరించింది. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ పెట్టుకున్న ఆశలూ నెరవేరలేదు. ప్రాణహిత-చేవెళ్లను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎయిమ్స్ హామీలు ఆచరణకు నోచుకుంటాయన్న ఆశలు ఫలించలేదు. ఇక మిషన్ మిగతా 6లో

బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు నామమాత్రం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : బడ్జెట్‌లో విశాఖ రైల్వే జోన్ ఊసెత్తకుండా ఏపీ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిన జైట్లీ పలు విద్యాలయాలకు నిధులు కేటాయించి కొంత ఊరటనిచ్చారు. 2018-19 సార్వత్రిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జైట్లీ పంపిన అనేక ప్రతిపాదనలు బడ్జెట్‌లో పక్కనపెట్టేశారు. అమరావతి నిర్మాణానికి సంబంధించి, ఏపీకి రావాల్సిన విభజన రావాల్సిన హక్కులు, హామీలపై ఎలాంటి కేటాయింవులు జరుగలేదు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని పలు విశ్వవిద్యాలయాలతో పాటు విశాఖపోర్టుకు నిధులు కేటాయించినట్లు జైట్లీ ప్రకటించారు. ఏపీ కేటాయింపుల్లో ఏపీ సెంట్రల్ యూనివర్సిటీకి రూ.10 కోట్లు, ఏపీ నిట్‌కు రూ. 54 కోట్లు, ఏపీ ఐఐటీకి రూ.50కోట్లు, ఐఐఎంకు రూ. 42 కోట్లు, ఏపీలో ట్రిపుల్ ఐటీకి రూ.30 కోట్లు, ఏపీ ఐఐఎస్‌సీఆర్‌కు రూ.49కోట్లు, ఏపీ ట్రైబల్ యూనివర్సిటీకి రూ.10కోట్లు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్‌కు రూ.5కోట్లు, ఇండియన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ పెట్రోలియంకు రూ.32 కోట్లు, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు రూ.19.62 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.108 కోట్లు కేటాయించారు.



బడ్జెట్ ముఖ్యాంశాలు

- సాహసోపేత నిర్ణయాలు తీసుకుని పేదరికాన్ని నిర్మూలిస్తామని హామీ ఇచ్చాం



- నిజాయతీ, పారదర్శక విధానాలతో ఎంతో మార్పు వచ్చింది
- మోదీ సంస్కరణలతో వృద్ధి రేటు పెరిగింది
- మరిన్ని విదేశీ పెట్టుబడులు దేశంలోకి వస్తున్నాయి.
- తొలి మూడేళ్లలో సగటున 7.5 శాతం వృద్ధి.
- ఈ సంవత్సరం స్థూల ఆర్థిక వృద్ధి పెరుగుతుంది.
- ప్రస్తుతం భారత్ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ.
- ప్రపంచంలోనే 7వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగాం.
- అతి త్వరలో ఐదవ ఆర్థిక శక్తి ఇండియానే.
- ఈ ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 15 శాతం పెరుగుతాయి.
- వ్యవసాయం, గ్రామీణ రంగాలకు పెద్ద పీట.



- విద్యకు, సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం
- సౌభాగ్య పథకంతో లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపాం.
- 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే సర్కార్ లక్ష్యం
- పలు పథకాలను నేరుగా లబ్ధిదారులకేజ అందిస్తున్నాము.
- రైతుల ఉత్పాదకతను పెంచే చర్యలు తీసుకుంటున్నాం.
- వారికి దిగుబడి, గిట్టుబాటు ధర కల్పనకు కృషి.
- ధాన్యం పప్పు దినుసుల మద్దతు ధరను ఒకటిన్నర రెట్లు పెంచాం.
- నోట్ల చలామణీ రద్దు, జీఎస్టీ వల్ల దీర్ఘ కాలిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి.
- ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి.

WORLD BANK | INTERNATIONAL MONETARY FUND

- నల్ల ధనాన్ని అరికట్టడంలో తొలి అడుగులు పడ్డాయి. మరిన్ని నిర్ణయాలు తీసుకుంటాం.
- పెట్టుబడులను పెంచుతూ, వృద్ధికి సహకరించేలా సంస్కరణలు తీసుకువస్తాం.
- తయారీ రంగంలో వృద్ధి రేటు తిరిగి పట్టాలెక్కింది. ఈ రంగంలో వృద్ధి రేటు ఇప్పుడు 8 శాతం.
- రెండు రోజుల్లో పాస్‌పోర్ట్ మంజూరు చేయడం ఓ గొప్ప విజయం.
- ఒక్క రోజులోనే కంపెనీ రిజిస్ట్రేషన్‌ను చేసి చూపించాం.
- ప్రత్యక్ష పన్నుల రాబడి ప్రయోజనం పేదలకు దక్కుతోంది.
- నగదు బదిలీలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేశాం.
- డిజిటలైజేషన్‌తో ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత ఏర్పడింది.
- బ్యాంకుల పునర్‌వ్యవస్థీకరణ కొత్త సంస్కరణలకు నాంది పలికింది.
- దేశంలో అవినీతి తగ్గిపోయింది.



బడ్జెట్‌లో ఏపీకి రిక్తహస్తం

కేంద్రంపై వైసీపీ వైఖరి ఎలా ఉండబోతోంది

- కేంద్రంపై వైసీపీ వైఖరి ఎలా ఉండ బోతోంది
- బడ్జెట్‌పై నిరాశను వ్యక్తంచేసిన వైసీపీ ఎంపీలు, నేతలు
- ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కయ్యమా లేక విన్నపాలేనా?
- ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తే బీజేపీతో పొత్తుకు సై అన్న వైసీపీ
- మరీ బడ్జెట్‌లో అన్యాయంపై ఆ పార్టీ వైఖరి ఎలా ఉండబోతోంది ?
- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయంపై టీడీపీతో సహా అన్ని ప్రతిపక్షాల గుర్రు
- ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ వైఖరి ఏమిటి ?

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో దోస్తీకి సై అన్న వైసీపీ నాయకత్వం తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఇరకాట పరిస్థితిని ఎదుర్కోంటోందా...? కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు అసంతృప్తిని వ్యక్తంచేసినా మున్ముందు బీజేపీ సర్కార్‌పై విమర్శల దూకుడు పెంచే సాహసం చేస్తుందా...? ఇప్పటికే మోడీ సర్కార్‌పై టీడీపీ నేతలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేసిన నేపథ్యంలో కమలంకు చేరువయ్యేందుకు జగన్ ఎలాంటి వైఖరిని అనుసరిస్తారు అన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాలలో చర్చ సాగుతోంది. తనకున్న అవసరాల రీత్యా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీతో స్నేహం కోరుకొంటోందన్న వాదన రాజకీయ వర్గాల్లో ఉంది. బేషరత్తుగా రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రామ్‌నాథ్ కోవింద్‌కు మద్దతు పలకడం, మళ్లీ ఇటీవల ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో కలవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని స్వయంగా జగన్ ప్రకటించడం ఇద్దంతా అందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే గతానికి భిన్నంగా కేంద్రం 2018-19కు గానూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందన్న విమర్శలు అన్ని పక్షాల నుంచి వినిపిస్తోంది. దీనినే అనువుగా తీసుకొని బీజేపీ దూరం కావాలని టీడీపీ చూస్తోందన్న వాదనలు వస్తున్నాయి. కారణం ఏపీకి తీరని అన్యాయం బడ్జెట్‌లో చేశారు అన్న వాదన వినిపిస్తేనే జనంలో టీడీపీకి ఆదరణ ఉంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే తరుణంలో కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పక్షాలు కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరగడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి కూడా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అందరికంటే గట్టిగా గళం ఎత్తాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో బీజేపీతో దోస్తీ కోరుకొంటున్న వైసీపీ నాయకత్వం ఆ స్థాయిలో కేంద్ర సర్కార్‌పై దూకుడు పెంచుతుందా లేదా అన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది.

కేంద్రంపై దూకుడు పెంచితే స్నేహం కట్...పెంచకపోతే జనంలో పలుచన....?

నరేంద్రమోడీ సర్కార్ ఎన్నికలు ఏడాదిలో ఉన్న ఈ తరుణంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కీలకంగా మారింది. ఏడాదిలో ఎన్నికలు ఉన్నందున బీజేపీ సర్కార్ వివిధ రాష్ట్రాలకు చేసిన హామీలలో ఏమైనా చేయాల్సి ఉంటే ఈ బడ్జెట్‌లోనే వాటిని పూర్తిచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే 2019లో దేశవ్యాప్త సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. నూతన రాజధానికి ఏపీకి నిధులు కేటాయించాల్సి ఉంది. అంతేకాకుండా రాష్ట్ర విభజన బిల్లులోని పలు హామీలు అమలు చేయాల్సి ఉంది. ఈ



తరుణంలో ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం వీటిలోని ఏ ఒక్క అంశాన్ని పూర్తిచేసేలా మోడీ సర్కార్ కేటాయింపులు చేయలేదు. కాబట్టి ఏపీకి బీజేపీ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందన్న వాదన ఇప్పటికే ఈ రాష్ట్ర ప్రజానికానికి కలిగింది. అయితే బీజేపీతో పెరుగుతున్న దూరం నేపథ్యంలో ఆ పార్టీతో టీడీపీ విడిపోతోందన్న ప్రచారం సాగుతోంది. కాబట్ట సమీప భవిష్యత్తులో ఏపీకి బీజేపీ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందన్న కారణంతో విడిపోయేందుకు టీడీపీ చూస్తోందన్న ప్రచారం కూడా ఉంది. ఏపీకి సంబంధించిన ప్రయోజనాల విషయంలో రాజీపడలేక బీజేపీతో తెగతెంపులు చేసుకొన్నామంటే సహజంగానే టీడీపీ ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతోంది అన్న ప్రచారం నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కార్‌పై అంతే దూకుడును ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ పెంచకపోతే మాత్రం ప్రజల్లో ఆ పార్టీ పట్ల తప్పుడు సంకేతాలు వెళ్తాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని వైసీపీ నేతలు సైతం అంగీకరిస్తున్నారు. బీజేపీతో కలవాలని చూస్తున్న తమకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమకు ఓ అగ్ని పరీక్షగా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

ఎంఎంటీఎస్ రెండో దశకు మోక్షం



- బడ్జెట్‌లో రూ .100 కోట్లు కేటాయింపు
- అలాగే రెండు కొత్త లైన్లకు ప్రాణం
- మునీరాబాద్-మహబూబ్‌నగర్‌కు రూ.300 కోట్లు
- మనోహరాబాద్ కొత్తపల్లికి రూ.350 కోట్లు
- భద్రాచలం సత్తుపల్లి లైన్‌కు రూ.300 కోట్లు

హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధిః కేంద్ర వార్షిక బడ్జెట్‌లో భాగంగా ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో తెలంగాణాకు ఏమాత్రం ప్రాధాన్యం లభించలేదు. అత్తెసరు కేటాయింపులు, ప్రాజెక్టులతో కేంద్రం నిరాశపరిచిందనే చెప్పాలి. కేంద్రం ప్రకటించిన కొత్తలైన్లు, ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టులకు చేసిన కేటాయింపులివే. అయితే హైదరాబాద్ నగరంలో చేపట్టనున్న ఎంఎంటీఎస్ రెండో దశకు రూ.100 కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు. అలాగే మూడు కొత్తలైన్లకు ప్రాణం పోసినట్లైంది. ఎన్నో ఏళ్లుగా అత్తెసరు కేటాయింపులు నెరుపుతున్న మునీరాబాద్-మహబూబ్‌నగర్ కొత్త రైల్వేలైన్‌కు ఈ సారి రూ.300కోట్లు కేటాయించడంతో ఈ పనులు ముందుకు సాగనున్నాయి. అలాగే మనోహరాబాద్-కొత్తపల్లి లైన్‌కు రూ.350 కోట్లు కేటాయించారు. భద్రాచలం సత్తుపల్లి కొత్తలైన్‌కు రూ.300కోట్లు కేటాయింపులు నెరుపగా అక్కన్నపేట-మెదక్‌మధ్య 17కిలోమీటర్ల కొత్త లైన్‌కు రూ.300కోట్లు కేటాయించారు.

సికింద్రాబాద్ నుంచి పాలమూరు డబుల్

ఎన్నో ఏళ్లుగా బుద్వేల్ నుంచి మహబూబ్‌నగర్‌కు డబుల్ లైన్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల కలను కేంద్రం నెరవేర్చింది. హైదరాబాద్ నుంచి మహబూబనగర్‌కు డబుల్‌లైన్ చేస్తే రైళ్ల రాకపోకలలో జాప్యాన్ని నివారించొచ్చని ప్రజలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కర్నూల్ వరకు డబుల్ లైన్ ఏర్పాటు చేస్తే రాయలసీమతో పాటు చెన్నై, తిరువనంతపురం వెళ్లే ప్రజలకు వందల కిలోమీటర్లు తగ్గుతుందన్నది దక్షిణ రాష్ట్రాల ప్రజల డిమాండ్‌ను కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు.

- మునీరాబాద్-మహబూబ్‌నగర్ కొత్త రైల్వేలైన్‌కు రూ. 300 కోట్లు
- మనోహరాబాద్ (మేడ్చల్)-కొత్తపల్లి (కరీంనగర్) లైన్‌కు రూ. 350 కోట్లు
- అక్కన్నపేట-మెదక్ మధ్య 17 కిలోమీటర్ల రైల్వేలైన్‌కు రూ. 196 కోటు
- భద్రాచలం నుంచి సత్తుపల్లి కొత్త రైల్వేలైన్‌కు రూ. 300 కోట్లు
- కాజీపేట-బళ్లారీ మూడోలైన్‌కు రూ. 160 కోట్లు
- సికింద్రాబాద్ నుంచి మహబూబ్‌నగర్ డబ్లింగ్ పనులకు రూ. 50 కోట్లు
- హైదరాబాద్ ఎంఎంటీఎస్ రెండోఫేజ్‌కు రూ. 100 కోట్లు
- రూ. 5 కోట్లతో చర్లపల్లి స్టేషన్‌లో శాటిలైట్ టర్మినల్
- తెలంగాణలో నిర్మాణం కానున్న ఏ-1 స్టేషన్లు...
- కాజీపేట, మంచిర్యాల, ఖమ్మం, వరంగల్
- తెలంగాణలోని ఆదర్శ స్టేషన్లు
- రఘునాథపల్లి, బాసర, గద్వాల, కేసముద్రం, శంకర్‌పల్లి
- తెలంగాణలో కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్న స్టేషన్లు
- వనపర్తి, దోర్నకల్, లింగంపల్లి, కాజీపేట, ఆదిలాబాద్, నిజామాబాద్

నేటి నుంచి ఈవే బిల్లు అమలు

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : వార్షిక బడ్జెట్ వెలువడనున్నరోజే దేశవ్యాప్తంగా జీఎస్టీ ఈ-వే బిల్లు విధానం కూడా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. జీఎస్టీని అనుసరించి ఏవేనీ రెండు రాష్ట్రాల మధ్య రూ.50 వేలకు మించి విలువ కలిగిన సరకులను రవాణా చేయాలంటే ఫిబ్రవరి 1నుంచి ఎలక్ట్రానిక్ వే (ఈ-వే) బిల్లు తప్పనిసరి చేశారు. ఒక ఇ-వే బిల్లు 100 కిలోమీటర్ల కంటే తక్కువ దూరానికి ఒక రోజు మాత్రమే చెల్లుబాటు కానుంది. దీని తరువాత ప్రతి 100 కిలోమీటర్లకి, సంబంధిత తేదీ నుండి ఒక రోజుకు చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుం టున్నారు. పన్నుల ఎగవేతను నిరోధించడం కోసమే రూపొందించిన ఈ-వే బిల్లు విధానం, జీఎస్టీ రూపకల్పనలో కీలక అంశంగా ప్రభుత్వం పేర్కొంటోంది. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ నేతృత్వంలో జరిగిన 24వ జీఎస్టీమండలి సమావేశంలో ఈ-వే బిల్లులను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు జనవరి 15 నుంచే ఈ-వే అమలును ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఈ విధానం విజయ వంతమైనట్లు జీఎస్టీ నెట్‌వర్క్ సీఈవో ప్రకాశ్ కుమార్ తెలిపారు. గడిచిన 15 రోజుల్లో సుమారు 2.84 కోట్ల ఈ-వే బిల్లులు జారీ అయ్యాయని, జనవరి 30న గరిష్టంగా 3,40,000 ఈవే బిల్లులు జారీ అయినట్లు కుమార్ తెలిపారు.


2018-19కి గాను కేంద్ర పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వారిగా కేటాయింపు అంచనాలు

క్రమ సంఖ్య	రాష్ట్రం	వాటా శాతం	కార్పొరేషన్ పన్ను 0020	ఆదాయపు పన్ను 0021	ఆస్తీ పన్ను 0032	సెంట్రల్ జిఎస్‌టి 0005	ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి 0008	కస్టమ్స్ 0037	యూనియన్ ఎక్సైజ్ డ్యూటీ 0038	ఇతర పన్నులు, సుంకాలు	మొత్తం 4-11	2016-17 వ్యత్యాసం (వాస్తవ-బిఇ) సవరించిన బిఇ 2018-19	మొత్తం 12+13
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	ఆంధ్రప్రదేశ్	4.305	9526.44	8430.37	-0.30	10919.11	904.05	1671.58	1628.92	-0.01	33080.16	849.68	33929.84
2	అరుణాచల్ ప్రదేశ్	1.370	3031.64	2682.83	-0.10	3474.84	287.70	531.96	518.38	0.00	10527.25	271.22	10798.47
3	అస్సాం	3.311	7326.84	6483.84	-0.23	8397.95	695.31	1285.62	1252.81	0.00	25442.14	653.16	26095.30
4	బిహార్	9.665	21387.47	18926.71	-0.68	24514.11	2029.65	3752.81	3657.03	-0.01	74267.09	1905.28	76172.37
5	చత్తీస్‌ఘర్	3.080	6815.66	6031.48	-0.22	7812.05	646.80	1195.93	1165.40	0.00	23667.10	608.39	24275.49
6	గోవా	0.378	836.47	740.23	-0.03	958.75	79.38	146.77	143.03	0.00	2904.60	74.40	2979.00
7	గుజరాత్	3.084	6824.52	6039.31	-0.22	7822.19	647.64	1197.48	1166.92	0.00	23697.84	609.24	24307.08
8	హర్యాణ	1.084	2398.76	2122.77	-0.08	2749.43	227.64	420.91	410.16	0.00	8329.59	213.49	8543.08
9	హిమాచల్ ప్రదేశ్	0.713	1577.78	1396.25	-0.05	1808.44	149.73	276.85	269.78	0.00	5478.78	140.53	5619.31
10	జమ్ము - కాశ్మీర్	1.854	4102.68	3630.64	-0.13	4702.45	389.34	719.89	701.51	0.00	14246.38	316.26	14562.64
11	జార్ఖండ్	3.139	6946.22	6147.02	-0.22	7961.70	659.19	1218.84	1187.73	0.00	24120.48	619.32	24739.80
12	కర్నాటక	4.713	10429.29	9229.34	-0.33	11953.96	989.73	1830.00	1783.30	-0.01	36215.28	930.37	37145.65
13	కేరళ	2.500	5532.20	4895.68	-0.18	6340.95	525.00	970.72	945.95	0.00	19210.32	492.69	19703.01
14	మధ్యప్రదేశ్	7.548	16702.80	14781.04	-0.53	19144.60	1585.08	2930.80	2856.00	-0.01	57999.78	1490.13	59489.91
15	మహరాష్ట్ర	5.521	12217.30	10811.62	-0.39	14003.35	1159.41	2143.74	2089.03	-0.01	42424.05	1090.54	43514.59
16	మణిపూర్	0.617	1365.35	1208.25	-0.04	1564.95	129.57	239.57	233.46	0.00	4741.11	121.58	4862.69
17	మేఘలయ	0.642	1420.67	1257.21	-0.05	1628.36	134.82	249.28	242.92	0.00	4933.21	126.56	5059.77
18	మిజోరామ్	0.460	1017.92	900.81	-0.03	1166.73	96.60	178.61	174.05	0.00	3534.69	90.63	3625.32
19	నాగాలాండ్	0.498	1102.01	975.22	-0.03	1263.12	104.58	193.37	188.43	0.00	3826.70	98.16	3924.86
20	ఒడిస్సా	4.642	10272.18	9090.30	-0.33	11773.88	974.82	1802.43	1756.43	-0.01	35669.70	916.23	36585.93
21	పంజాబ్	1.577	3489.71	3088.20	-0.11	3999.87	331.17	612.33	596.70	0.00	12117.87	310.66	12428.53
22	రాజస్థాన్	5.495	12159.77	10760.71	-0.39	13937.41	1153.95	2133.64	2079.19	-0.01	42224.27	1085.39	43309.66
23	సిక్కిం	0.367	812.13	718.69	-0.03	930.85	77.07	142.50	138.86	0.00	2820.07	72.27	2892.34
24	తమిళనాడు	4.023	8902.41	7878.13	-0.28	10203.86	844.83	1562.08	1522.22	-0.01	30913.24	793.85	31707.09
25	తెలంగాణ	2.437	5392.78	4772.31	-0.17	6181.16	511.77	946.26	922.11	0.00	18726.22	481.21	19207.43
26	త్రిపుర	0.642	1420.67	1257.21	-0.05	1628.36	134.82	249.28	242.92	0.00	4933.21	126.52	5059.73
27	ఉత్తరప్రదేశ్	17.959	39741.08	35168.62	-1.27	45550.85	3771.39	6973.27	6795.29	-0.02	137999.21	3540.76	141539.97
28	ఉత్తరఖాండ్	1.052	2327.95	2060.10	-0.07	2668.27	220.92	408.48	398.05	0.00	8083.70	207.46	8291.16
29	వెస్ట్‌బెంగాల్	7.324	16207.12	14342.39	-0.52	18576.45	1538.04	2843.82	2771.24	-0.01	56278.53	1443.97	57722.50
	TOTAL	100.00	221287.82	195827.28	-7.06	253638.00	21000.00	38828.82	37837.82	-0.11	768412.57	19679.95	788092.52



వ్యవసాయానికి అనువైన బడ్జెట్

ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



అమరావతి, సూర్యబ్యూరో : జైట్లీ బడ్జెట్ వ్యవసాయానికి అనువైనదిగా ఉందని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. అలాగే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపేలా కూడా ఉందని తెలిపారు. ఏపీకి సంబంధించిన అంశాలను బడ్జెట్ ప్రసంగంలో జైట్లీ ప్రస్తావించలేదన్నారు. బడ్జెట్ స్పీచ్ వేరు, బడ్జెట్‌లో ఉండే వివరాలు వేరని చెప్పారు. బడ్జెట్‌ను పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉందని, ప్రతీ స్కీమ్‌ను క్షుణ్ణంగా చదివితేనే తప్ప ఏ రాష్ట్రానికి ఏం వచ్చాయో తెలియదన్నారు. కర్ణాటకలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టే బెంగళూరు మెట్రో అంశాన్ని స్పీచ్‌లో ప్రస్తావించారని చెప్పారు. ఎంఎస్‌ఎంఈలపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా కనబడుతుందన్నారు. దీని వల్ల ఏపీలోని ఎంఎస్‌ఎంఈలను పునరుద్ధరించే అవకాశం లభిస్తుందని యనమల వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రయోజనాలపై రాజీ పడం



న్యూఢిల్లీ, సూర్య బ్యూరో : ఏదో ఒక విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఏపీకి రైల్వేజోన్ తెచ్చితీరుతామని టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి సుజనా చౌదరి అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీకి బడ్జెట్ నిరాశజనకంగా ఉందని అన్నారు. విశాఖ, విజయవాడకు మెట్రోను బడ్జెట్‌లో ప్రస్తావించలేదని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని అన్నారు. బడ్జెట్‌పై ఈనెల 4వ తేదీ ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ అత్యవసర భేటీ అవుతుందన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు చివరి వరకు కృషిచేస్తామని సుజనా చౌదరి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని కేంద్రమంత్రి సుజనాచౌదరి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రైల్వేలకు సంబంధించి చిన్న చిన్న పనులు తప్ప మేజర్ ప్రాజెక్టులకు సరైనా కేటాయింపులు చేయలేదన్నారు.

బడ్జెట్‌లో ఏపీకి నష్టం జరగలేదు

బీజేపీ ఎంపీ హరిబాబు



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చే విధంగా ఉందని బీజేపీ ఎంపీ హరిబాబు వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై స్పందించిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి నష్టం జరగలేదని అన్నారు. విభజన చట్టంలోని పేర్కొన్న ఐదు సంస్థలు రావాల్సి ఉందని, సెంట్రల్, గిరిజన వర్సిటీలకు నిధులు కేటాయించారని, విభజన చట్టంలో రైల్వేజోన్ సాధ్యాసాధ్యాలపైనే జైట్లీ ప్రస్తావించారని హరిబాబు పేర్కొన్నారు. అధికారుల నివేదికతో సంబంధం లేకుండా రైల్వేజోన్‌పై రాజకీయ నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి తెస్తామని ఆయన అన్నారు. ఏపీ విభజన చట్టంలో ఐదు హామీలు రావాలని, అందులో గిరిజన వర్కసి విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ, దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ ఇలా మిగిలిన వాటిపై కేంద్రం చొరవ తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

వేతన జీవికి నిరాశ



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌పై ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వేతన జీవులకు తీవ్ర నిరాశ ఎదురైంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితులను ఎలాంటి మార్పులు చేయకుండా యథావిధిగా ఉంచా రు. ప్రయాణ, వైద్య ఖర్చులకు మాత్రమే రూ.40వేల వరకు పన్ను రాయితీని (స్టాండర్డ్ డిడక్షన్‌ను) ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదీ కూడా వ్యక్తిగత వ్యాపారస్తుల కంటే ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్న వారికేనని చెప్పారు. సీనియర్ సిటిజన్లకు వైద్య ఖర్చులకు అదనపు రాయితీ అందిస్తున్నట్టు తెలిపారు. ఈ నిర్ణయంతో 2.5 కోట్ల వేతన ఉద్యోగులకు, పెన్షనర్లకు లబ్ది చేకూరనుందని పేర్కొన్నారు. రూ.250 కోట్ల రెవెన్యూ ఉన్న కంపెనీలకు కార్పొరేట్ పన్నుని 25 శాతం తగ్గించారు. కాగా వ్యక్తిగత పన్ను మినహాయింపుల పరిమితులను ఈ బడ్జెట్‌లో పెంచబోతున్నారని, దీంతో తమకు ఎంతో మేలు చేకూరనుందని శాలరీ క్లాస్ ప్రజలు ఎక్కువగా ఆశించారు. కానీ పన్ను మినహాయింపుల పరిమితుల జోలికి పోకుండా వీటిని యథావిధిగా ఉంచడంపై జైట్లీ బడ్జెట్‌పై వేతన జీవులు తీవ్ర నిరాశవ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను పరిధిలోకి కొత్తగా 5 లక్షల మంది చేరినట్టు చెప్పారు. అదనంగా రూ.90వేల కోట్ల ఆదాయ పన్ను వసూలైనట్టు తెలిపారు.

వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిలో మార్పు లేదు

వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిలో ఎలాంటి మార్పు లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. దేశంలో పన్ను చెల్లించే వారి సంఖ్య 85.51లక్షలకు చేరినట్లు వెల్లడించారు.



రాష్ట్రానికి తగినన్ని నిధులు కేటాయించాలి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : కేంద్ర బ్జెట్‌పై మరింత స్పష్టత రావాల్సి ఉందని, ఏరాష్ట్రానికి , ఏ ప్రాంతానికి ఎన్ని నిధులు కేటాయించారో కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదని టీఆర్ఎస్ ఎంపీ జితేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయం కావడంతో ఆకర్షణీయమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్న ఆయన, కొన్ని విషయాలను బడ్జెట్‌లో విస్మరించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళుతామని, రాష్ట్రానికి తగిన నిధులు కేంద్రం కేటాయిస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. పార్లమెంటులో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు జితేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన తరహా బడ్జెట్‌ను భారత ప్రభుత్వమే కాదని, .ఏ దేశమూ ప్రవేశపెట్టలేదన్నారు. అన్ని వర్గాల కష్టాలు, అవసరాల నాడిని పట్టుకుని సీఎం కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందిస్తారన్నారు. బడ్జెట్ ప్రసంగం విన్నా, చిన్న పిల్లగాడు చదివినా రాష్ట్ర బడ్జెట్ అర్థమవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పరంగా కాకుండా మంత్రిత్వ శాఖల పరంగా బడ్జెట్ కేటాయించిందని జితేందర్ రెడ్డి తెలిపారు.

బడ్జెట్ ముఖ్యాంశాలు

- గత కొన్నేళ్లుగా అమలు చేస్తున్న సంస్కరణల ఫలితాలు ఇప్పుడిప్పుడే అందుతున్నాయి.
- వ్యవసాయం, విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారంపై ప్రధానంగా దృష్టి పెట్టాం.



- అన్ని మంత్రిత్వశాఖల సమన్వయంతో ఒకే యంత్రాంగం ఏర్పాటు.
- గ్రామీణ వ్యవసాయ మార్కెట్లకు రూ. 2 వేల కోట్లు.
- రైతుల కోసం జిల్లాల్లో క్లస్టర్ల ఏర్పాటు.
- వ్యవసాయ ఉత్పత్తుల కోసం పటిష్ఠమైన క్లస్టర్ విధానం.
- ఆహార శుద్ధి, వాణిజ్య శాఖలతో కలసి వ్యవసాయ ఉత్పత్తుల క్లస్టర్లు.
- సేంద్రీయ వ్యవసాయం చేసే రైతులకు మరింత ప్రాధాన్యం.
- సేంద్రీయ వ్యవసాయం చేసేలా మహిళా సంఘాలకు ప్రోత్సాహం.
- పర్ఫ్యూమ్ ఆయిల్స్ కోసం రూ. 200 కోట్లు.
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు రూ. 1,400 కోట్లు.
- ఆపరేషన్ గ్రీన్ కోసం రూ. 500 కోట్లు.
- 42 మెగా ఫుడ్ పార్కులను పటిష్ఠం చేసేందుకు కృషి.
- ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనతో మరిన్ని రహదారుల అనుసంధానం
- మరి నాలుగేళ్లలో అన్ని గ్రామాలకూ పక్కా రహదారులు.
- 2017-18లో ఎగుమతులు 17 శాతం.
- వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో సరళీకరణ.
- రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు.



- పాడి, ఆక్వా రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు.
- పశు సంవర్ధక, ఆక్వా అభివృద్ధికి రూ. 10 వేల కోట్లు.
- దేశ రాజధానిలో కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు.
- పేదలకు ప్రయోజనకరంగా ఉండేలా స్వచ్ఛ భారత్ అభియాన్.
- మహిళల హుందాతనాన్ని కాపాడుతున్న శౌచాలయాల నిర్మాణం.
- 2022 నాటికి దేశంలోని ప్రతి పౌరుడికీ సొంత ఇల్లు.
- 2019 నాటికి మహిళా సంఘాలకు రూ. 75 వేల కోట్ల రుణాలు



- వెదురు పరిశ్రమ ప్రోత్సాహం కోసం రూ. 1,200 కోట్లు.
- నీటి వసతి లేని 96 జిల్లాల కోసం ప్రత్యేక నిధి.
- ఇప్పటికే 8 కోట్ల మంది మహిళలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు.
- జాతీయ జీవనోపాధి మిషన్ కోసం రూ. 5,750 కోట్లు.



పేదల ఆరోగ్యానికి భరోసా

- ఆరోగ్య సంరక్షణ కోసం మోడీ కేర్
- రూ .330తో రూ. 5 లక్షలు విలువైన వైద్యం
- ప్రతి మూడు పార్లమెంటరీ నియోజక వర్గాలకు వైద్య కళాశాల
- వైద్యాన్ని చేరువ చేసేందుకు వెల్‌నెస్ సెంటర్లు
- ఇందుకోసం బడ్జెట్‌లో రూ.1200 కోట్లు
- కేంద్ర ఆరోగ్య బీమా పథకాన్ని ప్రకటించిన జైట్లీ
- సీనియర్ సిటజన్ల వైద్య ఖర్చులకు అదనపు రాయితీ లక్షకు పెంపు

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పదికోట్ల కుటుంబాల్లోని 50 కోట్ల మందికి లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యబీమా పథకాన్ని అరుణ్ జైట్లీ ప్రకటిoచారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రకటించిన ఈ పథకం కింద రూ.5,00,000 విలువైన వైద్యసేవలు పొందవచ్చు. దీనికోసం వినియోగదారుడు రూ.330 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఇదే. ప్రతి మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయనుంది. ప్రతి రాష్ట్రంలో ఒక ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు చేస్తారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద ప్రతి పౌరుడికి వైద్యాన్ని చేరువ చేసేందుకు వెల్‌నెస్ సెంటర్లను నెలకొల్పనున్నారు. దీనికోసం రూ.1200 కోట్లను కేటాయించారు. అలాగే సీనియర్ సిటిజన్ల వైద్య ఖర్చులకు అదనపు రాయితీ రూ.60వేల నుంచి రూ.లక్షలకు పెంచారు.

ఆరోగ్య సంరక్షణకు రెండు పథకాలు...

సార్వత్రిక ఎన్నికలకు ఏడాది ముందు ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2018-19 సంవత్సర బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆరోగ్య సంరక్షణ కోసం రెండు వినూత్నమైన పథకాలను తీసుకొచ్చినట్లు కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ ప్రకటించారు. ఆరోగ్య రంగానికి రూ.1.38 ల్ల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా ఆయుష్మాన్ భారత్‌ను ప్రకటించారు. పేదలకు లబ్ధి చేకూరేలా చేసేందుకు జాతీయ ఆరోగ్య బీమాను ప్రకటించారు. దీని వల్ల దాదాపు 10కోట్ల మంది వరకు లబ్ధిపొందే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఇదే కావడం విశేషం. జైట్లీ ప్రకటించిన రెండు పథకాలు ఇలా ఉన్నాయి.

జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం...

ఈ పథకం కింద ప్రతీ కుటుంబానికి రూ.5లక్షల వరకు బీమా కల్పించడం జరుగుతోంది. ఈ పథకం వల్ల దాదాపు10కోట్ల మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతాయి. దీని వల్ల 50కోట్ల మంది వినియోగదారులు లబ్ధి పొందుతారు.

ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాలు...

పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు ఈ హెల్త్, వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణ కింద 1.5లక్షల కేంద్రాలను ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందించనున్నారు. ఇందు కోసం రూ.1200కోట్లను కేటాయించారు. దీని వల్ల ఉపాధి కల్పన, మరీ ముఖ్యమంగా మహిళలు ఉపాధి కల్పించినట్లువుతుందని జైట్లీ పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య విద్యను, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కొత్తగా



24 ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేస్తారు. ఇది మోడీ కేర్‌గా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. అంతేకాకుండా ఇది కొద్దిగా ఒబామాకేర్‌ను పోలి ఉందని అంటున్నారు. అమెరికా జనాభాలోని 15శాతం మంది ప్రజలకు ఉపయోగపడే విధంగా 2010 మార్చిలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఈ ఒబామాకేర్‌ను తీసుకొచ్చారు. ఈ పథకం కింద అమెరికన్లకు ఆరోగ్య పాలసీ అందిస్తున్నారు. సుమారు 2.5కోట్ల మంది అమెరికన్లు ఈ పథకం కింద హెల్త్ ఇన్స్యూరెన్స్ పొందుతున్నారు. ఈ ఒబామా కేర్ వల్ల ఆరోగ్య బీమా తీసుకుంటున్న వారి సంఖ్య అప్పట్లో గణనీయంగా పెరిగింది. కానీ ఈ పథకం వల్ల ఆర్థికంగా భారం పడుతుందని భావించిన ట్రంప్ ప్రభుత్వం ఒబామాకేర్‌ను నిషేధిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. మోడీకేర్‌లో కూడా భారతదేశ జనాభాలోని 40శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా జాతీయ ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకొచ్చారు. దీని కింద సుమారు 50కోట్ల మంది ప్రజలు లబ్ధిపొందుతారు.

గ్రామాలకు మహర్దశ



- గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగు
- గాంధీజీ కల కన్న గ్రామ అభివృద్ధికి బాట
- గ్రోబర్ ధన్ నూతన పథకం
- పారిశుద్ధ్యానికి ప్రతేక నిధులు
- బడ్జెట్‌లో14.34 లక్షల కోట్లు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : గ్రామీణ ప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి చెందుతుందన్న గాంధీజీ కన్న కలలు నిజం చేసేందుకు కేంద్రం అడుగులు వేస్తున్నది. గ్రామీణ భారత రూపు రేఖలను సమగ్రంగా మార్చేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నడుం బిగించింది. దీంతో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సుమారు రూ.14.34 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ గురువారంనాడు బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.

బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

గ్రామీణాభివృఎద్ధికి ప్రాధాన్యతనిస్తూ కీలక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రకటించారు. ముందుగా దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతాలుగా మార్చేందుకు ప్రాధాన్యతనిచ్చారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి గోబార్-ధన్(గాల్వనైజింగ్ ఆర్గానిక్ బయో-అగ్రో రిసోర్స్ ధన్) అనే నూతన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకంలో భాగంగా బయోగ్యాస్, నేచరల్ గ్యాస్ తయారీకి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అంటే గ్రామీణులు తమ ఇళ్లలో ఉన్న పశువుల పేడను, పంట పొలాల్లో వృథాగా ఉన్న ఘనవ్యర్థాలను కంపోస్ట్ చేసుకుంటారు. దీని ద్వారా బయోగ్యాస్, నేచరల్ గ్యాస్ తయారై గ్రామీణులు వంట అవసరాలకు దోహదప డతాయి. అదేవిధంగా ఆర్థిక మంత్రి గ్రామీణ పారిశుద్ధ్యానికి బడ్జెటలో ప్రాధాన్యత కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపరితల పరిశుభ్రత కోసం రూ.16,713కోట్లను కేటాయించారు. గంగా నది ప్రక్షాళన కోసం చేపట్టిన నమామిగంగ కార్యక్రమం కోసం 187 ప్రాజెక్టులను చేపట్టినట్లు ప్రకటించారు. ఇందులో ఇప్పటికే 47 పూర్తి కాగా, మిగతావి చివరి దశకు వచ్చాయని తెలిపారు. గంగా నది పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం సాధించడానికి ఈ ప్రాజెక్టులను ప్రత్యేకంగా చేపట్టారు. అదేవిధంగా గంగా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 4465 గంగా గ్రామలను బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతాలుగా ప్రకటించారు.

సమ్మిళిత అభివృద్ధికి 115 జిల్లాల్లో ఫైలెట్‌ప్రాజెక్టు

ప్రజల్లో సమ్మిళిత అభివృద్ధి సాధించడానికి కోసం బడ్జెట్‌లో ఫైలట్ ప్రాజెక్ట్ కింద 115 జిల్లాలను ఎంపిక చేశారు. అదేవిధంగా జీవన ప్రమాణాల మెరుగుదల కోసం సామాజిక సేవలకు సంబంధించిన అంశాలైన ఆరోగ్యం, విద్య, పాష్టికాహారం, నైపుణ్యాల పెంపుపై దృష్టిసారిస్తారు. ఇంకా ఆర్థికంగా సమ్మిళిత అభివృద్ధి సాధించడానికి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చారు. అంటే కనీస అవసరాలైన నీటిపారుదల సౌకర్యాలు, గ్రామాల్లో నిరంతర విద్యుత్ కల్పన, తాగునీరు అందించడం, త్వరితగతిన పూర్తి స్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతారు. చివరగా ఈ 115 జిల్లాలు అభివృద్ధి నమూనాలుగా తయారు అవుతాయని ఆశిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

బడ్జెట్ ముఖ్యాంశాలు

- పల్లెల్లో రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు రూ.9.64 లక్షల కోట్లు
- గ్రామీణ పారిశుద్ధ్య పథకానికి రూ.16,713 కోట్లు
- విద్యారంగంలో మౌలిక సౌకర్యాలకు రూ.లక్ష కోట్లు
- ప్రధాన మంత్రి గ్రామసడక్ యోజనతో మరిన్ని గ్రామీణ రోడ్ల అనుసంధానం. 2022 నాటికి అన్ని గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణం.
- ఉజ్వల యోజనలో భాగంగా 8 కోట్ల మంది గ్రామీణ మహిళలకు గ్యాస్ కనెక్షన్లు.
- గ్రామీణ వ్యవసాయ మార్కెట్లకు రూ.2000 కోట్లు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం.
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.14.34లక్షలకోట్లు

తెలంగాణకు నిధులు లేవు

- ప్రజలపై ముద్ర లేదు
- సుమారు 40 వేల కోట్లు అడిగినం
- ఇచ్చింది ఏమి లేదు
- కేంద్ర బడ్జెట్ పై ఈటల రాజేందర్ స్పందన

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం 2018-19 బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణాకు నిధులు కేటాయించలేదని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ విమర్శించారు. దేశంలో తెలంగాణ అంతర్భాగమే కదా.. ప్రగతిశీల నిర్ణయాలు తీసుకొని ముందుకి వెళ్తున్న రాష్ట్రాలకు సాయం అందించాల్సిన భాద్యత కేంద్రం మీద ఉందన్నారు. అప్పుడే మిగతా రాష్ట్రాలు వీటని చూసి స్ఫూర్తి పొందుతాయన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మంత్రి ఈటెల పెదవి విరిచారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాష్ట్రాల మధ్య పోటీని పెంచే విధంగా కేంద్ర నిర్ణయాలు ఉండాలన్నారు. ప్రపంచమంతా గ్లోబల్ వార్మింగ్ గురించి, భూగర్భ జలాల గురించి ఆలోచిస్తుంటే మేము మిషన్ కాకతీయతో దానికి పరిస్కారం చూపిస్తున్నాం. దీనివల్ల భూగర్భజలాలు పెరిగినాయి ఎండిపోతున్న చెట్లు బ్రతికినాయి, పక్షులు వలసలు వస్తున్నాయి. వీటితో జీవం పోస్తున్నాం.. క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసం ఏంచేయాలి అని మిగతవారు ఆలోచిస్తుంటే మనం 500 రెసిడెన్సిల్ స్కూల్స్ పెట్టినం. వీటన్నింటికోసం కేంద్రాన్ని నిధులు అందించమని ఆడిగినం కానీ కేంద్రం పెట్టిన బడ్జెట్ లో కేటాయింపులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం పై దృష్టి పెట్టినట్టు కనిపించినా బడ్జెట్ గొప్పగా ఉంది అని భావన కలిపించలేక పోయిందన్నారు. కొత్తది చిన్న రాష్ట్రం అయినా సరే తెలంగాణాలో ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా గొప్ప నిర్ణయాలు తీసుకుంటూ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది. మిషన్ కాకతీయకు రూ. 5 వేల కోట్లు, మిషన్ భగీరథకు 19,205 కోట్లు ఇవ్వమని నీతి ఆయోగ్ ద్వారా కేంద్రాన్ని కొరినం.రూ. 88 వేల కోట్లతో అతివే గంగా నిర్మిస్తున్న మానవ అధ్భుత నిర్మాణం కాళేశ్వరం కి ఇప్పటికే 22 వేల కోట్ల ఖర్చు చేసినం ఈ ప్రాజెక్ట్ కి 10 వేల కోట్లు ఆడగినం. బడ్జెట్‌లో వీటికి చిల్లిగవ్వకూడా కేటాయించలేదన్నారు.

విభజన చట్టంపై ఊసేలేదు

విభజన చట్టంలో పేర్కొన్నట్లు ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, రైల్ కోచ్ ఫ్యాక్టరీ, హార్టికల్చర్, ట్రైబల్ యూనివర్సిటీ కేటాయించాలని కొరినం. ఇవన్నీ కలిస్తే దాదాపు 40 వేల కోట్ల రూపాయలు తెలంగాణ కి ఈ బడ్జెట్లో కేటాయించాలని




అరుణ్ జైట్లీ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రి-బడ్జెట్ సమావేశంలో విన్నవించాం. కానీ కేటాయింపుల్లో వాటి ప్రస్తావన లెక్కపోవడం బాధాకరం. తెలంగాణ రాష్ట్రం మొదటి నుండి రైతుకు వెన్నుదన్నుగా ఉంది. రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసినం. నాణ్యమైన విద్యుత్ అందించినం, పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చూసాం, పండిన పంటను నిల్వ చేసుకునేందుకు 18 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మించినం. మా నిర్ణయాలకు కేంద్ర బడ్జెట్ కొంత ఊతం ఇచ్చేలా ఉన్నా.. నిధులు కేటాయించడం లో నిబద్ధత పాటించాలి. అప్పుడే అనుకున్నది సాధ్యం అవుతుంది. వైద్యం పేదవాడికి భారం కాకూడదనే ఆరోగ్య శ్రీ, , కేసీఆర్ కిట్స్ లాంటి వినూత్న పథకాలను తీసుకవచ్చినం.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి అరకొర కేటాయింపులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి అరకొర కేటాయింపు చేశారు. 2017-18తో పోల్చితే, 2018-19 ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నామమాత్రంగా కేటాయింపులను పెంచారు. గత బడ్జెట్‌లో ఎస్‌సీ సంక్షేమానికి రూ. 52,393 కోట్లు, ఎస్‌టీ సంక్షేమానికి రూ. 31,920 కోట్లు కేటాయించగా, తాజా బడ్జెట్‌లో ఈ రంగాలకు రూ. 56,619, రూ. 39,135 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నిధుల కేటా యింపులు స్వల్పంగా పెంచిన కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ, ఎస్టీల కోసం ప్రత్యేకంగా ఏకలవ్య స్కూళ్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్కూళ్ల మౌలిక సదుపాయాలను పెంచేందుకు ప్రత్యేక పథకాన్ని మొదలు పెట్టనున్నారు. రైజ్ స్కీమ్ కింద సుమారు లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. టీచర్లలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు మంత్రి తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు అసంతృప్తి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అందుబాటులో ఉన్న ఎంపీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. అమరావతి నుంచి ఎంపీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌పై ఎంపీలు, ముఖ్యనేతల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి సుజనాచౌదరితో సీఎం వేరుగా మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలను బహిష్కరిద్దామని ఓ ఎంపీ, మరో ఎంపీ నిరసనగా రాజీనామా చేద్దామని సీఎంతో తేల్చిచెప్పారని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలు అయ్యేవరకు ఏమీ మాట్లాడొద్దని కొద్దిరోజులు సంయమనం పాటించాలని ఎంపీలకు సీఎం సూచించారు. ఆదివారం జరిగే టీడీపీపీ సమావేశంలో నిశితంగా చర్చిద్దామని ఎంపీలతో సీఎం చెప్పారు. ఇదిలా ఉంటే కేంద్రం నుంచి ఆశించిన మేర బడ్జెట్‌లో కేటాయింపులు రాకపోవడంతో చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తాను ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రులతో చర్చించినప్పటికీ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఎంపీల దగ్గర చంద్రబాబు ప్రస్తావించారు. కనీసం విశాఖ రైల్వే జోన్ కూడా ప్రస్తావించకపోవడం బాధాకరమని కాన్ఫరెన్స్‌లో సీఎం చెప్పుకొచ్చారు. పోలవరం నిధుల విషయాన్ని బడ్జెట్‌లో పెట్టకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి వేతనాల పెంపు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికలకు ఏడాది ముందు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతిల వేతనాలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకొన్నారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో భాగంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్, ఎంపీల వేతనాలను పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. రాష్ట్రపతి వేతనం రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రపతి వేతనం రూ.1.5లక్షలు ఉంది. అంటే రాష్ట్రపతి వేతనం 200శాతానికి పైగా పెరిగింది. ఉపరాష్ట్రపతి వేతనం కూడా భారీగా పెరిగింది. ఉపరాష్ట్రపతి వేతనం ప్రస్తుతం లక్షా పది వేల రూపాయలుగా ఏంది. ఈ వేతనాన్ని రూ.4లక్షలకు పెంచారు. గవర్నర్ వేతనం కూడా రూ.3.5లక్షలకు పెంచుతున్నట్లు అరుణ్ జైట్లీ ప్రకటిoచారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వేతనాల పెంపునకు సంబంధించిన బిల్లుకు సభ ఆమోదం తెలిపే అవకాశముంది. వేతనాల పెంపు బిల్లుకు ఆమోదముద్ర పడితే 2016 ఫిబ్రవరి నుంచి పొందుతున్న వేతనాలకు కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ప్రతి ఐదేళ్లకొకసారి రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారి వేతనాలపై సమీక్ష జరుగుతుంది. అదే విధంగా ఎంపీల జీతాల పెంపుపైన రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు చేస్తారు. ప్రతి ఐదేళ్లకొకసారి ఎంపీల వేతనం పెంపు చేపడతారు.

అభివృద్ధికి పెద్దపీట వేసేలా బడ్జెట్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంస్కరణలు, అభివృద్ధికి పెద్దపీట వేసేలా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ఉందన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యక్ష పన్నుల ప్రయోజనం పేదలకు అందేలా బడ్జెట్ ఉందని, నగదు బదిలీ పథకం ద్వారా మధ్యలో దళారుల పాత్ర పూర్తిగా తగ్గిపోయి, నేరుగా లబ్దిదారులకే ప్రయోజనం కలగనుందన్నారు. రైతులకు మద్దతు ధర, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, రోడ్ల అనుసంధానం తదితర అంశాలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధికి పెద్దపీట వేశారని చెప్పారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, ఉజ్వల యోజన పథకం కింద 8కోట్ల మహిళలకు ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ కనెక్షన్‌లు ఇస్తున్నట్లు పేర్కొనడం సంతోషకరమని లక్ష్మణ్ తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో పారదర్శకత లోపించింది



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ఆశలు వమ్ము చేసినట్లుగా ఉందని తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో పారదర్శకత లోపించిందన్నారు. ఈ బడ్జెట్‌తో రాష్ట్రానికి పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాలకు కేంద్ర సాయం ఏమీ లేదన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి తెలంగాణ ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు నిధుల ఊసే లేదని చెప్పారు. మొత్తంగా తెలంగాణ ప్రజల ఆశలపై కేంద్ర బడ్జెట్ నీళ్లు చల్లిందని జోగు రామన్న తెలిపారు.

బీసీలకు మొండిచేయి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2018-19 బడ్జెట్‌పై బడుగులు భగ్గుమంటున్నారు. దేశ జనాభాలో అధిక శాతం గల బీసీల సంక్షేమానికి ఎలాంటి కేటాయింపులు లేనందున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్రమోదీ బాధ్యతాయుతమైన ప్రధాన మంత్రి పదవిలో ఉన్నా... బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని భావించిన బడుగు వర్గాలకు చివరకు నిరాశే మిగిలింది. తమ ఓట్లతో అధికారంలోకి వస్తున్న పార్టీలు పెత్తనం చెలాయిస్తూ.. తమ సంక్షేమానికి నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ నిధుల కేటాయింపులో మార్పులు, చేర్పులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. దశాబ్దాల కాలంగా డిమాండ్ చేస్తోన్న బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తారని భావించిన బడుగులకు ఎన్డీఏ ప్రభుత్వం మొండిచేయి చూపింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అరకొర నిధులు కేటాయించిన కేంద్రం.. తమ సామాజి వర్గ సంక్షేమానికి, అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు లేనందున ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. మొత్తం రూ.24 లక్షలకోట్ల అంచనాలతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమం కోసం రూ. 56,619 కోట్లు, ఎస్టీల సంక్షేమం కోసం రూ. 39,135 కోట్లు. చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల కోసం రూ. 3,790 కోట్లు. టీబీ రోగుల సంక్షేమం కోసం రూ. 600 కోట్లు. గ్రామీణ పారిశుద్ధ్య పథకానికి రూ. 16,713 కోట్లు. విద్య, ఆరోగ్య, సంక్షేమానికి రూ. 1.38 లక్షల కోట్లు కేటాయించడం హర్షనీయమేనని, అదే సమయంలో తమ సంక్షేమాన్ని విస్మరించడం ఎంత వరకు సమంజసమని బడుగు నేతలు ప్రశ్నిస్తున్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇకనైనా బీసీలు ఐక్యంగా తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ బడ్జెట్ కెటాయింపులతోనైనా బీసీలు కళ్లు తెరువాలని చెప్పారు.

సంపాదకీయం

“పేద ల కోసం భారీ ఆరోగ్య బీమా పథకం, రైతుల కోసం సంస్థాగత రుణంగా లక్ష కోట్ల రూపాయలు సమకూర్చడంతో పాటు అధిక కనీస మద్దతు ధరను మంత్రి ప్రతిపాదించారు. మౌలిక వసతుల అభివృద్ధి నిమిత్తం రమారమి ఆరు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్లు కూడా జైట్లీ ప్రకటించారు. బిపిఎల్, గ్రామీణ కుటుంబాల విద్య, ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు ప్రాథమిక విద్య కోసం వసూలు చేస్తు న్న రెండు శాతం సెస్, మాధ్యమిక, ఉన్నత విద్య కోసం వసూలు చేస్తున్న ఒక శాతం సెస్ స్థానంలో ఆ సెస్ విధించనున్నారు.వోట్ బ్యాంక్‌లను దృష్టిలో ఉంచుకుని ఈ వరాలు ప్రకటించినప్పటికీ ఈ వ్యయభారాన్ని భరించేందుకు జైట్లీ మధ్య తరగతివారిని లక్ష్యంగా చేసుకు న్నట్లు కనిపిస్తోంది. మూడు నాలుగు అంచెల ద్వారా భారీ మొత్తాలను మంత్రి సమీకరించబోతున్నారు. ఊరి స్తున్న ప్రత్యేక రైల్వే జోన్ గురించిన ప్రస్తావన గాని జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో లేదు. తెలుగు రాష్ట్రాలలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు ప్రస్తావన కూడా లేదు. కేంద్రంలోను, ఆంధ్ర ప్రదేశ్‌లోను తెలు గు దేశంతో పొత్తు పెట్టుకున్న దృష్ట్యా ఈ విషయంలో జరిగిన అన్యాయంపై బిజెపి నేతలు ఒక విధమైన ఇరకాట స్థితిని ఎదుర్కొంటున్నారు. తెలంగాణకు సంబంధించి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరగలేదు. బిసిల సంక్షేమానికి కూడా నిధులు కేటాయింపు జరగలేదు. వారు కూడా బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. తదుపరి లోక్‌సభ ఎన్నికలకు ముందు తన చివరి పూర్తి బడ్జెట్‌ను ప్రతిపాదించిన జైట్లీ తాను వరాలు ప్రకటించిన వర్గాల వోట్లనైనా రాబట్టుకోగలరా?”

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్‌ను తదుపరి లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందించినదిగా కనిపిస్తోంది. నిరుపేదలు, రైతులకు ఉపకరించే పథకాలను జైట్లీ ప్రధానంగా ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. పేద ల కోసం భారీ ఆరోగ్య బీమా పథకం, రైతుల కోసం సంస్థాగత రుణంగా లక్ష కోట్ల రూపాయలు సమకూర్చడంతో పాటు అధిక కనీస మద్దతు ధరను మంత్రి ప్రతిపాదించారు. మౌలిక వసతుల అభివృద్ధి నిమిత్తం రమారమి ఆరు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్లు కూడా జైట్లీ ప్రకటించారు. వోట్ బ్యాంక్‌లను దృష్టిలో ఉంచుకుని ఈ వరాలు ప్రకటించినప్పటికీ ఈ వ్యయభారాన్ని భరించేందుకు జైట్లీ మధ్య తరగతివారిని లక్ష్యంగా చేసుకు న్నట్లు కనిపిస్తోంది. మూడు నాలుగు అంచెల ద్వారా భారీ మొత్తాలను మంత్రి సమీకరించబోతున్నారు. వేతన జీవులకు కొన్ని వరాలు ప్రకటించిన జైట్లీ వ్యక్తుల ఆదాయంపై సెస్‌ను మూడు శాతం నుంచి నాలుగు శాతానికి పెంచడం ద్వారా రూ. 11 వేల కోట్లను రాబట్టాలని అనుకుంటున్నారు. అంతే కాదు. దిగుమతి చేసుకునే అన్ని సరకులపై పది శాతం సాంఘిక సంక్షేమ సర్‌చార్జి విధించడం ద్వారా కూడా నిధులు సమీకరించాలన్నది మంత్రి ధ్యేయం. అదే సమయంలో వాటాలు ఉన్న, మదుపు చేసే వర్గాలపై కూడా ఆర్థిక శాఖ మంత్రి కన్ను వేశారు. ఒక పూర్తి సంవత్సరంలో రూ. 36 వేల కోట్ల మేరకు నిధులు సమీకరించడం కోసం దీర్ఘ కాలిక కాపిటల్ గెయిన్స్‌పై గల మినహాయింపును తొలగించనున్నట్లు జైట్లీ ప్రకటించారు. ఒక సంవత్సరానికి పైగా కలిగి ఉన్న పది శాతం వాటాలపై పన్ను విధించనున్నారు. వారికి ఒక లక్ష రూపాయల వరకు లాభంపై మాత్రమే మినహాయింపు ఉంటుంది. జైట్లీ ఈ ప్రకటన చేయగానే స్టాక్ మార్కెట్లు నష్టాలను నమోదు చేశాయి. అయితే, ఆ తరువాత అవి కొంత పుంజుకున్నాయి.

కాగా, ఆరోగ్య, విద్య రంగాలకు కూడా మేలు చేసేదిగా బడ్జెట్ కనిపిస్తోంది. నాలుగు శాతం ఆరోగ్య, విద్యా సెస్‌ను మంత్రి ప్రతిపాదించారు. బిపిఎల్, గ్రామీణ కుటుంబాల విద్య, ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు వ్యక్తులు, కార్పొరేట్‌ల నుంచి ప్రాథమిక విద్య కోసం వసూలు చేస్తు న్న రెండు శాతం సెస్, మాధ్యమిక, ఉన్నత విద్య కోసం వసూలు చేస్తున్న ఒక శాతం సెస్ స్థానంలో ఆ సెస్ విధించనున్నారు. అదే విధంగా ఇప్పటి వరకు దిగుమతి సరకులపై వసూలు చేస్తున్న విద్యా సెస్ స్థానంలో అన్ని రకాల కస్టమ్స్ సుంకాలపై కొత్తగా పది శాతం సాంఘిక సంక్షేమ సర్‌చార్జి విధించబోతున్నారు. ప్రస్తుతం దేశంలో అత్యధిక సంఖ్యాకులు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్‌లపై మంత్రి కన్ను పడింది. వాటిపై కస్టమ్స్ సుంకాన్ని 5 శాతం నుంచి 20 శాతానికి ఆయన పెంచారు. అంతే కాకుండా మొబైల్ ఫోన్‌లు, టివి సెట్‌ల విడి భాగాలు కొన్నిటిపై 15 శాతం సుంకాన్ని కూడా మంత్రి విధించారు. ఫలితంగా మొబైల్ ఫోన్‌ల ధరలు పెరగడం ఖాయం. అయితే, జైట్లీ ఈ హెచ్చింపును సమర్థించుకుంటున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' పథకం కింద ఇతోధికంగా ఉద్యోగాలు సృష్టించడం లక్ష్యం అని ఆయన చెప్పారు.

రైతులను ఆకట్టుకునేందుకేనా?


2014లో అధికారంలోకి రావడానికి పూర్వం భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా రైతులకు మేలు చేసే ప్రకటన ఒకటి చేశారు ఆర్థిక శాఖ మంత్రి. అప్రకటిత ఖరీఫ్ పంటలకు సంబంధించి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని మంత్రి ప్రకటించారు. ఇది ఇన్‌పుట్ ఖర్చుకు ఒకటిన్నర రెట్లు ఉంటుంది. వ్యవసాయ రంగానికి సంస్థాగత రుణాన్ని రూ. 11 లక్షల కోట్లకు జైట్లీ పెంచారు. ఇది క్రితం సంవత్సరం కన్నా లక్ష కోట్ల రూపాయలు అధికం. తక్కిన పంటలకు కూడా సూత్రప్రాయంగా దీనిని అమలు చేయాలని నిర్ణయించినట్లు జైట్లీ ఈ సందర్భంగా చెప్పారు. మన రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి ఈ చరిత్రాత్మక నిర్ణయం దోహదం చేస్తుందని జైట్లీ చెప్పడం గమనార్హం. వ్యక్తిగత ఆదాయపు పన్ను శ్లాబ్‌లను యథాతథంగా కొనసాగించడం ద్వారా జైట్లీ మధ్య తరగతి జీవులను చాలా నిరాశలో ముంచారు. పది కోట్ల పేద కుటుంబాల్లోని 50 కోట్ల మందికి లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాన్ని కూడా జైట్లీ ప్రకటించారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రకటించిన ఈ పథకం కింద రూ. 5 లక్షలు విలువ చేసే వైద్య సేవలు పొందవచ్చు. దీని కోసం వినియోగదారుడు రూ. 330 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద ప్రతి పౌరుడికి వైద్యాన్ని చేరువ చేసేందుకు వెల్‌నెస్ సెంటర్లను నెలకొల్పనున్నారు. దీని కోసం రూ. 1200 కోట్లను కేటాయించారు. అలాగే సీనియర్ సిటిజన్ల వైద్య ఖర్చులకు అదనపు రాయితీ రూ. 60 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచారు. సీనియర్ సిటిజెన్‌లకు మేలు చేసే మరొక ప్రకటన కూడా మంత్రి చేశారు. బ్యాంకులు, పోస్టాఫీస్‌లలో వారు చేసిన డిపాజిట్లపై వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపును రూ. 10 వేల నుంచి రూ. 50 వేలకు పెంచనున్నట్లు జైట్లీ బడ్జెట్‌లో ప్రకటించారు. ఆ డిపాజిట్లపై టిడిఎస్ ఉండదు. ఇది ఇలా ఉండగా, జైట్లీ బడ్జెట్‌పై రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని వారిని బడ్జెట్ తీవ్రంగా నిరాశపరచింది. భారీ ప్రాజెక్ట్ అయిన పోలవరం గురించిన ప్రస్తావన గాని, విశాఖ ప్రజలను ఊరిస్తున్న ప్రత్యేక రైల్వే జోన్ గురించిన ప్రస్తావన గాని జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో లేదు. తెలుగు రాష్ట్రాలలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు ప్రస్తావన కూడా లేదు. కేంద్రంలోను, ఆంధ్ర ప్రదేశ్‌లోను తెలుగు దేశంతో పొత్తు పెట్టుకున్న దృష్ట్యా ఈ విషయంలో జరిగిన అన్యాయంపై బిజెపి నేతలు ఒక విధమైన ఇరకాట స్థితిని ఎదుర్కొంటున్నారు. తెలంగాణకు సంబంధించి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరగలేదు. బిసిల సంక్షేమానికి కూడా నిధులు కేటాయింపు జరగలేదు. వారు కూడా బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. తదుపరి లోక్‌సభ ఎన్నికలకు ముందు తన చివరి పూర్తి బడ్జెట్‌ను ప్రతిపాదించిన జైట్లీ తాను వరాలు ప్రకటించిన వర్గాల వోట్లనైనా రాబట్టుకోగలరా?

నాగాలాండ్‌లో ఎన్నికలకు ఛాన్సుందా?

ఎం.రామ్‌గోపాల్ – హైదరాబాద్ 9032340123

(నిన్నటి తరువాయి)

- ఏకమైన అన్ని గిరిజన సంఘాలు, రాజకీయ పక్షాల
- పితృస్వామ్యం అంటే నాగాలలో అధిక గౌరవం
- మహిళలపై దాడులు, దౌర్జన్యాలు దాదాపు లేనేలేవు
- స్వయం పాలన విషయంలో జోక్యం వద్దంటున్న నాగాలు
- ఎన్నికలను వెనక్కినెట్టాలనటం రాజ్యాంగానికి విరుద్ధమే



సంకల్పం ఉండాలే కానీ.. సాధ్యం కానిది ఏదీ ఉండదన్న విషయాన్ని మోడీ తాజా ప్రయత్నంతో మరోసారి రుజువైందని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే 2015లో పలు నాగా గ్రూపులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్ఎస్‌సీఎన్తో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ఒప్పందం వివరాలు ఏమిటీ ఇప్పటికి కూడా బహిర్గతం కాలేదు. 1997లో కేంద్రంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంకు ముందు నాగాలు విస్తరించి ఉన్న ఇరుగు పొరుగు రాష్ట్ర ప్రాంతాలను కలిపి గ్రేటర్ నాగాలాండ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అంగీకరించిందని, అందులో భాగంగా భారత సార్వభౌమాధికారానికి లోబడి భారత రాజ్యాంగాన్ని గౌరవించేందుకు నాగా గ్రూపులు అంగీకరించాయన్నది ఒప్పందంగా సూచనప్రాయంగా తెల్సింది. దీన్ని ఇటు రాష్ట్ర, కేంద్ర వర్గాలు అవునంటూ ధ్రువీకరించలేదు. అలాగని కాదని ఖండించనూ లేదు.

మరోవైపు తమ ప్రాంతానికి పూర్తి సమగ్రత, సార్వభౌమత్వం కల్పించటమే నాగా సమస్య పరిష్కారానికి కీలకమని నాగా ఉద్యమ సంస్థ ఎన్ఎస్‌సిఎన(ఐఎం) స్పష్టం చేసింది. నాగా విముక్తి పోరాటానికి సైనిక జోక్యం పరిష్కారం కాదని, రాజకీయ పరిష్కారం కోసం ముందుగా చొరవ తీసుకుంటూ నాగా ప్రజల హక్కులను భారత ప్రభుత్వం గౌరవిస్తే వారు భారత్‌కు మరింత చేరువవుతారని, లేకుంటే ఈ సమస్య అపరిష్కృతంగా మిగిలిపోతుందని, అందువల్ల నాగాలకు పూర్తి సార్వభౌమత్వం కల్పించేందుకే ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వుంటుందని తేల్చి చెప్పింది. భారత నాయకత్వ ఆలోచనల్లో మార్పుతో నాగా సమస్య కీలక రాజకీయ దశకు చేరుతోందని, నాగా జాతి ప్రయోజనాలకు ఉమ్మడిగా కృషి చేసేందుకు నాగాలు ఒక్కతాటిపైకి వచ్చేందుకు ఇదే అనువైన సమయమని పేర్కొనటంతో దాదాపు అన్ని నాగాల సంఘాలు ఏకమై ముందుకు వచ్చాయి.

ఈ క్రమంలో తాజా ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలో మళ్లీ తెరపైకి వస్తుండటంతో అలనాటి హింసాత్మక ఘటనలు జనం కళ్లముందు మెదులుతూ ఆందోళనకు గురి చేస్తు న్నాయి. తొలినాళ్ల నుంచి ఇక్కడి నాగా గిరిజన సంఘాలన్నీ మహిళలకు 33% రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఏకమై సాగిస్తున్న ఉద్యమం కారణంగా జరిగిన దాడులలో పదుల సంఖ్యలో ప్రభుత్వ కార్యాలయాలు కాలిబూడిదయ్యాయి.ముఖ్యమంత్రి టీఆర్ జెలియంగ్ సమీప బంధువుల ఇళ్లపైన ఆందోళనకారులు దాడిచేసి విధ్వంసం సృష్టించడంతో శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు కేంద్రం సైనిక బలగాలను రంగంలోకి దింపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారపార్టీ ప్రజాప్రతినిధులెవరూ బహిరంగంగా తిరుగలేని పరిస్థితి నెలకొన్నది అప్పటిలో. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(ఎ) కూడా నాగాజాతుల భాషా సంస్కృతుల కు ప్రత్యేక రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో స్థానిక ప్రజల ఆమోదం లేకుండా మహిళలకి ప్రత్యేకంగా రిజర్వేషన్లు ఏమిటన్నది నాగాలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. తరతరాలుగా తాము అనుసరిస్తున్న నాగా సంప్రదాయానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల పేరుతో తమపై సాంస్కృతిక దాడికి ప్రయత్నిస్తున్నదని వారి ఆగ్రహానికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలోంచే. 1963లో నాగాలాండ్ రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి ఒక్కరు కూడా మహిళా ఎమ్మెల్యే ఎన్నిక కాలేదు. ఇన్నేళ్ల చరిత్రలో రెండు దశాబ్దాల కిందట ఒక్క మహిళ మాత్రమే ఎంపీగా ఎన్నికైన చరిత్ర ఉన్నది. దీన్నిబట్టే పాలనా వ్యవహారాల్లో మహిళల స్థానం పట్ల నాగాలకు ఎంతటి పట్టింపు ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

అయితే మహిళల్ని రాజకీయంగా అణగదొక్కేందుకు కొందరు యత్నిస్తున్నారని, మహిళా రిజర్వేషన్లపై 2012లో నాగాలాండ్ మదర్స్ అసోసియేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై పూర్తి స్థాయిలో విచారణలు పూర్తి కాగానే గత ఏడాది సుప్రీంకోర్టు మహిళా రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పునకు వ్యతిరేకంగా ఇక్కడి నాగా గిరిజన జాతులు తమ సంస్కృతి పరిరక్షణ, స్వయం నిర్ణయాధికారం, స్వయం పాలనా విషయాల్లో జోక్యాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, ప్రతిఘటించేందుకు యత్నించారు. దీంతో నాగాలాండ్ లో పెద్ద ఎత్తున ఉద్యమం చెలరేగింది కూడా. చివరికి రెండు నెలలు ఎన్నికలు వాయిదా వేసుకోవాలసిన పరిస్థితి నెలకొనడం చూస్తే, గిరిజన తెగలకు, కేంద్ర పాలక ప్రభుత్వాల కనుసన్నల్లో నడుచుకునే అధికారవర్గాలకు నాగాలాండ్‌లో దశాబ్దాలుగా ఎడతెగని పోరు ఏస్థాయిలో నడుస్తున్నది అర్థం చేసుకోవచ్చు. అయితే పితృస్వామ్యం ఇంత బలంగా ఉన్న నాగా సమాజంలో మహిళపై తీవ్ర హింసా దౌర్జన్యాలు, అణచివేతలు ఉంటాయని అనుకోవటానికి ఆస్కారం లేని పరిస్థితినీ మనం చూడొచ్చు. దేశంలో మహిళలపై జరుగుతున్న హింసా దౌర్జన్యాలు, వరకట్న వేధింపులు, హత్యలను పరిగణలోనికి తీసుకుని నాగా లాండ్ పరిస్థితిని గమనిస్తే, ఇలాంటి ఘటనలలో దేశంలోనే నాగా అట్టడుగున ఉంది. దీన్నిబట్టి వారు సంప్రదాయాలకు ఎంతగా విలువ ఇస్తారో, అంతే స్థాయిలో వారి సమాజంలో స్త్రీలకు గౌరవం, భద్రత ఉన్నదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలోనే దశాబ్దాల తరబడి పరిష్కారం కాకుండా పేరుకుపోయిన నాగాలాండ్ సమస్యకు అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించేవరకూ ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరపరాదన్నది అఖిలపక్షం నిర్ణయం. ఇలాంటి నిర్ణయాన్ని మహోన్నతమని ఇక్కడి పక్షాలన్నీ అభివర్ణించు కుంటున్నాయి. అయితే ప్రజాస్వామ్య రాజ్యాంగ ప్రక్రియ స్తంభించి పోయేలా, రాజకీయ పక్షాలు ఇలాంటి నిర్ణయాన్ని తీసుకొనడం రాజ్యాంగ మౌళిక నిబద్ధత కు పూర్తి వ్యతిరేకం అన్నది పరిశీలకుల భావన.జమ్మూకశ్మీర్‌లోను, ఈశాన్య ప్రాంతాలలోను ప్రాంతీయ, స్థానిక రాజకీయ పక్షాలు ఇలాంటి రాజ్యాంగ ధిక్కారానికి పాల పడుతుండడం ఏళ్ల తరబడి కొనసాగుతున్న ప్రహసనం. అలాంటప్పుడు దేశ సర్వసత్తాక సార్వభౌమ ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థపట్ల నిబద్ధతను ప్రకటించాల్సిన రాజకీయ పార్టీలు రాజ్యాంగ వ్యవస్థలో ప్రజలు భాగస్వామ్యం వహించే ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండాలని, ఎన్నికలను బహిష్కరించాలని నిర్లజ్జగా నిర్భయంగా ప్రకటించడం రాజ్యాంగ ధిక్కారమే అవుతుందన్నది విశ్లేషకుల భావన.ఎన్నికలకూ దూరంగా ఉండాలన్న నాగా లాండ్ ట్రైబల్ హోహస్, సివిల్ ఆర్గనైజేషన్స్ కోర్ కమిటీ సమావేశానికి హాజరయిన బిజెపి, దాని మిత్రపక్షం, నాగ పీపుల్స్ ఫ్రంట్, కాంగ్రెస్ సహా 11 పార్టీల ప్రతినిధులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. నాగా శాంతి ఒప్పందం ఎన్నిక ల కన్నా చాలా ముఖ్యం అన్నది నాగ ప్రజల ఏకగ్రీవ అభిప్రాయం. దానిని గౌరవించాల్సిన అవసరం ఉందని, అందు వల్ల నాగాలాండ్ రాజకీయ పరిష్కారం లభించే దిశగా కేంద్రం తీసుకునే చర్య లు ఓ కొలిక్కి వచ్చేంత వరకు శాసనసభకు ఎన్నికలు వాయిదా వేయటమే మార్గంగా అన్ని పార్టీలు ప్రకటించడం గమనార్హం. తద్వారానే రాష్ట్రంలో శాంతి, ప్రశాంతత కొనసాగుతాయని అన్ని పార్టీలు అభిప్రాయం వ్యక్తం చేసాయి.

ఈ విషయంలో నాగాలాండ్ నుంచి ఎన్నిక అయిన హోం శాఖ సహాయ మంత్రి కిరేన్ రిజిజు సైతం ఎన్నికల వాయిదాని సమర్థించడం చెప్పుకోదగ్గది. నాగ సమస్యకు భారత ప్రభుత్వం గట్టి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు అన్ని పక్షాలతో ఇప్పటికే కొనసాగుతున్న చర్చలతో రాజకీయ పరిష్కారం కనుకొనగలమన్న పూర్తి నమ్మకం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో నాగాలాండ్ శాంతియుత ఎన్నికలకు దోహదం చేస్తాయన్న మంత్రి రిజిజు మాట వాస్తవం కూడా.

చరిత్రలో ఈరోజు


ఫిబ్రవరి 2

1970: ఆంధ్ర ప్రదేశ్లో ఒంగోలు జిల్లా అవతరణ. తరువాత 1972 డిసెంబర్ 5 వ తేదీన జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారు.
1863: కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి, ప్రముఖ తెలుగు రచయిత జననం.
1902: మోటూరి సత్యనారాయణ, దక్షిణ భారతదేశంలో హిందీ వ్యాప్తిచేసిన మహా పండితుడు జననం.
1919: ప్రముఖ రచయిత, సినిమా నిర్మాత, తిక్కవరపు పఠాభిరామిరెడ్డి జననం.
2012: అట్లూరి పుండరీకాక్షయ్య, తెలుగు సినిమా నిర్మాత, రచయిత మరియు నటుడు మరణం.

ప్రకాశం జిల్లా

ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ యొక్క తొమ్మిది కోస్తా ప్రాంతపు జిల్లాల్లో ఒకటి. ప్రకాశం జిల్లా ముఖ్య పట్టణము ఒంగోలు. ఒంగోలు జిల్లా ఫిబ్రవరి 2,1970వ తేదీన, నెల్లూరు, కర్నూలు మరియు గుంటూరు జిల్లాల యొక్క కొంత భాగముల నుండి ఆవిర్భవించింది. తరువాత డిసెంబర్ 5,1972వ తేదీన, జిల్లాలోని కనుపర్తి గ్రామములో పుట్టిన గొప్ప దేశభక్తుడు మరియు ఆంధ్ర నాయకుడైన, టంగుటూరి ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం ప్రకాశం జిల్లాగా నామకరణము చేయబడింది. స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఈ జిల్లాలో జరిగిన చీరాల పేరాల ఉద్యమం పేరుగాంచింది. భారతాన్ని తెనిగించిన కవిత్రయాల్లో ఒకరైన ఎర్రాప్రగడ, సంగీతవిద్వాంసుడు త్యాగరాజు, శ్యామశాస్త్రి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఈ జిల్లా వారే.

తిక్కవరపు పఠాభిరామిరెడ్డి



పఠాభి 1919 ఫిబ్రవరి 2న నెల్లూరులో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించాడు. తిక్కవరపు పఠాభిరామిరెడ్డి ప్రముఖ తెలుగు కవి, తెలుగు, కన్నడ సినిమా నిర్మాత, దర్శకుడు. పఠాభిగా ఆయన ప్రసిద్ధుడు. ఫిడేలు రాగాల డజన్, పఠాభి పన్‌చాంగం అనేవి ఆయన ప్రసిద్ధ రచనలు. ఆయన తెలుగులో పెళ్లినాటి ప్రమాణాలు, శ్రీకృష్ణార్జున యుద్ధం, భాగ్యచక్రం సినిమాలు నిర్మించాడు. కన్నడ సినిమా రంగానికి తొలి స్వర్ణకమలం సాధించిపెట్టిన సంస్కార చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించాడు. చండమారుత, శృంగార మాస, దేవర కాడు అనే కన్నడ సినిమాలను నిర్మించాడు. సాహిత్యం, సినిమాలేగాక రాజకీయ, సామాజిక రంగాల్లో కూడా కృషి చేసాడు. ఆయన రాసిన ఫిడేలు రాగాల డజన్ తెలుగు ఆధునిక కవిత్వంలో ఇది కొత్త పుంతలు తొక్కింది. ఇప్పటికీ దానికి ఆదరణ ఉండడం గమనార్హం.

అట్లూరి పుండరీకాక్షయ్య



అట్లూరి పుండరీకాక్షయ్య ఆగష్టు 19, 1925న జన్మించి, ఫిబ్రవరి 2, 2012న మరణించారు. ఆయన తెలుగు సినిమా నిర్మాత, రచయిత మరియు నటుడు. ఎన్.టి.ఆర్‌తో కలిసి నేషనల్ ఆర్ట్ థియేటర్ స్థాపించి నాటకాలు వేసిన అనుభవం ఆయనకుంది. మహామంత్రి తిమ్మరుసు, శ్రీకృష్ణావతారం, భలేతమ్ముడు, మనుషుల్లో దేవుడు, ఆరాధన లాంటి విజయవంతమైన చిత్రాలు నిర్మించాడు. మహమ్మద్ రఫీని తెలుగు శ్రోతలకు దగ్గరైంది ఈయన సినిమాల ద్వారానే. కర్తవ్యం సినిమాలో విలన్‌గా నటుడిగా తెరమీదకు వచ్చాడు. ప్రహ్లాద సినిమాలో మొట్ట మొదటిసారిగా నటించాడు. త్రివిక్రమరావు నిర్మాతగా నేషనల్ ఆర్ట్స్ బ్యానర్‌పై పిచ్చివుల్లయ్య అనే సినిమా ప్రారంభించారు. అందులో పుండరీకాక్షయ్య ఒకపాట కూడా పాడారు. వహీదా రెహమాన్ కథానాయికగా జయసింహ అనే సినిమా తీశారు. ఆయన తీసిన మహామంత్రి తిమ్మరుసుకు కేంద్ర ప్రభుత్వం నుండి రజతపతకం లభించింది. కర్తవ్యం సినిమాలో బయటకు చూడ్డానికి సౌమ్యంగా కనిపిస్తూ లోపల విలనీ ఆలోచనలుండే పాత్ర వేశారు. ఆయన మొదట్లో ఒప్పుకోకున్నా, తరువాత బలవంతంగా ఒప్పించారు.

'నియోజకవర్గాల పెంపు జరగకున్నా'
టీఆర్ఎస్‌కే లాభం

శ్యాంకుమార్ తాతా – హైదరాబాద్
9866629690

తెలంగాణలో వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్ని కల నాటికి నియోజకవర్గాలు పెంచినా, పెంచ కున్నా ఫర్వాలేదని అధికార టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నది. ఒకవేళ సీట్లు పెంచితే తమకే అడ్వాంటేజ్ లభిస్తుందని గులాబీ పార్టీ అధినేత ఆశాభావంతో ఉన్నట్లు కనిపి స్తోంది. ఇప్పటికే దాదాపు అన్ని పార్టీల నుంచి ప్రధాన నేత లకు గులాబీ కండువా కప్పిన నేపథ్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాలకు అభ్యర్థు లే దొరకరన్న భరోసా తెరాసలో నెలకొంది. తెలంగాణలో ఇప్పుడు ఉన్న అసెంబ్లీ స్థానాలు 119.. ఒకవేళ నియోజకవర్గాల వునర్వ్యవస్థీకరణ జరిగి తే 153 స్థానాలకు పెరుగుతాయి. అయితే ఇవి పెరిగినా పెరగకున్నా , జనం తమవెంటే నడుస్తారన్న ధీమాఅధికార టీఆర్ఎస్‌లో ఉందన్నది వాస్తవం. అందుకే తమకు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాల సంఖ్య అప్రాధాన్యమని అ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పెరిగినా, పెరగకున్నా రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది ఉండబోదనే ధీమా వ్యక్తం చేస్తోంది. తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ నియోజ కవర్గాల వునర్వ్యవస్థీకరణపై కేంద్రంలో కదలిక వచ్చిందనే వార్తల నేపథ్యంలో తెలంగాణ అధికార పార్టీ నేతల మనోగతం ప్రాధాన్యం సంతరించుకున్నది.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వునర్వ్యవస్థీకరణ చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న హామీల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వునర్వ్యవస్థీకరణ కూడా ఒకటి. కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటే, రాష్ట్రంలోని అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా సొంత లాభం వదులుకుని తెలంగాణ' ఏర్పాటు చేయడానికి సంసిద్ధం కావచ్చునేమో గానీ బీజేపీ ఆ పని చేసే అవకాశాలు లేశమాత్రం లేవంటి అతిశయోక్తి కాదు. ఈ క్రమంలో టీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చడానికి వూనుకుంటుందా? అన్నది అనుమానమే మరి.

టీఆర్ఎస్ చాలా కాలం క్రితమే మిగిలిన విభజన హామీలతోపాటు, నియోజక వర్గాల పెంపునకు వూనుకోవాలని కేంద్రానికి ఒక లేఖ ఇచ్చింది. ఆ తర్వాత టీఆర్ఎస్ కీలక నేతలు ఢిల్లీ పర్యటనల్లో కేంద్ర మంత్రుల వద్ద ప్రస్తావిస్తున్నా, సీరియస్‌గా ప్రయత్నించిన దాఖలాలు లేవు. తాజాగా ముందస్తు జమిలి ఎన్నికల ఆలోచన నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపునకు ఆసక్తిగా ఉండటంతోనే ఆ పార్టీ రాష్ట్ర శాఖ ముఖ్య నేతలకు హస్తిన నుంచి పిలుపు వచ్చిందనే ప్రచారం జరుగు తోంది. ఈ పరిణామాలను టీఆర్ఎస్ అధిష్ఠానం ముఖ్య నాయకత్వం ఆసక్తిగా గమనిస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు ఉండే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.కేంద్రం కనుక అసెంబ్లీ నియోజకవర్గాల పెంపునకు వూనుకుంటే, ఈ ప్రక్రియ పూర్తి కావటానికి మూడు నెలల సమయం పడుతుందని, వచ్చే ఎన్నికలు పెరిగిన నియోజకవర్గాలకే జరుగుతాయని ఇది తమకు అడ్వాంటేజ్ ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే తమ పార్టీలో 119కి తోడు, అదనంగా పెరుగుతాయని అనుకుంటున్న 34 అసెంబ్లీ స్థానాలకు సమర్థులైన అభ్యర్థులు ఉన్నారని అంటున్నారు.

సామాన్యుడికి ఊరట ఎక్కడ?

- బడ్జెట్‌లో కనిపించని రాయితీలు, ఉపశమనాలు
- ఆదాయమే ప్రధానంగా సాగిన జైట్లీ బడ్జెట్
- తెలుగు రాష్ట్రాల విభజన హామీలకు నిధులు హుళక్కే
- రాజధాని, పోలవరం నిధుల ప్రస్తావన ఎక్కడ?
- విశాఖ రైల్వే జోన్ ప్రకటన ఆశలపై నీళ్లు జల్లిన మంత్రి





విరాజిత (విజ్జు),
9700747280

మోడీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థల తొత్తు అని మరోసారి నిరుపమానం అయ్యింది. నిజానికి ఈ బడ్జెట్ తో బీద,మధ్య తరగతి వారికి ఒరిగిందేమీ లేదు వ్యక్తిగత పన్ను మినహింపు ఉంటుంది అనుకున్న ఉద్యోగుడికి నిరాశే మిగిలింది. ప్రతి సంవత్సరం ఇచ్చినట్లే విద్య సంస్థలకి డబ్బులు కేటాయించారు కాని పెద్దగా చేసిందేమీ లేదు. ఇదే విషయాన్ని మరోమారు తాజా బడ్జెట్‌లోనూ నిరూపించుకుంది. విభజన చట్టం అమలు చేస్తామని, ఆర్థికలోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ని ఆదుకుంటామంటూ రాజధాని అమరావతి శంఖుస్థాపన సభలో చెప్పిన ప్రధాని మోడీ ఆహామీలు గాలికి వదిలేసినట్టే కనిపిస్తోంది.

కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి, ద్రవ్యలోటు తీర్చడానికిగానీ కనీసం రాష్ట్రంలో పారిశ్రామిక ప్రోత్సాహకాల ఊసే లేదు. రాష్టం విడిపోయే ముందు ఇచ్చిన హామీలను ఇటు ఆంధ్రప్రదేశ్ కాదు కదా అటు తెలంగాణకి కూడా ఎలాంటి కేటాయింపులు లేకుంటా మొండి చెయ్యి చూపారు. తెలుగుప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న విశాఖ జోన్‌పై తగిన ప్రకటన వెలువడకపోవటంతో దానిపై పెట్టుకున్న ఆశలపై కూడా నీళ్ళు వదిలారు.ఎన్నికలు ఉన్న రాష్ట్రాలపై ప్రేమ కురిపించిన మోడీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలు అసలు భారతదేశ పటంలో ఉన్నాయని మరిచినట్లు ఉన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగం తాండవం చేస్తుంటే యువతకు చేయూత ఇచ్చే ఒక పథకం కూడా లేదు పోలవరం ప్రాజెక్ట్‌పై నిధులు కేటాయించడం కాని కేటాయిస్తాము అని కాని ఖచ్చితమైన మాట ఇవ్వలేకపోయారు. ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో పెట్రోల్, డీజిల్ ధరలు కాస్త తగ్గుతాయని భావించేలోపే కేంద్ర ప్రభుత్వం వాహన దారులకు షాక్ ఇచ్చింది. లీటర్ పెట్రోల్, డీజిల్ ధరపై తగ్గే ఆ రూ. 2ను సెస్‌కు మళ్లించింది. ఫలితం.. పెట్రోల్, డీజిల్ రేట్లు యథాతథం కానుండటం గమనార్హం. కడపలో ఏర్పాటుచేస్తామని చెప్పిన స్టీల్ ప్లాంట్ గురించి ఈ సారి బడ్జెట్‌లో కనీస ప్రస్తావన లేదు.

ఆంధ్రప్రదేశ్‌కి మెట్రో తీసుకురావడం గురించి కాని కనీసం పలానా సంవత్సరం నుండి ప్రారంభం చేస్తామని కూడా చెప్పలేకపోయారు.వ్యవసాయ రంగం పై రాళ్ళు ఎత్తారు అని చెప్పాలి.అటు తెలంగాణ ప్రాజెక్ట్స కు కూడా నిధులు కేటాయించలేదు అసలు మన రాష్ట్ర మహా నగరాల గురించి మాట్లాడనే లేదు ఇది దారుణమైన విషయం.అసలు దీనికి కారణం మన రాష్ట్ర నాయకులే ఎదో ఢిల్లీకి వెళ్లి ఒక ఉత్తరం ఇచ్చి చేతులు ఊపుకుంటూ వచ్చి ప్రధాని బాగా స్పందించారు అని ఇక్కడ ప్రకటించడం తప్ప మాకు ఇది కావాలి అని పోరాడిన పాపాన పోలేదు. ప్రశ్నించడానికే వస్తున్నా అన్న జనసేన అధినేత ఏమి ప్రశ్నించారు రాష్ట్రానికి ఏమి ఒరిగేల చేసారో చెప్పాలి, ఏమేరకు కేంద్రంపై వత్తిడి చేస్తారో చూడాలి మరి? ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నేత పాదయాత్రల బిజిలో ఉండటంతో కేంద్రం చేసిన అన్యాయంపై ఆ పార్టీకి చెందిన ఎంపీలు కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా, గతంలో హోదా కోసమని రాజీనామాలు చేస్తామని ప్రజల పక్షాన పోరాటం చేస్తామంటూ ప్రకటలు చేసినా రాష్ట్రపతి ఎన్నికలలో బిజెపితో పొత్తులవైపు మొగ్గు చూపడంతోనే పరిస్థితి ఏంటో అర్థమైంది. ఇప్పటికిప్పుడు కేంద్ర అన్యాయంపై రాజీనామా డ్రామా ఇంకా కొనసాగే అవకాశాలే ఉన్నాయి. ఈసారి కూడా విభజన నేపథ్యంలో నిధులను రాబట్టుకోవటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలమయ్యారని చెప్పక తప్పదు. తొలినుంచి కేంద్ర ప్రభుత్వం పట్ల సానుకూల ధోరణి మెతక వైఖరిని ప్రదర్శిస్తుండటంవల్ల గట్టిగ పోరాడమే చేయలేక పోయింది.

రాజ్యాంగ పదవులలో ఉన్నవారికి జీతాలురోజులలో పెంచుతామని ఖచ్చితమైన హామీ ఇచ్చిన ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు ఎలాంటి హామీ ఇవ్వలేకపోయింది. అంతా అయిపోయిన తర్వాత మన రాష్ట్ర ఎంపీలు, ఆర్థికమంత్రులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అవసరమైతే రాజీనామాలు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారు మినహా ప్రజల బాధల్ని ఆలోచించడంలేదు. మొత్తం మీద ఈ బడ్జెట్‌లో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేవలం రైతులు, గ్రామీణ ప్రజల ఓట్ల కోసం భారీగా నిధులు కేటాయించినట్లు కనిపిస్తోంది. సామాన్యజన సంక్షేమం కన్నా, వారి నుండి ఖజానాకి సొమ్ము ఎలా రాబట్టగలమన్నదానిపైనే కేంద్రం ద్యాస పెట్టి బాగా కసరత్తు చేసినట్లు కనిపిస్తోంది. రానున్న కేటాయింపులలో మార్పులు జరిగితేనే రాష్ట్రాలకు మేలు జరుగుతుందన్న భావనకి తగ్గట్టు కేంద్ర ఏం చేయనుందో చూడాలి.



టెలికాం రంగానికి రూ. 10 వేల కోట్లు

న్యూఢిల్లీ: టెలికాం రంగ మౌళిక సదుపాయాల కోసం రూ.10 వేల కోట్లను కేటాయించారు. బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ఈ విషయాన్ని వెల్లడించారు. వేర్వేరు ప్రభుత్వ ప్రాజెక్టుల కింద టెలికం రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 2018-19 సంవత్సరానికి ఆ మొత్తాన్ని కేటాయినట్లు ఆయన చెప్పారు. భారత్ నెట్ ప్రాజెక్టు కింద అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. భారత్ నెట్ ప్రాజెక్టు ద్వారా మార్చి 2019 వరకు సుమారు 2.5 లక్షల గ్రామ పంచాయతీలకు కనెక్షన్లు ఇవ్వనున్నారు. భారత్ నెట్ మొదటి దశలో సుమారు లక్ష గ్రామ పంచాయతీలకు హైస్పీడ్ ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్‌ను కల్పించారు. అయిదు కోట్ల గ్రామీణ పౌరుల కోసం సుమారు 5 లక్షల వైఫై స్పాట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచించారు. ఐఐటీ మద్రాస్ సాయంతో దేశవ్యాప్తంగా 5జీ సెంటర్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌కు కేంద్రం సుమారు 3073 కోట్లను కేటాయించింది. కాగా, ఇటీవలి కాలంలో టెలికం రంగం అభివృద్ధికి కట్టుబడి వున్నామని కేంద్రం వెల్లడిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ ఈ నిధులపై అధిక ఆశలు పెట్టుకుని ఉంది.



1-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,630.72
గరిష్ఠం	36,150.21
కనిష్ఠం	36,621.67
ముగింపు	**35,906.66**
మార్పు (పా)	-58.36
మార్పు (శా)	-0.18

నిఫ్టీ	
ఆరంభం	11,044.55
గరిష్ఠం	11,112.80
కనిష్ఠం	10,905.55
ముగింపు	**11,016.90**
మార్పు (పా)	-10.80
మార్పు (శా)	-0.10

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,492.93	-13.95	-0.12
S&P BSE SENSEX Next 50	35,666.02	-147.60	-0.41
S&P BSE 100	11,400.03	-19.04	-0.17
S&P BSE Bharat 22 Index	3,843.86	-0.37	-0.01

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
IIFL	806.85	+80.55	+11.09
AEGISLOG	276.05	+26.40	+10.57
LTTS	1304.55	+97.45	+8.07
AVANTI	2400.80	+176.85	+7.95
JKTYRE	187.90	+12.70	+7.25

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	292.30	-73.05	-19.99
JISLJALEQS	126.75	-13.20	-9.43
HINDCOPPER	80.20	-4.85	-5.70
FORTIS	132.20	-6.90	-4.96
RELIGARE	41.25	-2.15	-4.95

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ITC	275.35	208.67	7487545
LT	1455.80	102.59	704620
YESBANK	359.15	101.05	2826458
SBIN	305.55	92.84	2992953
SPICEJET	131.40	91.38	6918351

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**63.4983**	యూరో	**79.0681**
యన్	**58.3600**	పౌండ్	**90.9169**

ఇన్వెస్టర్లపై పన్ను బాంబేసిన అరుణ్ జైట్లీ

- దీర్ఘకాలిక పెట్టుబడులపై పన్ను
- రూ. 2.50 లక్షలు దాటే ప్రతి లావాదేవీకి పాన్ నెంబర్ తప్పనిసరి
- నాన్-ఇండివిడ్యువల్స్ కు యూనిక్ ఎంటిటీ నంబర్
- ఏప్రిల్ 1 నుంచి అమలు
- పారదర్శకత కోసం ఎలక్ట్రానిక్ ఐటీ అసెస్‌మెంట్

ముంబై: భయపడ్డట్టుగానే ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ దీర్ఘకాలిక పెట్టుబడులపై బాంబు వేశారు. ఈక్విటీలలో దీర్ఘకాలిక పెట్టుబడులపైనా పన్ను విధించేందుకు ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. ఈక్విటీలలో దీర్ఘకాలిక పెట్టుబడులపై రూ. లక్షకు మించి ఆర్జించిన పక్షంలో 10 శాతం ఆదాయపన్ను చెల్లించాల్సి ఉంటుందని బడ్జెట్‌లో జైట్లీ స్పష్టం చేశారు. ప్రస్తుతం సెక్యూరిటీల లావాదేవీల ద్వారా పన్ను(ఎస్‌టీసీజీ) ఆదాయం రూ. 9,000 కోట్లుమాత్రమే లభిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో ఒక దశలో 450 పాయింట్లకు పైగా పతనమయ్యాయి. అయితే భారీగా కోలుకుని 200పాయింట్ల లాభాల్లోకి మళ్లినా...తీవ్ర ఒడిదుడుకులు కొనసాగుతున్నాయి.

లక్షకు పైగా పెట్టుబడులపై 10 శాతం ఎల్‌టీసీజీ(దీర్ఘకాలిక మూలధన పన్ను)ను విధించనున్నట్టు ప్రకటించారు. 2013, జనవరి 31నుంచి ఇది అమలు కానుంది. అంటే ఈక్విటీ మార్కెట్‌లో షేర్లను కొనుగోలు చేసిన సంవత్సరం తరువాత లక్ష రూపాయలకుపైన పెట్టుబడులపై 10శాతం పన్ను (రూ.వెయ్యి) చెల్లించాల్సిందే. ఇది హేతుబద్ధం కాదని మార్కెట్ ఎనలిస్టులు



పేర్కొన్నారు. జాబితాలో ఉన్న షేర్లు , యూనిట్ల నుంచి మినహాయించిన మూలధన లాభాలు 2017-2018 సంవత్సరానికి అంచనా వేసిన రిటర్న్ ప్రకారం రూ. 3,67,000 కోట్ల రూపాయలని తెలియజేశారు. ఎల్‌టీసీజీ విధింపుపై ఇన్వెస్టర్లు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఇది ఈక్విటీ పెట్టుబడులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. అయితే దీర్ఘకాలంగా మంచి ప్రయోజనాన్ని అందిస్తుందని మరికొంతమంది చెబుతున్నారు. తాజా నిర్ణయంతో ఆదాయం మార్పిడికి సంబంధించి భారీ అక్రమాలు తగ్గుముఖం పడతాయని మార్కెట్ విశ్లేషకుడు సందీప్ సబర్వాల్ తెలిపారు. ఈ భయంతో తక్షణమే ప్రాఫిట్‌బుకింగ్‌కు ఇన్వెస్టర్లు దిగుతారని మరో విశ్లేషకుడు మనీష్ పాండా పేర్కొన్నారు. ఎస్‌టీటీ అలాగే ఉంచడం దారుణమన్నారు. దీన్ని రిమూవ్ చేసి వుండాల్సిందని ఐఐఎఫ్ఎల్ ఫౌండర్ నిర్మల్ జైన్ అభిప్రాయపడ్డారు. మరోవైపు అమెరికా తరహాలో భారీ పరిశ్రమలకు లభిస్తుందన్న ఊరట కాస్తా ఉసూరు మనిపించింది. కార్పొరేట్ పన్నులపై ఎలాంటి మినహాయింపులు ఇవ్వకపోవడం గమనార్హం. స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను 15 శాతంగానే కొనసాగనున్నట్టు పేర్కొన్నారు.

పన్ను ఎగువేతలను అరికట్టే క్రమంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రజలకు ఆధార్ నంబర్ ఉన్నట్టే నాన్-ఇండివిడ్యువల్స్ కు యూనిక్ ఎంటిటీ నంబర్ (యూఈఎన్)ను తప్పనిసరి చేస్తోంది. పాన్ నంబర్ ను యూఈఎన్ గా పరిగణించనుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇది అమల్లోకి రానుంది. ఇకపై రూ. 2.50 లక్షల నుంచి మొదలయ్యే ప్రతి లావాదేవీకి పాన్ నంబర్ ను తప్పినిసరి చేస్తోంది. దీర్ఘకాల పెట్టుబడులకు సంబంధించి రూ. 1 లక్షకు మించి వచ్చే ఆదాయంపై 10 శాతం పన్ను విధించాలని జైట్లీ ప్రతిపాదించారు. పన్ను విధానంలో పారదర్శకతను తీసుకురావడానికి ఎలక్ట్రానిక్ ఐటీ అసెస్ మెంట్ ను తీసుకొస్తామని చెప్పారు. రూ. 250 కోట్ల వరకు టర్నోవర్ ఉండే కంపెనీలపై 25 శాతం పన్ను విధించనున్నారు. వివిధ రంగాల్లోని కొత్త ఉద్యోగులకు సంబంధించిన ఈపీఎఫ్ లో కేంద్ర ప్రభుత్వం 12 శాతాన్ని భరించనుంది.


18 ఏళ్లలో బడ్జెట్ 19 రెట్లు, ఆర్థిక రంగం 9 రెట్లు

వ్యక్తుల ఆదాయంలో వృద్ధి ఐదు రెట్లే

- అంతరాలను తెలియజేస్తున్న గణాంకాలు
- బడ్జెట్ స్థాయిలో పెరగని తలసరి ఆదాయం
- దేశ ఉత్పత్తిలో తగ్గిన సాగు రంగం పాత్ర



న్యూఢిల్లీ: ఆర్థిక రంగం వృద్ధికి సమాంతరంగా వ్యక్తుల ఆదాయ స్థాయి పెరగడం లేదని గణాంకాలు చెబుతున్నాయి. 1991 నుంచి చూస్తే దేశ ఆర్థిక రంగం 9 రెట్లు పెరిగి 2.3 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరింది. 1991లో దేశ జీడీపీ 266 బిలియన్ డాలర్లే. నాడు జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 30 శాతం. ఇప్పుడు 17.4 శాతానికి క్షీణించింది. అంటే వ్యవసాయ రంగం పాత్ర కుచించుకుపోతుండగా, ఇతర రంగాల్లో అభివృద్ధి పెరిగినట్టు తెలుస్తోంది. 1991లో జీడీపీలో సేవల రంగం వాటా 39 శాతం అయితే, అదిప్పుడు 54 శాతానికి చేరింది. 1991లో పరిశ్రమల వాటా 30 శాతం అయితే అదిప్పుడు 29 శాతమే. బడ్జెట్ సైజు 1991 నుంచి 19 రెట్లు వృద్ధి చెందింది. 2017-18లో ఇది రూ.21.47 లక్షల కోట్లు. తలసరి ఆదాయంలో వృద్ధి మాత్రం 5.6 రెట్లకు పరిమితం అయింది. 2016లో 1,709 డాలర్లు (సుమారు రూ.1.09 లక్షలు) అయితే, 1991లో ఇది 300 డాలర్లే.



7.5 శాతం వృద్ధి రేటును సాధిస్తాం

- బడ్జెట్ సందర్భంగా అరుణ్ జైట్లీ ప్రకటన
- ప్రపంచంలోనే ఏడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం
- త్వరలోనే ఐదో స్థానానికి చేరుకుంటాం
- ఎగుమతుల వృద్ధి 15 శాతం
- 24 కొత్త మెడికల్ కాలేజీలు.. జిల్లా ఆసుపత్రుల ఆధునికీకరణ
- రూ. లక్ష కోట్ల కేటాయింపు టెక్నాలజీని పెంచుతాం
- బ్లాక్ బోర్డులను డిజిటల్ బోర్డులుగా మారుస్తాం

న్యూఢిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2018 ఏప్రిల్-2019 మార్చి) 7.2 నుంచి 7.5 శాతం వృద్ధి రేటును సాధిస్తామని బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. డీమోనిటైజేషన్, జీఎస్టీ ప్రభావాల నుంచి దేశ అభివృద్ధిని ఎంత వేగంగా ప్రభుత్వం పట్టాలెక్కించాలనుకుంటున్నది ఈ ప్రకటనతో స్పష్టమైంది. దేశ జీడీపీ మార్చితో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.75 శాతంగా ఉంటుందని కేంద్ర ఆర్థిక సర్వే పేర్కొన్న విషయం తెలిసిందే. ప్రపంచంలో ప్రస్తుతం ఏడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ త్వరలోనే ఐదో స్థానానికి



చేరుతుందని అరుణ్ జైట్లీ అన్నారు. ఎగుమతులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 శాతం వృద్ధి నమోదు చేస్తాయని చెప్పారు. కాగా, వైద్యుల సంఖ్యను పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేసింది. లోక్ సభలో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడుతూ, కొత్తగా 24 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీనికి తోడు జిల్లా ఆసుపత్రులను అప్ గ్రేడ్ చేస్తామని తెలిపారు. విద్యాసంస్థల వసతులను మెరుగుపరిచేందుకు, దేశ వ్యాప్తంగా టెక్నాలజీని పెంచేందుకు రూ. లక్ష కోట్లను కేటాయిస్తున్నట్టు చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో ఈ మొత్తాన్ని ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, ట్రైబల్ విద్యార్థుల స్కూళ్ల సంఖ్యను పెంచడంపై దృష్టి సారిస్తామని జైట్లీ చెప్పారు. కనీసం 20 వేల మంది గిరిజనులు ఉన్న ప్రాంతాల్లో, జనాభాలో 50 శాతానికి మించి ఎస్టీలు ఉండే ప్రాంతాల్లో 'ఏకలవ్య' స్కూళ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నవోదయా విద్యాలయాలతో కలసి ఇవి పని చేస్తాయని చెప్పారు. విద్యాసంస్థల్లో డిజిటల్ టెక్నాలజీని పెంచుతామని... బ్లాక్ బోర్డులను క్రమంగా డిజిటల్ బోర్డులుగా మార్చుతామని జైట్లీ తెలిపారు. ఇదిలావుండగా, 2018-19 ఆర్థిక సంవత్సరానికిగాను గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పెద్ద పీట వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాలను మెరుగుపరిచేందుకు రూ. 14.34 లక్షల కోట్లను ఖర్చు చేయబోతున్నట్టు ఆయన తెలిపారు. వ్యవసాయానికి క్రెడిట్ కింద రూ. 11 లక్షల కోట్లను అందిస్తామని చెప్పారు. నేషనల్ బాంబూ మిషన్ కింద వెదురు రంగానికి రూ. 1290 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. ఫిషరీ, ఆక్వాకల్చర్ డెవలప్ మెంట్ ఫండ్ కింద రూ. 10 వేల కోట్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఉజ్వల స్కీమ్ కింద మహిళలకు 8 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఇచ్చామని తెలిపారు.

బడ్జెట్‌పై ఎవరు ఏమన్నారంటే..!



డాటా సైన్సెస్‌కు పెద్ద పీట: ఈ బడ్జెట్‌లో ఆర్ అండ్ డీ, ట్రైనింగ్, రోబోటిక్, డాటా సైన్సెస్‌కు పెద్ద పీటవేయడం ప్రభుత్వం డిజిటల్ ఇండియాకు మరింత మద్దతు పలుకుతున్నట్లయ్యింది. ప్రభుత్వం ఈ గవర్నెన్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ముదావహం. డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, క్వాంటం కంప్యూటింగ్, బిగ్ డాటా, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

– సుమన్‌రెడ్డి, పెగాసిస్టమ్స్ ఎండీ



వ్యవసాయాభివృద్ధికి పెద్దపీట: తాజా బడ్జెట్ గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి పెద్దపీట వేసింది. ఈ బడ్జెట్‌ను రైతులకు మేలు చేసేదిగా రూపొందించారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రాధాన్యతనిచ్చారు. మోడీ గతంలో పేర్కొన్నవిధంగా రైతుల ఆదాయం రెండింతలు పెరిగేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుంది. దీనికితోడు వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

– శిల్పా దివేకర్ నిరులా, మాన్సెంటో ఇండియా రీజియన్ సీఈవో

విద్యాభివృద్ధికి చేయూత: ప్రభుత్వం విద్యాభివృద్ధిపై దృష్టిసారించడం అభినందనీయం. క్లాస్ రూమ్ విద్యను బ్లాక్ బోర్డు నుంచి డిజిటల్ బోర్డు దిశగా సాగించేందుకు ప్రభుత్వం దృష్టిసారించింది. ఎడ్యుకేషన్ రీసెర్చి, ఉపాధ్యాయ శిక్షణకు లక్ష కోట్లు కేటాయించడం ఆహ్వానిందదగిన పరిణామం. మోడీ చేపడుతున్న డిజిటలీకరణ అభినందనీయం

– ప్రదీప్, ఎర్లీ లెర్నింగ్ విలేజ్ స్కూల్, వండర్లాండ్ స్కూల్ వ్యవస్థాపకులు




భవిష్యత్‌లో లక్షల మందికి ప్రయోజనం: నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ పథకం ద్వారా అధిక సంఖ్యలో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందించడం అనేది ప్రభుత్వం వేస్తున్న మంచి ముందడుగు. ఈ పథకం గురించి పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాకపోయినా భవిష్యత్‌లో లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నాం. అలాగే గ్రామీణాభివృద్ధి దిశగా దృష్టి సారించడం అభినందనీయం

– దిలీప్ జోస్, మణిపాల్ హాస్పిటల్ ఎండీ, సీఈవో



ఆరోగ్య సంరక్షణకు చేయూత: నేషనల్ హెల్త్ పాలసీకి రూ. 1200 కోట్లు కేటాయించడం అభినందనీయం. అలాగే దేశంలోని 10కోట్ల పేద కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ కల్పించడంతో వారికి లబ్ధి చేకూరుతుంది. అరుణ్ జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో స్వచ్ఛభారత్-సమృద్ధి భారత్ అని పేర్కొనడం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆరోగ్యం, విద్య రంగాలకు భారీగా నిధులకు కేటాయించడం అభినందనీయం

– ప్రేమ్ సాగర్, జెన్సిస్ ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ



ఫుడ్ ప్రాసెసింగ్ రంగం కీలకం: ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగం కీలకమని గుర్తించింది. అందుకే వ్యవసాయ అనుబంధ రంగాలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చింది. దీనిలో భాగంగానే వ్యవసాయం రంగపై ఆధారపడిన రైతులకు చేయూతనందించడంతో పాటు వారి ఆదాయం రెండింతలు అయ్యేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రైతులకు చేయూత నందించేందుకు ప్రభుత్వం నడుంబిగించింది.

– మోహన్ మాలిక్, హిమాలయ ఫుడ్స్ ఇంటర్నేషనల్ సీఎండీ, వ్యవస్థాపకుడు



పన్ను మినహాయింపు ముదావహం: రూ. 250 కోట్ల టర్నోవర్ ఉన్న కార్పొరేట్ సంస్థలకు 25శాతం మేరకు పన్ను మినహాయింపునివ్వడం ముదావహం. అలాగే ఆన్‌లైన్ వ్యవహారాలకు ప్రోత్సాహాన్ని అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. కంపెనీలకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునందించడం అభివృద్ధికి మరో ముందడుగు కానుంది. అలాగే సులభతర వాణిజ్యానికి అనుకూలంగా పలు ఆర్థిక అంశాల సవరణలు చేపట్టడం అభివృద్ధికి దోహదం చేస్తుంది.

– దినేష్ అగర్వాల్, ఇండియామార్ట్ డాట్ కాం వ్యవస్థాపకులు



సీనియర్ సిటిజన్స్‌కు లబ్ధి: మెడికల్ రిఎంబర్స్‌మెంట్, ట్రావెల్ అలవెన్స్‌లలో లబ్ధిచేకూర్చడం వలన ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. మెడికల్ రియెంబర్స్‌మెంట్ గురించి ఎప్పటి నుంచో పలు డిమాడ్లున్నాయి. అవి ఇప్పటికి నెరవేరినట్లయ్యింది. సీనియర్ సిటిజన్స్‌కు పన్ను మినహాంపు నివ్వడం అభినందనీయం. దీనివలన వృద్ధులకు లబ్ధి చేకూరనుంది. సామాజిక సేవా రంగం, అధిక ప్రాధాన్యత నివ్వడం అభినందనీయం.

– అర్చిత్ గుప్తా, క్లియర్ టాక్స్ ఫౌండర్

నిర్మాణరంగానికి నిరాశ: నిర్మాణరంగానికి ఈ బడ్జెట్ నిరాశ కల్పించింది. ప్రైవేటు రంగంలో కొనసాగే రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రభుత్వ చేయూత అవసరం అప్పుడే దేశంలో గృహనిర్మాణాలు వేగవంతం అవుతాయి. అయితే ఈసారి బడ్జెట్‌లో నిర్మాణరంగాన్ని పూర్తిగా విస్మరించారు. ప్రభుత్వం నిర్మాణ రంగానికి సహకారం అందించి పన్ను ప్రయోజనాలు అందిస్తే దేశంలో మరింత మందికి గృహ నిర్మాణ భాగ్యం కలుగుతుంది.

– సార్జాన్ షా, గ్రూప్ శాటిలైట్ ఎండీ

సానుకూల దృక్పథంతో...: వినియోగదారులకు లబ్ధి చేకూర్చేదిగా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోంది. ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా ధ్యేయంపై దృష్టి సారిస్తూ స్థానికంగా ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహాన్ని అందిస్తోంది. దీనిలో భాగంగా ఒనిడా ఇండియా కూడా స్థానికంగా టెలివిజన్ల ఉత్పత్తి దిశగా పనిచేస్తోంది. దేశ వ్యాప్తంగా అత్యధికస్థాయిలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారుచేస్తున్న సంస్థగా ఒనిడా పేరొందింది.

– విజయ్ మన్సుఖానీ, ఒనిడా మైక్రో ఎలక్ట్రానిక్స్ ఎండీ

పెట్టుబడులకు అనుకూలం: దీర్ఘకాలిక పెట్టుబడులకు అనువుగా ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దారు. జీతాలపై ఆధారపడుతూ ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారికి ఈ బడ్జెట్ ఉపశమనాన్ని అందించింది. అలాగే ట్రాన్స్‌పోర్టు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ వలన లక్షలాదిమందికి లబ్ధి చేకూరనుంది. సీనియర్ సిటిజన్స్‌కు బీమా పథకాల్లో పన్ను మినహాయింపు అభినందనీయం

– రంజీత్ మథోల్కర్, ఎఫ్‌పీఎస్‌బీ వైస్ చైర్మన్, సీఈఓ

మేక్ ఇన్ ఇండియా బలోపేతం: ఈ బడ్జెట్ మేక్ ఇన్ ఇండియా ఉద్యమాన్ని బలపరిచేదిగా ఉంది. అలాగే గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశారు. దీనికితోడు ఉత్పత్తి రంగం, సామాజిక సేవా రంగం, విద్య వ్యవసాయం, ఆరోగ్యరంగాలకు అధిక ప్రాధాన్యత నివ్వడం అభినందనీయం. అయితే స్థిరాస్థి రంగంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయం. ఉద్యోగస్థులకు ట్రాన్స్‌పోర్టు, మెడికల్ రియంబర్స్‌మెంట్‌లో లబ్ధిచేకూర్చడం ఆనందదాయకం

– అభిషేక్ బన్సాల్, పసిఫిక్ ఇండియా గ్రూప్

డిజిటల్ ఎకానమీ అభివృద్ధి: ప్రభుత్వ డిజిటల్ ఎకానమీ అభివృద్ధిపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో డిజిటల్ ఇండియాకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 3073 కోట్లు కేటాయించడం అభినందనీయం. మెడికల్ కౌన్సిల్ ఇండియా... డిజిటల్ ఇండియాకు ఊతమిచ్చేలా పనిచేస్తోంది. డిజిటల్ ఇండియా కారణంగా బోధ్ ట్రీ రాబోయే 3 సంవత్సరాల్లో 50శాతం మేర అభివృద్ధి చెందుతుందని అంచనావేస్తున్నాం.

– ఎల్ఎన్ రామకృష్ణ, బోధ్ ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్

జియోకాయిన్‌పై క్లారిటీ ఇచ్చిన రిలయన్స్



న్యూఢిల్లీ: సొంత క్రిప్టో కరెన్సీ జియోకాయిన్ ను రిలయన్స్ జియో త్వరలోనే లాంచ్ చేయబోతోందని, దాని కోసం ప్రత్యేకంగా ఓ యాప్ ను తీసుకురాబోతోందంటూ వార్తలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసింది. ఇప్పటికే గూగుల్ ప్లే స్టోర్ లో జియోకాయిన్ పేరుతో పలు యాప్ లు ప్రత్యక్షమ వుతున్నాయి. ఈ నేపథ్యంలో, దీనిపై రిలయన్స్ జియో క్లారిటీ ఇచ్చింది. తాము ఎలాంటి యాప్ ను లాంచ్ చేయడం లేదని స్పష్టం చేసింది. మార్కెట్లో వస్తున్న రూమర్లను ఖండించింది. తాము ఎలాంటి యాప్ ను రూపొందించలేదనే విషయాన్ని ప్రజలకు, మీడియాకు తెలియజేస్తున్నామని ప్రకటన విడుదల చేసింది. జియోకాయిన్ పేరుతో వస్తున్న యాప్స్ అన్నీ నకిలీవే అని చెప్పింది. కొంత మంది యోగ్యత లేని వ్యక్తులు జియోకాయిన్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని... ఈ విషయాన్ని తాము చాలా సీరియస్ గా తీసుకుంటున్నామని తెలిపింది.

మొబైల్ ఫోన్లు ఇక మరింత ఖరీదు




న్యూఢిల్లీ: మొబైల్ ఫోన్లకుఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ షాకిచ్చారు. నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 20 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. స్థానిక తయారీని ప్రోత్సహించడానికి అరుణ్‌జైట్లీ ఈ ప్రకటన చేశారు. 2017 డిసెంబర్‌లోనే దిగుమతి చేసుకునే స్మార్ట్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్స్ డ్యూటీ చెల్లించాలంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిన సంగతి తెలిసిందే. మరో నెల వ్యవధిలోనే మరోసారి మొబైల్ ఫోన్లకు కేంద్రం షాకిచ్చింది. ఈ ప్రభావం ఎక్కువగా ఆపిల్ వంటి కంపెనీలపై ప్రభావం చూపనున్నట్టు టెక్ వర్గాలు చెప్పాయి. చైనా ఫోన్లపై మరింత ప్రభావం ఉంటుందన్నారు. గత నెలలోనే మొబైల్ ఫోన్లపై కస్టమ్ డ్యూటీతో పాటు టీవీలు, మైక్రోవేవ్ అవెన్లపై కూడా కస్టమ్స్ డ్యూటీని కేంద్రం 20 శాతానికి పెంచింది. తద్వారా విదేశీ దిగుమతులు తగ్గి దేశీయ కంపెనీలకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో ఫోన్లను భారత్‌లో తయారుచేసే విధానాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం చూస్తున్నట్టు పరోక్ష పన్నుల కన్సల్టెన్సీ ఈవై హెడ్ బిపిన్ సప్రా తెలిపారు. కొన్ని వాహనాల పరికరాలపై కూడా కస్టమ్స్ డ్యూటీని పెంచారు. ఆరెంజ్ జ్యూస్‌లు కూడా కూరగాయలు, పండ్ల జ్యూసుల ధరలు కూడా 50 శాతం పెరుగనున్నాయి. గోల్డ్, సిల్వర్‌పై సాంఘిక సంక్షేమ సర్‌ఛార్జీని విధించారు. స్మార్ట్‌వాచస్, ఫుట్‌వేర్ భాగాలపై కూడా కస్టమ్స్ డ్యూటీని పెంచారు.

వృద్ధి రేటును పెంచే బడ్జెట్

- ఇంగ్లీషుతో పాటు హిందీ కూడా
- తన ఐదో బడ్జెట్ లో 70 ఏళ్ల సంప్రదాయానికి భిన్నంగా నడిచిన అరుణ్ జైట్లీ
- పార్లమెంట్ ముందుకు వచ్చిన బడ్జెట్
- ఇంగ్లీష్, హిందీలో జైట్లీ ప్రసంగం
- బడ్జెట్ పై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయన్న జైట్లీ
- తన ప్రతిపాదనలు వృద్ధి రేటును పెంచుతాయని హామీ

న్యూఢిల్లీ: తన జీవితంలో పార్లమెంట్ లో ఐదోసారి బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైన అరుణ్ జైట్లీ, 70 సంవత్సరాల సంప్రదాయానికి స్వస్తి పలికారు. ఇప్పటివరకూ బడ్జెట్ ప్రసంగాలు ఆంగ్లంలోనే సాగగా, జైట్లీ కొంత ఆంగ్లం, కొంత హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మధ్యమధ్యలో ఆయన హిందీలోనూ మాట్లాడుతున్నారు. నాలుగేళ్ల క్రితం తమ ప్రభుత్వం పేదరికాన్ని తొలగిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చామని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో దేశం విధానపరమైన నిర్ణయాలు, సంస్కరణల అమలులో వెనుకబడి ఉందని అన్నారు. మోదీ నాయకత్వంలో ఎన్నో కీలక సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చామని తెలిపారు. విదేశీ పెట్టుబడులు పెరిగాయని, పారదర్శక విధానంలో సహజ వనరులను కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల విభజన లేకుండా బడ్జెట్ ఉంటుందని ముందే చెప్పిన ఆయన, ఈ బడ్జెట్ పై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయన్న సంగతి తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. అభివృద్ధి ఫలాలను అందరికీ పంచడంతో పాటు, వృద్ధి రేటును పెంచేందుకు తీసుకున్న నిర్ణయాలను బడ్జెట్ ప్రతిపాదనల్లో పొందుపరిచామని తెలిపారు. జీఎస్టీ అమలు కారణంగా వృద్ధి



రేటు తగ్గడం తాత్కాలికమేనని, సమీప భవిష్యత్తులో వృద్ధి రేటు గణనీయంగా పెరుగుతుందన్న నమ్మకం తనకుందని జైట్లీ పేర్కొన్నారు. 2017లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకుందని, ఆర్థిక సమస్యలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. సరాసరిన 7.5 శాతం వృద్ధిని సాధించామని, ప్రస్తుతం ఇండియా ప్రపంచంలోనే 7వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని గుర్తు చేశారు. లంచగొండితనం, అవినీతి, నల్లధనాన్ని నిరోధించేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కృత నిశ్చయంతో అడుగులు వేస్తోందని తెలిపారు. జైట్లీ ప్రసంగానికి ముందు సభ మహారాష్ట్ర ఎంపీ చింతామణి మృతికి పార్లమెంట్ సంతాపం తెలువుతూ రెండు నిమిషాలు మౌనం పాటించింది.

సమ్మక్క రాకతో భక్తులతో పులకరించిన పూరేడు గుట్ట జాతర

చిట్యాల, మేజర్‌న్యూస్: గిరిజన, ఆదివాసి సంస్కృతీ, సంప్రా దాయ రీతిలో అత్యంత భక్తి శ్రద్దలతో సమ్మక్కను గురువారం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి గద్దెపైకి ప్రతిష్టిం చడంతో భక్తుల, శివసత్తుల సందడితో పూరేడు గుట్ట జాతర పులకరిం చింది. జయశంకర్ జిల్లా చిట్యాల మండలం చైన్ పాక శివారు వెంచరామి- కాల్వ పల్లి శివారులో జరుగుతున్న సమ్మక్క- సారలమ్మ జాతర భక్తులతో కిటకిటలాడుతుంది. బుదవారం సారలమ్మను పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడెడు శివారు నుంచి పూజారులు గద్దెపై ప్రతిష్టించగా, గురువారం పూరేడు గుట్ట నుంచి సమ్మక్కను తీసుక రావడానికి పూజరులు పోలం నర్సయ్య, కొత్తపల్లి సాంబయ్య, కూన గట్టుమల్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుల నడుమ గద్దెపైకి సమ్మక్కను ప్రతిష్టిం చారు.నలుమూలల నుంచి వచ్చిన భక్తులు తమ కొంగు బంగార మైన తల్లును దర్శించి టెంకా యలు ఎత్తు బెల్లలను సమర్పించి మొక్కులను చెల్లించారు పెద్ద పల్లి, కరీం నగర్, జయశంకర్ జిల్లా, తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఎడ్ల బండ్లు వాహనాలలో తరలి వచ్చి పిల్లల నుంచి పెద్దల వరకు వచ్చి మానేరు వాగులో స్నానాలు చేసి తమ ఇష్టదైవాలను సందర్శించారు. అనంతరం శనివారం దేవత లను వన˜ప్రవే శం చేయనున్నట్లు సర్పంచ్ ఉయ్యాల సదయ్య, జాతర నిర్వహణ కమిటి నాయకులు గుర్రం శ్రీనివాస్, అజ్మీర నందా నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిమగల తల్లుల దీవనలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతో షాలతో, పంటలు సమృద్దిగా పండి చల్లగా చూడాలని వేడు కున్నట్లు వారు పేర్కొన్నారు.వారి వేంట నాయకులు పులి తిరు పతిరెడ్డి, ఓరం సమ్మయ్య, గొర్రె సాగర్, ఎర్రబెల్లి రామేశ్వర్ రావు, ఎంపిటీసీలు పప్పుల శంకర్, కూర మహి పాల్‌రెడ్డి, నాయకులు దామెర రాజు, అజ్మీర కళ్యాణ్‌సింగ్, సందగళ్ల సంపత్, ఎండి యూసుఫ్, కచ్చు మల్లేష్, రాజేశ్వరి, గొస్కుల అశోక్,సంతోష్, కొత్తపల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.

కేంద్రంపై తెలుగు ప్రజల ఆగ్రహం

● హెూదా లేదు..జోనూ ఇవ్వరు ● విభజన హామీలకూ దిక్కులేదు ● పట్టాలెక్కని ప్రాజెక్టులు ● కేంద్ర బడ్జెట్‌పై నెరవేరని కలలు ● విశాఖకు రాని రైల్వే జోన్ ● తిరుపతి, బెజవాడ వరల్డ్ క్లాస్ అంతేనా ● ప్రతిపాదనలన్నీ విన్నపాలకే పరిమితం ● దశాబ్దాలుగా పూర్తికాని ప్రాజెక్టులు ● అరుణ్ జైట్లీ బడ్జెట్‌పై గరంగరం



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ఏపీకి మళ్లీ మొండి చెయ్యి చూపించారు. నవ్యాంధ్ర ప్రజలు నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్న విశాఖ రైల్వే జోన్ గురించి జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించకపోవడంపై టీడీపీ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విశాఖకు రైల్వే జోన్ కేటాయిస్తామని గతంలో కేంద్రం ఇచ్చిన హామీ ఏమైందంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా తెలుగు రాష్ట్రాల పేర్లు వినిపించకపోవడంపై తెలుగు ప్రజలు సోషల్ మీడియాలో కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే విషయంలో తెలుగు రాష్ట్రాల పేర్లు ప్రస్తావించని అరుణ్ జైట్లీ బెంగళూరు మెట్రోకు 17వేల కోట్లు, ముంబై సబర్బన్ రైల్వేకు 17వేల కోట్లు కేటాయించడం గమనార్హం. అన్ని రైళ్లలోనూ, రైల్వే స్టేషన్లలోనూ ఉచిత వైఫై సేవలు అందిస్తామని బడ్జెట్ ప్రసంగంలో జైట్లీ చెప్పడం విశేషం. నిధుల కేటాయింపులో పక్షపాతంతోపాటు ప్రాజెక్టుల్లో అలవిమాలిన జాప్యం జరుగుతోంది. విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక జోన్ విషయంలోనూ మౌనం వహిస్తుండడంతో వెరసి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టులు ప్రతి యేటా విన్నపాలకే పరిమితమవుతున్నాయి. పాతికేళ్ల క్రితం ప్రకటించిన ప్రాజెక్టులు సైతం ఇప్పటికీ పట్టాలు ఎక్కడంలేదు. ఏటా జనవరిలో ఎంపీలతో రైల్వే అధికారులు సమావేశాలు పెట్టడం, వారి వినతులు స్వీకరించి కేంద్రానికి ప్రతిపాదించడం మినహా నిధుల కేటాయింపు కానీ, భూ సేకరణ కానీ ఎంతకూ జరగడంలేదు. ఉత్తరాది ఎంపీలు రైల్వే మంత్రులైతే ఆంధ్రప్రదేశ్‌కు ఏ మాత్రం కేటాయింపులు చేయబోరనే భావన తెలుగు ప్రజల్లో ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపీ(రాజ్యసభ)గా ఎన్నికైన సురేశ్‌ప్రభు సైతం రైల్వే మంత్రిగా ఉన్నంత కాలం, రాష్ట్రానికి ఏ మాత్రం న్యాయం చేయలేక పోయారు. దీంతో రైల్వే బడ్జెట్ అంటేనే ఆంధ్రులు అసహనానికి గురవుతున్నారు. కొత్త ప్రాజెక్టులు కాదు కదా, ప్రకటించిన వాటికైనా బడ్జెట్ కేటాయిస్తారన్న ఆశ కూడా కలగడంలేదు. రాష్ట్రంలో దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పరిశీలిస్తే రాష్ట్ర విభజన జరిగి దాదాపు నాలుగేళ్లు కావస్తోంది. మొదటి ఏడాది ఏపీ ప్రభుత్వం అమరావతి నుంచి రాయలసీమకు ఫాస్ట్‌లైన్ కోసం విన్నవించింది. ఇప్పటి వరకూ సర్వే మాత్రమే పూర్తయింది తప్ప పట్టాలు వేసేందుకు నిధులు విడుదల కాలేదు. రాజధాని ప్రాంతానికి అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి చేరుకోవాలంటే 9 నుంచి 12 గంటల సమయం పడుతోంది. అదే హైదరాబాద్‌కు చేరాలంటే అనంతపురం నుంచి ఐదు గంటలు, కర్నూలు నుంచి మూడు గంటలే పట్టేది. సిమెంటు, మైనింగ్ ఎగుమతి చేస్తోన్న రాయలసీమలోని పరిశ్రమలు, ప్రయాణికులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తోన్న నడికుడి-శ్రీకాళహస్తి లైన్ ఎప్పుడో పూర్తి కావాల్సింది. ఇప్పటికీ నడుస్తూనే ఉంది తప్ప ప్రారంభానికి నోచుకోవడంలేదు. కడప-బెంగళూరు లైను మన్మోహన్‌సింగ్ ప్రధాని అయిన కొత్తలో వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. పదేళ్ల పాలన పూర్తి చేసుకుని ఆయన మాజీ కాగా నరేంద్రమోడీ దాదాపు నాలుగేళ్ల పాలన పూర్తి కావస్తున్నా అతీగతి లేకపోవడం గమనార్హం. తిరుపతి రైల్వే స్టేషన్‌ను వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దుతామని ఎన్‌డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీ అలాగే ఉంది. విజయవాడ రైల్వే స్టేషన్, రాష్ట్రంలో పెద్దదైన విశాఖపట్నం రైల్వే స్టేషన్‌నుకూడా వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దాలని సీఎం ప్రత్యేకంగా విన్నవించినా ఫలితంలేదు.

నెరవేరని ప్రత్యేక జోన్ కల: విశాఖపట్నం రైల్వే స్టేషన్ స్వచ్ఛ అవార్డు తీసుకుంది. అక్కడ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కే హరిబాబు ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. రైల్వే జోన్ సాధించి తీరుతానని ఎన్నికల ప్రచారంలో ఆయన హామీ ఇచ్చారు. నాలుగేళ్లయినా జోన్ కాదుకదా, కనీసం ఒడిసా నుంచి విశాఖకు విముక్తినీ కల్పించడంలేదు. విభజన చట్టంలో రైల్వేజోన్ ప్రధానమైన అంశం. రాష్ట్ర ఎంపీలు మొదలుకుని సీఎం వరకూ ఎన్నిసార్లు అడిగినా కేంద్రం కనీసం స్పందించడంలేదు. ఆఖరికి విశాఖపట్నం, అమరావతి ప్రాంతంలో ఎంఎంటీఎస్ లైను కోసం అడిగినా హామీ లభించడంలేదు.

మొదటి పేజీ తరువాయి

ఉత్సాహంగా టిటిడి ఉద్యోగుల క్రీడలు




తిరుమల, సూర్య ప్రతినిధి : టిటిడి ఉద్యోగుల క్రీడలు తిరుప తిలో ఉత్సాహంగా ప్రారంభ మయ్యాయి. మొదటిరోజు గురు వారం టిటిడి పరిపాలనా భవనం లోని పరేడ్ మైదానంలో బాల్ బ్యాడ్మింటన్, చెస్, డాడ్జిబాల్ పోటీ లు నిర్వహించారు. 40 ఏళ్లలోపు మహిళల బాల్ బ్యాడ్మింటన్‌లో జి. రజని జట్టు విజయం సాధించగా, ఎన్. జ్ఞానశశి జట్టు రన్నరప్‌గా నిలిచింది. 50 ఏళ్లు పైబడిన మహిళల చెస్ పోటీల్లో ఆర్ఎంవో డాక్టర్ జి.పద్మావతి గెలుపొందగా, సూపరింటెండెంట్ సి.కనకవల్లి రన్నరప్‌గా నిలిచారు. 41 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు మహిళల డాడ్జిబాల్ పోటీల్లో సూపరింటెండెంట్ వడ్లమూడి నిర్మల విజేతగా నిలవగా, సానంరెడ్డి కల్పన రన్నరప్‌గా నిలిచారు. 40 ఏళ్ల లోపు పురుషుల వాలీబాల్ పోటీల్లో యు.ధనంజయరావు జట్టు, ఆర్. బాలాజిసింగ్ జట్టు ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

ఫిబ్రవరిలో శ్రీవారి ఆలయంలో విశేష ఉత్సవాలు

ఫిబ్రవరి నెలలో జరిగే విశేష ఉత్సవాలను టిటిడి ప్రకటించింది. ఈ నెల 2న తిరుమొళిశైయాళ్వార్ వర్ష తిరునక్షత్రం. 5న కూరత్తాళ్వార్ వర్ష తిరునక్షత్రం. 11, 26న సర్వ ఏకాదశి. 12న కుంభసంక్రమణం. 24న తిరుక్కచ్చినంబి శాత్తుమొర. 25న శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభం. 26న కులశేఖరాళ్వార్ వర్ష తిరునక్షత్రం జరుగనున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించింది.

ప్రజా సంకల్పయాత్ర 77వ రోజు సాగిందిలా



నెల్లూరు, మేజర్‌న్యూస్ : వైసీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. గురువారం ఉదయం సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు శివారు నుంచి వైఎస్ జగన్ 77వరోజు ప్రజాసంకల్పయాత్రను ప్రారంభించారు. అక్కడ నుంచి తోడేరు క్రాస్ రోడ్డు మీదుగా ఉప్పుటూరు క్రాస్ రోడ్డు చేరుకున్నారు. అనంతరం అక్కడ నుంచి చాటగట్ల చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆతర్వాత మరుపూరు వద్ద ప్రజాసంకల్పయాత్ర ముగిసింది. పాదయాత్రలో భాగంగా ఇప్పటిదాకా వైఎస్ జగన్ 1034.3 కిలోమీటర్లు నడిచిన విషయం తెలిసిందే.

పల్లెబాటన పద్దు



అమల్లోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ కావడం, మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన చివరి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో దీనిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎప్పుడూ ఆంగ్లంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ఆర్థిక మంత్రి తొలిసారి హిందీలో బడ్జెట్ విషయాలను ప్రసంగించారు. వస్తు, సేవల పన్ను అమల్లోకి వచ్చాక ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ఇది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఎక్కువ మొత్తం వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయించారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వానికి ఇదే చివరి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో దీనిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. జైట్లీ ప్రవేశపెడుతున్న ఐదో బడ్జెట్ ఇది. పాలసీలోపాల ఇబ్బంది పడుతున్న భారత్‌ను మోడీ ప్రభుత్వం సంస్కరణలతో గాడినపెట్టిందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. ఈ క్రమంలో పలు ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన వివరించారు. దీంతో ఎఫ్‌డీఐల నిబంధనల సరళీకరణ, సహజవనరుల కేటాయింపులో పారదర్శికత పాటించామని తెలిపారు. జీఎస్టీ పరోక్ష పన్నుల వ్యవస్థను మరింత సులభం చేసిందన్నారు. దీంతోపాటు నోట్ల రద్దు వంటి చర్యలు భారత్ ఆర్థిక వ్యవస్థను మధ్య, దీర్ఘకాలంలో మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ప్రస్తుతం భారత్ ఏడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందని, త్వరలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని చెప్పారు. కోనుగోలు శక్తి ఆధారంగా భారత్ ఇప్పటికే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందిన్నారు. ఈ ఆర్థిక ద్వితీయార్థంలో జీడీపీ వృద్ధి 6.3శాతంగా నమోదైంది. ఇది 7.2 నుంచి 7.5శాతం వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నామన్నారు. ఈ ఏడాది కొత్తగా 8 కోట్ల మంది పేద మహిళలకు ఉచితంగా ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లను అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొందని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. ఉజ్వల పథకం కింద 8 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందించనున్నట్టు జైట్లీ ప్రకటించారు. మహిళల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాలు ఇచ్చేందుకు గాను కొత్తగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఎన్నికలను పురస్కరించుకొని మహిళలను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ఈ మేరకు వ్యవహరించి ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత బడ్జెట్లలోనూ జైట్లీ ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లను పెద్ద ఎత్తున పేద మహిళలకు అందుబాటులోకి తెస్తామని ప్రకటిస్తూ వచ్చారు. అయితే మహిళల వంటింటి బడ్జెట్ పెరుగుతున్న క్రమంలో గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణను మాత్రం జైట్లీ ప్రస్తావించకపోవడం గమనార్హం. దిగువ తరగతి ప్రజలకు ఈ ఏడాది ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 50 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ ప్రకటించారు. కొత్తగా 2 కోట్ల మరుగు దొడ్లు నిర్మించి ఇస్తామని జైట్లీ ప్రకటించారు. ఇదిలా వుండగా ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల ఊసు అసలే లేదు. అటు విశాఖకు ఇస్తామన్న రైల్వే జోన్ ప్రస్తావన కూడా మచ్చుకైనా వినిపించలేదు. గుజరాత్, మహారాష్ట్ర లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. వడోదరలో రైల్వే యూనివర్సిటీ ఏర్పాటును ఖరారు చేశారు. ముంబై సబర్బన్ విస్తరణకు, బెంగళూరు మెట్రోకి నిధులు కేటా యించారు. ఏపీకి రావాల్సిన విభజన హక్కులు, హామీలు, మెగా ప్రాజెక్టుల గురించి విస్మరించిన కేంద్రం కంటితుడుపుగా కొన్ని కేటాయింపులు చేసింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియంకు రూ.32 కోట్లు, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు రూ.19.62 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.108 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

నూతన ఇండియాను ఆవిష్కరిస్తుంది: సురేష్ ప్రభు

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో రైతులు, వృద్ధులు, వ్యాపారవేత్తలు, పేదల సంస్కరణల గురించి ప్రస్తావించారు. అందుకే ఇది అర్థవంతమైన బడ్జెట్ అని కేంద్ర మంత్రి సురేష్ ప్రభు కొనియాడారు. ఈ బడ్జెట్ కచ్చితంగా నూతన ఇండియాను ఆవిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్య, ఆరోగ్యానికి కేటాయింపులు భేష్: నితీష్

విద్య, ఆరోగ్యం, వ్యవసాయం విషయంలో మోడీ ప్రభుత్వం చెప్పుకోదగిన కేటాయింపులు చేసిందని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కొనియాడారు. ముఖ్యంగా జాతీయ ఆరోగ్య భద్రతా పథకం భేష్ అని నితీష్ అన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో 10 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని నితీష్ అభిప్రాయపడ్డారు.

విద్య, వైద్యరంగాలకు పెద్దపీట : స్మృతి ఇరానీ

బడ్జెట్‌లో వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి, విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేశారని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే బడ్జెట్ ఇదని ఆమె పేర్కొన్నారు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద మరొక 3 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.

మాటలకే పరిమితమైన బీజేపీ: మనీశ్ తివారీ

రైతులకు అది చేస్తాం : ఇది చేస్తాం అంటూ కేవలం మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ తివారీ విమర్శించారు. రైతులు, ఇతర ఉపాంత వర్గాలకు కేవలం మాటలతోనే ఉపశమనం కలిగించారు. ఇలాంటి సమయంలో అలాంటి బడ్జెట్ సరిపోదు. చాలా తక్కువే చేశారు అని మనీశ్ తివారీ వ్యాఖ్యానించారు.

ఇది సంతులిత బడ్జెట్ : పియుష్ గోయల్

కేంద్ర రైల్వే మంత్రి పియుష్ గోయల్ బడ్జెట్‌పై మీడియాతో మాట్లాడుతూ ఇది సంతులిత బడ్జెట్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి సరి సమానంగా ఫలాలు అందేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ముఖ్యంగా రైతుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు, పేదల కోసం ప్రవేశ పెట్టిన హెల్త్ స్కీమ్ లాంటివి గొప్ప నిర్ణయాలన్నారు. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి ఈ సందర్భంగా పియుష్ గోయల్ అభినందనలు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

పులకించిన భక్త జనం




1.15 గంటలకు మేడారం చేరుకొని, 1.25 గంటలకు గద్దెల ప్రాంగణానికి వస్తారు. ఇరువై నిమిషాలపాటు అక్కడే ఉండి, తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అదేరోజు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి ఓరం కూడా మేడారం వస్తారు. ఉపరాష్ట్రపతి, గవర్నర్, సీఎం, కేంద్రమంత్రి రాక నేపథ్యంలో గద్దెల ప్రాంగణం సమీపంలో తాత్కాలిక హెలిప్యాడ్‌లు నిర్మించారు. ప్రముఖులు మేడారంను సందర్శించిన డీజీపీ మహేందర్‌రెడ్డి హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఉపరాష్ట్రపతి, గవర్నర్, సీఎం, కేంద్రమంత్రి పర్యటన ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్షించారు.

ఉపరాష్ట్రపతికి మేడారం ప్రత్యేక బహుమతి : మేడారం మహాజాతర ఈసారి మరింత విశిష్టతను సంతరించుకోబోతున్నది. తొలిసారి ఉపరాష్ట్రపతి జాతరకు వస్తుండటం విశేషం. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఘన స్వాగతం పలుకడంతోపాటు అపురూపమైన కానుకను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మేడారం జాతర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా హైదరాబాద్‌లో రూపొందించిన కానుకలను ఉప రాష్ట్రపతికి అందజేయనున్నారు. సమ్మక్క- సారలమ్మలకు ప్రతిరూపమైన కుంకుమ భరిణె, మేడారం జాతర గద్దెలు అచ్చు వేసిన జ్ఞాపికను రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నది. జాతరకు ఈసారి కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్యులు రానున్న నేపథ్యంలో వారందరికీ ఈ ప్రత్యేక కానుకలను అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు హైదారాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో 50కి పైగా ప్రత్యేక కానుకలను మేడారానికి తెప్పించారు.

ప్రత్యేక అలంకరణ..: మేడారం జాతరలో ఆదివాసీ, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలన్నీ ఎరుపు రంగులోనే కనిపిస్తుంటాయి. వారు ఉపయోగించే సారెతోపాటు వారి వస్త్రాలంకరణ తదితరాలన్నీ ఎరుపుతోనే మొదలవుతాయి. వారి విశిష్టతలకు ప్రాధాన్యం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఎరుపు రంగులో ఆకట్టుకునేలా కానుకల బాక్సును రూపొందించింది.

మేడారంలో మంత్రుల మకాం : సమ్మక్క సారక్క మహాజాతర ప్రారంభం కావడంతో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం మేడారం చేరుకున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో ఇక్కడే మకాం వేశారు. మూడురోజుల పర్యటన కోసం మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి మేడారం వచ్చారు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి.. జాతర ప్రత్యేకాధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ కర్ణన్, ఎస్పీ భాస్కరన్‌తో కలిసి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, వైద్యసేవల గురించి భక్తులనే నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాఖలవారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారిలో అదనపు బలగా లను నియమిం చామని.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసు ్తన్నారని మంత్రులు వివరించారు. తాము శుక్రవారం వరకు మేడారంలోనే ఉంటామని ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

తెలుగు ప్రజలకు మొండి చేయి




భగీరథ, మిషన్ కాకతీయకు నిధుల కేటాయింపుపైనా చాలా కాలంగా తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్నికోరుతూ వస్తున్నా బడ్జెట్‌లో ఆ దిశగా ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో తెలంగాణ ప్రజలకు నిరాశ ఎదురైంది.

తాజా బడ్జెట్‌లో ఏపీలో కేంద్రీయ విశ్వవిద్యాలయానికి 10 కోట్లు, గిరిజన విశ్వవిద్యాలయానికి 10 కోట్లు, ఎన్ ఐటీకి 54 కోట్లు, ఐఐటీకి 50 కోట్లు, ట్రిపుల్ ఐటీకి 30 కోట్లు, ఐఐఎమ్ కు 42 కోట్లు, ఐఐఎస్ సీఆర్ కు 49 కోట్లు, విశాఖ ఎయిర్‌పోర్టు 108 కోట్లు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి 32 కోట్లు, డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌కు 19.62 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. తెలంగాణకు హైదరాబాద్‌లో ఐఐటీకి 75 కోట్లు, తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి 10 కోట్లు మాత్రమే కేటాయించారు. కేంద్రబడ్జెట్‌లో నూతన రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణానికి నిధులు, ద్రవ్యలోటు భర్తీకి సాయం, పారిశ్రామిక ప్రోత్సహకాలు, రైల్వేజోన్ గురించి బడ్జెట్‌లో ఊసన్నదే లేకపోవడంతో ప్రతిపక్షాలతోపాటు, అధికారపార్టీ నేతలు సైతం కేంద్ర బడ్జెట్ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు విభజన హామీల అమలుకు బడ్జెట్‌లో ఈసారైన నిధులు కేటాయిస్తారని ఆశించారు. ఏపీ ప్రజల జీవనాడిగా పేర్కొంటున్న పోలవరం ప్రాజెక్టు, తెలంగాణ ప్రజల స్వప్నమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం పట్ల రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. తెలంగాణలో బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎయిమ్స్ హామీల అమలుకుచర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ కోరిన పెద్దగా పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించ లేదు. అలాగే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్నికోరుతూ వస్తున్నా బడ్జెట్‌లో ఈ రెండుపథకాల ఊసే లేకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర వివక్షత స్పష్టమవుతోందని అధికారపార్టీ నేతలు మండిపడుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు చివరి పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో విభజన సమస్యలకు పరిష్కారం దిశగా ఈసారైన కేంద్రం చొరవ చూపుతుందన్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అంచనాలు గల్లంతయ్యాయి.

ఉప ఎన్నికల్లో బీజేపీకి పరాభవం



మండలగఢ్ అసెంబ్లీ సీటును మాత్రం దక్కించుకుంది. బీజేపీకి మింగుడు పడని ఇటువంటి ఫలితాలు రావడం వెనుక చాలా కారణాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ హవా రాష్ట్రంలోని 25 పార్లమెంటు స్థానాలనూ బీజేపీ వశం చేసింది. ఇక ప్రస్తుత ఉప ఎన్నికలను రాష్ట్రంలోని కాంగ్రెస్ యువ నేత సచిన్ పైలట్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. విస్తృతంగా ప్రచారం చేస్తూ, వసుంధరా రాజే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారం నిర్వహించారు. ఇటీవలి 'పద్మావత్' చిత్రం విషయంలో ప్రభుత్వం రాజ్‌పుత్‌లకు అనుకూలంగా వ్యవహరించలేదన్న ఆగ్రహం ఆ వర్గం ఓటర్లను కాంగ్రెస్ వైపు తిప్పిందని అంచనా వేస్తున్నారు. అల్వార్‌లోని దాదాపు 3 లక్షల ముస్లిం ఓట్లను కాంగ్రెస్ కాపాడుకుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ప్రాంతంలో 55 సంవత్సరాల పెహ్లూ ఖాన్‌ను గోవులను తరలిస్తున్నాడని ఆరోపిస్తూ, దారుణంగా కొట్టి చంపడం ముస్లిం వర్గాల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైందని, బీజేపీ ఓటమికి అది కూడా కారణమని అంటున్నారు. ఇక రాజస్థాన్‌కు కూడా అసెంబ్లీ ఎన్నికలు కొన్ని నెలల్లో జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతున్నట్లు స్పష్టం కావడం బీజేపీని కలవరపెట్టే అంశమని నిపుణులు వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఈ మూడు స్థానాలూ బీజేపీవే. సిట్టింగ్ ఎంపీలు మరణించడంతో ఉప ఎన్నికలు అనివార్యం కాగా, అల్వార్‌లో కాంగ్రెస్ పార్టీ కరణ్ సింగ్ యాదవ్‌ను, బీజేపీ ప్రస్తుత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జస్వంత్ సింగ్ యాదవ్‌ను బరిలోకి దింపాయి. అజ్మీర్‌లో కాంగ్రెస్ రఘు శర్మను పోటీకి పెట్టగా, బీజేపీ, కేంద్ర మంత్రి సన్వర్ లాల్ జాట్ కుమారుడు రామ్ స్వరూప్ లాంబాను నిలిపింది. మండలగఢ్ నుంచి కాంగ్రెస్ వివేక్ ధక్కడ్‌ను పోటీకి దింపగా, బీజేపీ శక్తి సింగ్ హుడాను నిలిపింది. కాగా, బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ఉలుబెరియా పార్లమెంటరీ, నౌపారా అసెంబ్లీ సీట్లలో విజయం సాధించింది.



బడ్జెట్ తీరుకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలు

విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎపీ విభజన హామీల అమలుకు నిధులు కేటాయించ లేదనీ, ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నేడు, రేపు (ఫిబ్రవరి 1, 2 తేదీలు) రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, దిష్టిబొమ్మ దగ్ధం వంటి కార్యక్రమాలు చేపట్టా ల్సిందిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనాన్ని ఊరించే రీతిలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మోసపూరిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్ పన్ను విధించినట్టు చూపించి కార్పొరేట్ శక్తులకే ఈ బడ్జెట్‌లో కొమ్ముకాశారని, రూ.250 కోట్ల టర్నోవరు కంపెనీలకు 25 శాతం పన్ను రాయితీ ఇచ్చారని రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. . మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం 4వ దఫా బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం బడ్జెట్‌లో ఎపీకి జరిగిన అన్యాయంపై ఈ నెల 1, 2 తేదీలలో సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రామకృష్ణ పిలుపునిచ్చారు.

తలనీలాల విక్రయం ద్వారా టిటిడి ఆదాయం రూ.25.33 కోట్లు

తిరుమల, సూర్య ప్రతినిధి : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన తలనీలాల ఈ-వేలంలో టిటిడి రూ.25.33 కోట్ల ఆదాయాన్ని గడించింది. టిటిడి తిరుమల జెఇఓ కె.ఎస్.శ్రీనివాసరాజు పర్యవేక్షణలో తలనీలాల ఈ వేలం జరిగింది. తల నీలాలలో మొదటి రకం(31 ఇంచుల పైన), రెండో రకం(16 నుండి 30 ఇంచులు), మూడో రకం(10 నుండి 15 ఇంచులు), నాలుగో రకం(5 నుండి 9 ఇంచులు), ఐదో రకం(5 ఇంచుల కన్నా తక్కువ), తెల్లవెంట్రుకల రకాలను టిటిడి ఈ-వేలంలో పెట్టింది. కిలో రూ.22,494.00గా ఉన్న మొదటి రకం తలనీలాలను మొత్తం 9,600 కిలోలను వేలానికి ఉంచగా 300 కిలోలు అమ్ముడుపోయాయి.

బడ్జెట్ ముఖ్యాంశాలు

- విద్యా వ్యవస్థలో ప్రమాణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.



- నాణ్యమైన విద్యా బోధన కోసం మరింత కృషి.
- ఇంటిగ్రేటెడ్ బీఈడిని తీసుకుని వస్తున్నాం.
- ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్‌బోర్డ్ విధానాన్ని డిజిటల్‌గా మారుస్తాం.
- గిరిజన ప్రాంతాల కోసం ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు.
- విద్యాభివృద్ధికి జిల్లాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు.
- వడోదరలో రైల్వే విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 14.34 లక్షల కోట్లు.
- ప్రజలందరి ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భవ.
- ఆరోగ్య రక్షణకు జాతీయ ఆరోగ్య విధానం.
- లక్షల మేరకు వైద్యం ఉచితం.



- 50 కోట్ల మంది జనాభాకు ఈ పథకం ద్వారా లబ్ధి.
- ప్రతి మూడు పార్లమెంటు నియోజకవర్గాలకూ ఒక వైద్య కళాశాల, ఆసుపత్రి.
- ప్రతి ఒక్కరికీ రూ. 330 ప్రీమియంతో రూ. 5 లక్షల బీమా.
- ప్రతి పౌరునికీ సమీపంలోనే వెల్‌నెస్ సెంటర్.
- వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు కోసం రూ. 1,200 కోట్లు.
- 2018-19 వ్యవసాయ రుణాలకు రూ. 11 లక్షల కోట్లు.
- నమామి గంగ ద్వారా గంగా ప్రక్షాళన.
- గంగా నది ప్రక్షాళనకు 187 ప్రాజెక్టుల ద్వారా పనులు.
- ఎస్సీల సంక్షేమం కోసం రూ. 56 వేల కోట్లు.
- ఎస్టీల సంక్షేమం కోసం రూ. 39 వేల కోట్లు.
- ఎంఎస్ఎంఇలకు ఆన్‌లైన్ ద్వారా రుణాల మంజూరు.
- 2018-19లో రూ. 3 వేల కోట్ల ముద్రా రుణాలు.
- ముద్రా రుణాలు పొందిన వారిలో 76 శాతం మహిళలు.
- ఫిన్‌టెక్ కంపెనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు
- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎన్పీఏలకు సంబంధించి ప్రత్యేక విధానం.



- జీవన ప్రమాణాల మెరుగుదలకు పైలట్ ప్రాజెక్టు కింద 115 జిల్లాల ఎంపిక.
- 306 కౌశల్ యోజన కేంద్రాల ఏర్పాటు.
- వస్త్ర పరిశ్రమ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు.
- చేనేత, జౌళి రంగాలకు రూ. 7,500 కోట్లు.
- మౌలిక సదుపాయాల రంగానికి రూ. 9.4 లక్షల కోట్లు.
- ఆందోళన కలిగిస్తున్న క్షయ రోగుల సంఖ్య.
- క్షయ వ్యాధిగ్రస్థుల కోసం రూ. 600 కోట్లతో పోషకాహార పథకం.
- కొత్త ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ఇపిఎఫ్ వాటా పెంపు.
- కేంద్ర ఇపిఎఫ్ వాటా 8.33 నుంచి 12 శాతానికి హెచ్చింపు.



ప్రజాప్రతినిధులు ఐక్యంగా ఉండాలి

- పదవులు, వ్యక్తులు కాదు.. పల్లెలు శాశ్వతం
- పల్లెల పరిశుభ్రతతో ఉంటేనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- మౌళిక వసతులు కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం
- ప్రతి పల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలి
- రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



కరీంనగర్, సూర్య ప్రతినిధి : గ్రామాలలో భవనాలు నిర్మించినంత మాత్రాన సమగ్రాభివృద్ధి చెందినట్లు కాదని.. యువత, గ్రామ ప్రజల క్రీయాశీలక, భాగస్వామ్యంలో ఇళ్లు మాదిరే పల్లెలను పరిశుభ్రం తీర్చిదిద్దితే ఏ సమగ్రాభివృద్ధి చెందుతుందని, గ్రామాల అభివృద్ధి చెందా లంటే ప్రజా ప్రతి నిధులు ఐక్యంగా ఉండాలని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆ దిశగా ప్రజలందరు సమైక్యం ముందుకు సాగి ప్రతి పల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుకోవాలని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు పిలుపునిచ్చారు. గురువారం రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో రూ.1.61 కోట్ల నిధులతో చేపడుతున్న పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. తొలుత రూ.కోటి 30లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నా 33కెవి ఉప విద్యుత్ కేంద్రంకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం సమారు రూ.9 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పెద్ద చెరువు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. దసరా లోగా చెరువు అభివృద్ధి పనులను పూర్తి చేయడంతోపాటు చెరువు కట్టక్రింద 9 ఎకరాలలో పార్కు, వైకుంట ధామాల నిర్మాణం చేపట్టి పనులను పూర్తి చేయాలన్నారు. ఆ వెంటనే పెద్దమ్మ దేవాలయంను సందర్శించారు. అనంతరం పెద్దమ్మ దేవాయలం సమీపంలో జరుగుతున్న ముదిరాజ్ కమ్యునిటి భవనం నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. భవనం పూర్తి ఇంకా ఏమైనా ఎక్కువ నిధులు అవసరమైతే ఇస్తానని తెలిపారు. అనంతరం రూ. ఏడు లక్షల వ్యయంతో నిర్మించిన హనుమాన్ రెడ్డి సంఘ భవనంను ప్రారంభించారు. తదనంతరం ముస్తాబాద్‌లో జిప్లస్ 2 విధానంలో నిర్మిస్తున్న 160 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. జూన్ కల్లా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చివరగా మండల ప్రజా పరిషత్‌ల నిధులు రూ. 60 లక్షలతో నిర్మించిన కొత్త మోడల్ పంచాయితి కార్యాలయ భవనంను ప్రారంభించారు. అదేవిధంగా ప్రాక్స్ భశనంను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయితి భవనం ఆవరణలో మంత్రి కెటిఆర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముస్తాబాద్ గ్రామంలో మోడల్ గ్రామ పంచాయితి భవనంను నిర్మించుకుని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. తంగళపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీర్‌పేటలకు మోడల్ భవనాలను మంజురు చేసిన ప్పటికి ముస్తాబాద్ లోనే జిపి పూర్తయిందన్నారు. ఇందుకు సర్పంచ్ వార్డు సభ్యులకు మంత్రి అభినందనుల తెలిపారు. మరుగుదొడ్ల డ్రైయిన్‌లు, భశనాలు,రోడ్లు నిర్మించు కొన్నంత మాత్రాన పల్లెలు అభివృద్ధి చెందలేవన్నారు. గాంధి కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారాం కావాలంటే ప్రజలందరు గ్రామ పరిశుభ్రతల నడుం బిగించా లన్నారు. యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 10వేల జిపిలు ఉండగా మరో 4వేల వరకు ప్రభుత్వ కొత్తగా ఏర్పాటు చేయనుదన్నారు. మొత్తం 14వేల జిపిలు అనుకుంటే వాటిలో ఆదర్శ గ్రామాలు పని అనే చర్యకు వచ్చినప్పుడు కేవలం వేళ్లమీద లెక్కపెట్టె విధంగా ఆదర్శ గ్రామాలు కనిపిస్తా యన్నారు. గంగాదేవిపల్లి, అంకాపూర్, ఇబ్రహింపట్నం, చిప్పలపల్లి వంటి గ్రామాలు కొన్ని



అన్నారు. ప్రతి పల్లెను ఆదర్శగ్రామాంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ప్రజల స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.

గ్రామ వ్యవస్థను బలోపేతం చేసి, జిపి సర్పంచ్‌ల భవనం పెంచేలా కొత్త పంచాయితి రాజ్‌చట్టంనుతేనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ చట్టం ద్వారా నిధులను పెంచి బాధ్యతలు విధులు ఇస్తామన్నారు. సర్పంచ్ పని చేయకపోతే తొలగించే అధికారంను కూడా చేయనున్నారు.

పదవులు, వ్యక్తులు శాశ్వతం కాదని గ్రామాలు, పల్లెలు శాశ్వతం అని మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వ ముందుకు సాగుతుందన్నారు. చివరగా మంత్రి ముస్తాబాద్ జిపికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి కేటాయించిన నిధులు, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మేన్ కొండురి రవిందర్, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, సెస్ డైరెక్టర్ దొర్నాల లక్ష్మారెడ్డి, ఎంపిపి శ్రీనివాస్, జడ్పిటిసి జనగామ శరత్ రావు, ఎంపి టిసి సిద్దయ్య, సర్పంచ్ నల్ల నర్సయ్య తదితరులు పాల్గోన్నారు.

మార్చి 31లోగా రాష్ట్ర మంతటా ఇ-ఆఫీస్ విధానం

ఏపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మార్చి 31లోగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను (పేపర్ లెస్ కార్యాలయాలు) ఇ-ఆఫీస్ విధానం కిందకు తీసుకు వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ వెల్లడించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఐటి సలహాదారు జె. సత్య నారాయణతో కలిసి ఇంటిగ్రేషన్ ఆఫ్ (ఇ-నిధి) ఎస్‌ఎపితో ఇ-ఆఫీస్ మరియు ఆధార్ అనుసంధానిత బయో మెట్రిక్ హాజరు అమలుకు సంబంధించి ప్రిలిమినరీ సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే మార్చి 31లోగా రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఇ-ఆఫీసులు (పేపర్ లెస్ కార్యాలయాలుగా) తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల సత్వర పరిష్కారానికి అవకాశం కలగడమేగాక ప్రభుత్వ ఉద్యోగులకు పనిభారాన్ని తగ్గించేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అంతేగాక ప్రభుత్వ పాలనను మెరుగుపర్చి మరింత సమర్ధవంతంగా పారదర్శకంగా ప్రజలకు సేవలందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇ-ఆఫీస్ విధానంతో ఉద్యోగుల్లో జవాబుదారీ తనాన్ని పెంపొందింప చేసేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర సచివాలయంతో పాటు రాష్ట్ర స్థాయి ప్రధాన కార్యాలయాలు కొన్ని జిల్లాల్లో జిల్లా కార్యాలయాలను ఇ-ఆఫీసు కిందకు తీసుకురావడమేగాక బయోమెట్రిక్ విధానాన్ని కూడా అమలులోకి తెచ్చామని అన్నారు. మిగతా అన్ని కార్యాలయాలు పూర్తిగా ఇ-ఆఫీస్ పరిధిలోకి తెచ్చేందుకు మరియు ఆధార్ అనుసంధానిత ఎలబుల్డ్ బయోమెట్రిక్ హాజరు విధానం కిందకు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఎస్ చెప్పారు. అంతేగాక అన్ని శాఖల్లో పనిచేసే ఉద్యోగులను వారికి సంబంధించిన వివరాలను హ్యూమన్ రిసోర్సు మేనేజిమెంట్ సిస్టమ్ కింద ఇంటిగ్రేట్ చేయడం జరుగుతుందని సిఎస్ దినేష్ కుమార్ చెప్పారు. కావున మార్చి 31లోగా ఇ-ఆఫీస్ విధానాన్ని పూర్తిగా అమలులోకి తెచ్చేందుకు వీలుగా అవసరమైన సాఫ్ట్ వేర్, హార్డ్‌వేర్లను ఏర్పాటు చేసుకునేందుకు అన్ని శాఖలు ఒక ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఐటి సలహాదారు జె. సత్యనారాయణ మాట్లాడుతూ ఈవిధానం అమలుకు సంబంధించి వారంలోగా మరో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇ-ఆఫీస్ విధానం అమలు లోకి తేవడం తోపాటు బయోమెట్రిక్ హాజరు విధానాలను ఇ-నిధితో ఇంటిగ్రేట్ చేయడం వల్ల ప్రభుత్వ పాలనను మరింత మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి 86 శాఖాధిపతుల కార్యాలయాలున్నాయని, ప్రభుత్వానికి సంబంధించి మొత్తం 214 సేవలను ప్రజలకు అందించడం జరుగుతోందని తెలిపారు. ప్రతి శాఖకు కోడింగ్ ఇచ్చే ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు.

అదే విధంగా రాష్ట్ర వ్యాప్తం గా గ్రామ స్థాయి వరకూ లక్షా 20వేల కార్యాల యాలు ఉన్నాయని ప్రతి కార్యాలయానికి ఒక కోడ్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే ప్రతి ఉద్యోగికి ఒక కోడ్ ఇవ్వడం జరుగుతుందని దానిలో ఉద్యోగి పేరు, హోదా తదితర వివరాలన్నీ పొందుపర్చి ఉంటాయని తెలి పారు. ఈ సమావేశంలో సర్వీసెస్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, ఆర్థికశాఖ కార్యదర్శి హేమ వెంకట మునియప్ప, ఇంకా ఆర్థిక, సాధారణ పరిపాలన, ప్రణాళిక, ఎన్ఐసి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మేడారం జాతర

- నేడు 24 గంటలు భక్తుల సందర్శనార్థం
- తల్లుల గద్దెలు తెరిచే ఉంచుతాం
- మేడారంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



మేడారం, సూర్యప్రతినిధి : మేడారం భక్తజన సంద్రమైంది. భక్తిపారవశ్యంతో తల్లులను దర్శించుకునే జాతర జనజాతరగా మారింది. ఈ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కల్పించే వసతులు వారికి అందేలా ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ సీతారాం నాయక్ నిత్యం జనాల్లో ఉంటూ జాతరను పర్యవేక్షిస్తున్నారు. మేడారంలో ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయ శాఖ మంత్రి ఐకె రెడ్డి మీడియా సమావేశంలో విలేకరులతో మాట్లాడారు.

మేడారంలో ఇప్పటికే 50 లక్షల మంది భక్తులు తల్లులను దర్శించుకున్నారని, వచ్చే మూడు రోజుల్లో మరింత ఎక్కువ మంది భక్తులు రానున్నారని వీరందరికి తగిన వసతులు కల్పిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. భక్తులు చాలా గొప్పగా సహకరిస్తున్నారని, వీరికి కోటి వందనాలు తెలిపారు. అధికారులు, పోలీసులు కూడా పూర్తి స్థాయిలో వారి సేవలను అందిస్తున్నారని, అయితే లక్షల్లో భక్తులు నేడు గద్దెల మీదకు సమ్మక్క కొలువుదీరింది. దీంతో భక్తులు మరింత ఎక్కువ వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.

రమణసింగ్‌కు స్వాగతం ఫలికాం

చత్తీస్ ఘడ్ సిఎం రమణ్ సింగ్ సమ్మక్క-సారక్కలను దర్శించుకునేందుకు వస్తున్నట్లు రెండు రోజుల ముందే సమాచారం అందిందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. అందుకు తగినట్లు ఏర్పాట్లు కూడా పూర్తి స్థాయిలో చేశామని, అయితే సిఎం రమణ్ సింగ్ అత్యంత రిస్క్ ఉన్న ముఖ్యమంత్రి కావడంతో ఆయన దగ్గర ఉన్న ఎన్.ఎస్.జీ కమెండోలు ఇక్కడున్న పోలీసులను సంప్రదించకుండా , వారు చెప్పింది వినకుండా నేరుగా సిఎం రమణ్ సింగ్‌ను తల్లుల వద్దకు తీసుకెళ్లాన్నారు. సిఎం వస్తున్నారని తెలిసి, వారిచ్చిన ప్లాన్ ప్రకారమే తాము ఏర్పాట్లు చేసినా...వారిచ్చిన ప్లాన్ ను వారే పట్టించుకోకపోవడం వల్ల భక్తులను క్లియర్ చేయలేకపోవడంతో ఆయన సారలమ్మ గద్దె వద్దకు వెళ్లకుండానే వెనుదిరిగారని చెప్పారు. అనంతరం మేం ఆయనను మర్యాదపూర్వకంగా రిసీవ్ చేసుకుని, సన్మానం చేశామన్నారు. సిఎం రమణ్ సింగ్ సంతృప్తి వ్యక్తం చేశారని, భక్తులు అధికంగా ఉండడం వల్లే తాము అలా వెనుదిరిగామని చెప్పినట్లు తెలిపారు.

సమ్మక్కను దర్శించుకున్న ఛత్తీస్‌గఢ్ సీఎం

- సారలమ్మను దర్శించుకోకుండానే వెనుదిరిగి వెళ్లిన వైనం
- సమ్మక్కను దర్శించుకుని గద్దె వద్ద కాసేపు నిలబడ్డ రమణ్ సింగ్
- కొబ్బరికాయలు విసిరిన భక్తులు
- త్రుటిలో తప్పిన ప్రమాదం
- అప్రమత్తమై సీఎంకు తగలకుండా కాపాడిన భద్రతాసిబ్బంది



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆసియాలోనే అతి పెద్ద జాతరగా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర రెండో రోజు జనం పోటెత్తారు. గురువారం ఉదయం చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ సమక్కను దర్శించుకున్నారు. అయితే, ఆయన సమ్మక్క గద్దె పైకి వచ్చి కాసేపు ఉన్నారు. అయితే, సరిగ్గా అదే సమయంలో సాంప్రదాయం ప్రకారం సమ్మక్క గద్దెపై భక్తులు కొబ్బరి కాయలు విసరడంతో కాసేపు గందరగోళం చెలరేగింది. ముఖ్యమంత్రి భద్రతాసిబ్బంది వెంటనే అప్రమత్తం అవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. దీంతో సమక్కను దర్శించుకున్న రమణ సింగ్ సారలమ్మను దర్శించుకోకుండానే వెళ్లిపోయారు. సీఎం రమణ సింగ్ ఆ సమయంలో వస్తున్నట్లు ముందే సమాచారం ఇచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శలు వస్తున్నాయి. అక్కడ సీఎం ఉన్నప్పటికీ అధికారులు క్యూలైన్‌ను నిలిపివేయలేదు.

గంధమల్ల, బస్వాపూర్‌లు వేగవంతం

గంధమల్ల పరిసరాల్లో 40 వేల ఎకరాలకు ఖరీఫ్‌లో సాగునీరు : మంత్రి హరీష్ రావు.




హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి : వచ్చే వానాకాలం నాటికి కరవుపీడిత యాదాద్రి భువనగిరి జిల్లాకు కాళేశ్వరం జలాలు అందుతాయని ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. ఇందుకుగాను గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన అధికార యం త్రాంగాన్ని, ఏజెన్సీలను ఆదేశించారు. గురువారం జల సౌధలో యాదాద్రి జిల్లాలో చేపట్టిన కాళేశ్వ రం ప్యాకేజీ 15,16 పనులను మంత్రి సమీక్షించారు.

ఈ సమీక్ష సమా వేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతారెడ్డి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, యాదాద్రి - భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, ఇరిగేషన్ ఈ.ఎన్ సి.మురళీధర్ రావు,కాళేశ్వరం సి.ఈ.హరి రామ్ తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో ఇళ్ల పట్టాల పంపిణీ ఆదర్శం

ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ, సూర్య బ్యూరో : పట్టాల పంపిణీ కార్యక్రమం ఎక్కడా మొదలు కాలేదని మొట్టమొదటి సారిగా మైలవరం లోనే అది జరుగుతుందని అన్ని జిల్లాల్లో కూడా ఇదేవిధంగా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారే స్వయంగా తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మండలంలో మంత్రి ఉమా పర్యటించారు. మొదటగా మైలవరం ప్రభుత్వ ఆసుపత్రులో సీఎం ఐ కేంద్రాన్ని (టెలీ ఆప్తమాలజీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకు రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషితో నవ్యాంధ్ర దళితులు ఆర్థిక సామాజిక అభివృద్ధి సాధించేవైపు అడుగులేస్తుందన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారంపై దృష్టిపెట్టాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఆరోగ్యకరమైన ఆహారంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని సెలబ్రిటీ చెఫ్ మనీషా మల్హోత్రా పేర్కొన్నారు. దీనిని బోరింగ్‌గా భావించడం తగదన్నారు. ప్రతి రోజు స్నాక్స్ తీసుకునే సమ యంలో పెప్పర్‌తో ఉన్న డ్రై రోస్ట్ బాదం కొద్ది కొదిగా తినడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో లభించే పళ్లలో కానీ ఇతర చిరుతిళ్లతో కానీ బాదం తీసుకోవా లన్నారు. ఆహార నిపుణురాలు ఎన్.బీ హరిణి మాట్లాడుతూ ఫిట్‌నెస్ ప్రణాళికలో ఆహారం ఒక భాగంగా చూడాలన్నారు. ఆహారంలో పోషక విలువలు తగినంత ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. బాదం పప్పును ఆహారంలో భాగంగా క్రమం తప్పకుండా తీసుకోవాలని కోరారు.

నేటి నుంచి నంది నాటకోత్సవాలు

గుంటూరు, సూర్య బ్యూరో : నవ్యాంధ్రలో నంది నాటకోత్సవాలను వినూత్న రీతిలో ఒకే చోట కాకుండా ఐదు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీ టెలివిజన్, చలనచిత్ర అభివృద్ధి సంస్థల ఎండీ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈనెల 2 నుంచి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల వివరాలను ప్రకటించారు. గతంలో హైదరాబాద్‌లో మాత్రమే ఉత్సవాలు జరిగితే, నవ్యాంధ్రలో జనం దగ్గరకు వేడు కలను తీసుకువెళ్లేలా తెనాలి, కాకినాడ, రాజమహేంద్రవరం, నంద్యాల, కర్నూ లులో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రారంభ నాటికలను మాత్రం తెనాలిలో మొదలుపెడుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2 నుంచి ఏప్రిల్ 12 వరకు నిర్వహిస్తుంటే, తెనాలిలో ఈ నెల 2 నుంచి 10 వరకు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు పురస్కారాలు అందజేస్తారన్నారు.

9న విశాఖలో మిస్ ఇండియా ఆడిషన్స్

విశాఖపట్నం, సూర్య బ్యూరో : ఎఫ్‌బీబీ కలర్స్ ఫెమినా మిస్ ఇండియా - 2018 ఆడిషన్స్ ఈనెల 9న విశాఖపట్నంలో జరగను న్నాయి. 10న చెన్నై, 11న కొచ్చి, 16న రాయ్ పూర్, 17న హైదరాబాద్, 18న బెంగు ళూరు, 24న పాట్నా, 25న భువనేశ్వర్‌లలో ఆడిషన్స్ జరుగు తాయి. ఫ్యాషన్, గ్లామర్ పరిశ్రమలో దిగ్గజాలుగా మారడానికి వెళ్లిన ప్రతిభ కలిగిన ఎంతోమంది మహిళల జీవితాలను మార్చిన ఘనమైన చరిత్ర ఎఫ్‌బీబీ కలర్స్ ఫెమినా మిస్ ఇండియా 2018 ఈ సంప్రదాయాన్ని కొనసాగించనుంది. మళ్లీ నీలి కిరీట ధారిగా ఉండేలా ఫెమినా మిస్ ఇండియాకి నేహాధూపియా, పూజా చోప్రా, పూజా హెగ్డే, రకుల్‌ప్రీత్‌సింగ్‌లు శిక్షణ ఇవ్వనున్నారు.

టీటీడీ చైర్మన్‌గా పుట్టా సుధాకర్‌యాదవ్

నేడు ప్రకటించనున్న చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : టీటీడీ చైర్మన్‌గా పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ఖరారైంది. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. టీటీడీ పాలక మండలి సభ్యులపై కూడా కసరత్తు కొలిక్కి వచ్చింది. చైర్మన్‌తో పాటు సభ్యుల పేర్లను సీఎం చంద్రబాబు ప్రకటించనున్నారు. కాగా పుట్టా సుధాకర్‌యాదవ్ కడప జిల్లా మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. 2014 ఎన్నికల్లో మైదుకూరు నుంచి టీడీపీ తరపున పోటీ చేసి వైసీపీ అభ్యర్థి రఘురామిరెడ్డి చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచి పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటున్న సుధాకర్‌యాదవ్ పేరును టీటీడీ చైర్మన్ పదవికి ఖరారు చేశారు.

ఇఎస్ఐని సూపర్ స్పెషాలిటీగా చేస్తాం : మంత్రి పితాని

విజయవాడ, సూర్య బ్యూరో : నూతన రాజధాని విజయవాడలో ని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ హాస్పిటల్ (ఇఎస్ఐ) ను సూపర్ స్పెషాలిటీ హాస్ప టల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు త్వరలో ప్రభుత్వం ఖరారు చేయనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు పితాని సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం మంత్రి పితాని సత్యనారాయణ గుణదలలోని ఇఎస్ఐ హాస్పటల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించిన మంత్రి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్య త కలిగిన ఇఎస్ఐ హాస్పట ల్‌ను ఆధునీకరించి సూపర్ స్పెషాలిటీ స్థాయికి పెంచి చిరు ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అవస రమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వ అనుమతికి పంపడం జరిగిందన్నారు. సుమారు రు.500 కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఆసు పత్రిని ఆధునీకరించి అందు బాటులోకి తీసుకరావలన్నదే ఆలోచిస్తున్నా మన్నారు. ఇఎస్ఐ హాస్పటల్‌ను నిర్మించి దాదాపు 40 సంవత్సరాలు పూర్తయిందని కొంతమేరకు మరమ్మత్తులు చేయవలసి అవసరం వుందన్నారు. రుద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కు ఇఎస్ఐ హాస్పటల్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా తీర్చిదిద్దడానికి సీఎం సానుకూల ధృక్పధంతో ఉన్నారని మంత్రి సత్యనారాయణ తెలి పారు. (హాస్ప టల్‌లో చక్కటి పారిశుధ్యం ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని డాక్టర్లకు సూచించారు. ఆకస్మిక తనిఖీలలో మంత్రి వెంట



బడ్జెట్ ముఖ్యాంశాలు

- అన్ని రంగాల్లోని కొత్త కంపెనీలకూ మూడేళ్ల పాటు వర్తింపు.
- పర్యాటక రంగంలో ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయం.
- గ్రామీణ పారిశుద్ధ్య పథకానికి రూ. 16,713 కోట్లు.



- విద్య, ఆరోగ్యం, సంక్షేమం రంగాలకు రూ. 1.38 లక్షల కోట్లు.
- చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలకు రూ. 3,790 కోట్లు.
- చిన్న పరిశ్రమల మొండి బకాయిల సమస్యను పరిష్కరిస్తాం.
- టెక్స్‌టైల్ రంగానికి రూ. 7,140 కోట్లు.
- రైళ్లలో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం.
- ప్రతి రైలులో సీసీటీవీలు, వైఫై సౌకర్యం ఏర్పాటు.
- ఇంటింటికీ తాగు నీటి పథకానికి రూ. 77,500 కోట్లు.
- 9 వేల కిలో మీటర్ల జాతీయ రహదారుల అభివృద్ధి పూర్తి.
- స్మార్ట్ సిటీలకు రూ. 2.04 లక్షల కోట్లు.
- రైల్వేల మూలధన వ్యయం రూ. 1.48 లక్షల కోట్లు.
- వచ్చే రెండేళ్లలో కాపలాలేని 4,267 లెవల్ క్రాసింగ్‌ల తొలగింపు.
- 600 స్టేషన్ల ఆధునీకరణను చేపడతాం.
- 36 వేల కిలో మీటర్ల రైల్వే ట్రాక్స్ పునరుద్ధరణ.
- 18 వేల కిలో మీటర్ల రైల్వే లైన్ డబ్లింగ్ పనులు చేపట్టనున్నాం.
- అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో ఎస్కలేటర్లు.
- ముంబయి నగరంలో అర్బన్ రైల్వే వ్యవస్థ ఆధునీకరణ.
- ముంబయి లోకల్ స్టేషన్ల కోసం రూ. లక్ష కోట్లు.
- 900 కొత్త విమానాల కొనుగోలుకు సిద్ధం.
- డిజిటల్ ఇండియా కోసం రూ. 3,073 కోట్లు.
- భారత్ నెట్ కార్యక్రమం కోసం రూ. 10 వేల కోట్లు.
- బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ విధానాలు చట్ట వ్యతిరేకం.



- క్రిప్టో కరెన్సీ వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోము.
- అన్ని రకాల ఆర్థిక సేవల కోసం యూనిఫైడ్ అథారిటీ ఏర్పాటు.
- గ్రామాల్లో 5 లక్షల వైఫై స్పాట్స్.
- వీటి ద్వారా 5 కోట్ల మందికి దగ్గర కానున్న వైఫై.
- ఇప్పటికే లక్ష గ్రామాల్లో బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం.
- దేశంలో రెండు రక్షణ రంగ ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు.
- పురావస్తు శాఖ కింద ఉన్న 110 కేంద్రాల అభివృద్ధికి కృషి.
- ప్రతి వ్యాపార సంస్థకూ ఓ ప్రత్యేక ఐడీ.
- సులభతర వాణిజ్యంలో పారదర్శకత సాధిస్తున్నాం.
- సైనిక సంపత్తి, ఆయుధాల తయారీలో స్వావలంబనకు కృషి.
- ఆయుధ తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులకు ప్రోత్సాహం.
- రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, గవర్నర్ల వేతనాలు పెంపు.
- రాష్ట్రపతికి నెలకు రూ. 5 లక్షల వేతనం.



మాతృభాష పరిరక్షణకు పూనుకోవాలి

- మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే స్వయం ఉపాధి
- సంస్కృతిని అందరూ పరిరక్షించుకోవాలి
- మహిళా రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉంది
- వెంకయ్యను కలిసిన ఏపి మహిళా కమిషన్ సభ్యులు

న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : దేశంలో మాతృభాష పరిరక్షణకు మాతృ మూర్తులందరూ నడుము బిగించాలని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. గురువారం ఢిల్లీలోని ఉపరాష్ట్రపతి నివాసంలో తనను కలిసిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యులతో ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, ఆయన సతీమణి ఉషానాయుడు మాటామంతీ సాగిం చారు. మాతృభాషను అందరూ ప్రోత్సహించాలని, తప్పనిసరిగా ప్రతివారు వారి సంతానానికి మాతృభాషను నేర్పాలని అన్నారు. ఆంగ్లభాషకు తాను వ్యతిరేకం కాదని కాని మాతృభాష నేర్చుకున్న తర్వాతనే ఇతర భాషలను నేర్చు కోవాలని అన్నారు. మాతృభాష కళ్ళవంటివైతే, ఆంగ్లభాష కళ్ళద్దాలవంటిదని అన్నారు. తెలుగు రాష్ట్రాలు రెండూ పదవ తరగతి వరకు తెలుగు భాషను తప్పనిసరి చేయడం హర్షణీయమని, మనం కూడా చిత్తశుద్ధితో మాతృభాషపై మక్కువ చూపి ముందుకు పోవాలని కోరారు. మన భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, ఆది కాలం నుండి వేదకాలం నుండి పుణ్య కాలం నుండి పురాణకాలం నుండి మన పూర్వీకులు మనకు అందించిన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉపరాష్ట్రపతి అన్నారు. పురాణాలలో మహిళలలకు ఎంతో గుర్తింపు ఇవ్వబడిందని, మన దేశంలోని నదుల పేర్లు కూడా మహిళల పేర్లపైనే ఉన్నాయని గుర్తు చేశారు. మనమందరం మహిళలకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించి ముందుకు పంపితే వారు సాధించలేనిది ఏదీ లేదన్నారు. మహిళా రిజర్వేషన్లు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని, కాని కేవలం రిజర్వేషన్లు కల్పించినంత మాత్రాన సమస్య సమసిపోదని తెలిపారు. దానికి చిత్తశుద్ధి అవసరమని, ప్రతి ఒక్కరు మహిళలకు అవకాశాలను కల్పించడంలోను, వారిని ప్రోత్సహించడంలోను చిత్తశుద్ధి పాటించాలని అన్నారు. దీనికి బిల్లుతోపాటు రాజకీయ చిత్తశుద్ధి మరియు పరిపాలనా చిత్తశుద్ధి కావాలని అన్నారు. దేశ ప్రగతికి చదువు చాలా అవసరమని, ప్రతి బాలిక తప్పనిసరిగా చదువుకోవాలని వెంకయ్యనాయుడు అన్నారు. చదువే మనల్ని ముందుకు తీసుకుపోతుందని, మహిళలందరూ వారి పిల్లలకు ఉత్తమమైన విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. అలాగే మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా అవసరమని, వారికి ఆస్తిలో సమాన హక్కు కల్పించా లన్నారు. ఇలా జరిగినప్పుడు మహిళలు స్వశక్తితో వారికాళ్ళపై వారు నిలబడ గలుగుతారని అన్నారు. దీనికి ఉదాహరణగా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో స్వర్ణభారత్ ట్రస్ట్ గ్రామీణ మహిళలకు, బాలికలకు కుట్టుపని, అల్లికలు, ఎంబ్రాయిడరీ వంటి చిన్న పనులు నేర్పించడం, కౌశల్యశిక్షణ ఇవ్వ డం ద్వారా వారికి స్వయం ఉపాధి లభించుచున్నదని, స్వావలంభన లక్ష్యంగా మహిళలు శిక్షణ పొందుతున్నారని అన్నారు. వరకట్న నిర్మూలనలో కూడా మహిళల పాత్ర



ప్రధానంగా ఉన్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి, ఆయన సతీ మణి తమ విలువైన సమయాన్ని కేటాయించి తమతో గడిపినందుకు ధన్యవా దాలు తెలిపారు. వారు తమతో సంభాషించడం చాలా సంతోషంగా ఉందని, వారు చేసిన సూచనలు మరియు సలహాలు తమనెంతో ఉత్తేజపరిచాయని, మహిళలందరూ తప్పనిసరిగా వాటిని పాటించి మహిళా స్వావలంబన కోసం కృషి చేస్తామని అన్నారు.

టెలి ఆఫ్తమాలజీ సేవలు ప్రారంభం

- రాష్ట్రంలో 115 ముఖ్యమంత్రి ఐ కేంద్రాలు
- వీటి ద్వారా వంద శాతం ఆన్‌లైన్ సేవలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రతినిధి : అందరికీ ఆరోగ్యం అనేదే ప్రభుత్వ విధాన మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. వైద్యరంగంలో సంస్కర ణలు చేపట్టి సామాన్య, మధ్యతరగతివారికి మెరుగైన వైద్యం అందిస్తున్న రాష్ట్రం దేశంలో మనదేనని ఆయన అన్నారు. గురువారం ఉదయం ఉండవల్లి నివాసం గ్రీవియెన్స్ సెల్ నుంచి టెలి ఆఫ్తమాలజీ సేవలను ముఖ్యమంత్రి ప్రారంభిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 ముఖ్యమంత్రి ఐ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటిం చారు. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సాధించిన విజయనగరం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, ఒంగోలు ఆసుపత్రులకు ధృవీకరణ పత్రాలను అందించారు. మాతృమరణాలు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలకు కొనసాగింపుగా తల్లి సంరక్షణ పేరుతో ఒక మొబైల్ అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి ఆరంభించారు. పీపీపీ విధానంలో ముఖ్యమంత్రి ఐ కేంద్రాలను ఏర్పాటుచేస్తారు. కాంపిటీషన్ బిడ్‌లో ఎంపికైన అపోలో ఆస్పత్రి వీటి నిర్వహణ చేపడుతుంది. 13 జిల్లాలలో 115 కేంద్రాలు తొలుత ఏర్పాటు కానున్నాయి. వీటిద్వారా 100 శాతం ఆన్‌లైన్ సేవలను అందిస్తారు. రోగికి సంబంధించిన వివరాలన్నీ డిజిటల్ విధానంలో భద్రపరుస్తారు. రోగి వేలిముద్ర ఆధారంగా ఈ ప్రక్రియ జరుగుతుంది. రోగికి ఆ వివరాలు అవసరమైనప్పుడు తిరిగి అందిస్తారు. గ్లకోమా తరహా కంటి పరీక్షలన్నీ ఉచితంగా అందిస్తారు. కళ్లజోళ్లు ఉచితంగా సరఫరా చేస్తారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి, తూర్పు గోదా వరి జిల్లా కొత్తపేట ఆసుపత్రుల వైద్యులతో ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. 2020 నాటికి రాష్ట్రంలో ఉన్న అంధ త్వం శాతాన్ని 0.3 కి తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఆరోగ్య పరిరక్షణలో సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది బాధపడు తున్నారని, వారి సంపాదనలో



అత్యధిక భాగం ఆసుపత్రులు, మందులకే ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఈ దుస్థితిని గమనించి అధికారంలోకి రాగానే వైద్య రంగంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.2.5 లక్షల విలువగల వైద్యసేవలను అందిస్తున్నాం. రూ.14 వందలకే మెరుగైన వైద్యసేవలను అంది స్తున్నాం. ఆరోగ్యరక్ష, తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్, మహాప్రస్థానం వంటి అనేక కార్యక్ర మాలు సమర్థంగా అమలుచేస్తున్నాం. అని ముఖ్యమంత్రి చెప్పారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్నవారు నెలకు రూ.100 కడితే ఆరోగ్యరక్ష కింద రూ.2 లక్షల వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో తగిన అవగాహన లేక ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్న వారి కోసం 28 కేటగిరిలలో 365 రోజులు వైద్యసేవలు అందించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. 30 సంవత్స రాలు పైబడిన మహిళలకు మాస్టర్ హెల్త్ కార్డులు అందించి కేన్సర్, కంటిచూపు సమస్యలపై వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. దీనికోసం 1200మంది ఏఎన్ ఎమ్‌లకు అవసరమైన శిక్షణ ఇప్పించామని చెప్పారు. చంద్రన్న చికిత్స ద్వారా 1200 గ్రామాలలో సమర్థంగా చికిత్సలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివ రించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరమే లేకుండా ఏరియా, జిల్లా, వైద్య విశ్వవిద్యాలయాల ఆసుపత్రులలో సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తు న్నామని గుర్తుచేశారు. ప్రభుత్వాసుపత్రులను కార్పోరేట్ వైద్యశాలలకు దీటుగా అభివృద్ధి చేశామని తెలిపారు. టెలీ రేడియాలజీలో భాగంగా స్కానింగ్‌లు, ఎక్స్‌రేలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్థులకోసం 18 డయా లసిస్ కేంద్రాలను ఏర్పాటుచేశామని, రూ. 2500 పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. స్వస్థ్య వాహిని కింద 12వేల మంది వైద్య విద్యార్థులు గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య మంత్రి కామినేని శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. సమ్మె చేస్తున్న సీనియర్ రెసి డెంట్లు, పీజీ మెడికల్ స్టూడెంట్ల కోసం రూ. 7 కోట్లు, రూ.4 కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేసినట్టుగా వైద్య మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ చెప్పారు.

రాష్ట్రానికి మరిన్ని కంపెనీలు

- కూచిపూడిని ప్రపంచస్థాయికి తీసుకువెళ్లాలి
- ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నెంబర్‌వన్
- ఏపీ ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సాన్ ఫ్రాన్సిస్ కోలో కెపిఎమ్జి సిలికాన్ వ్యాలీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. సమావేశంలో పలువురు పారిశ్రామికవేత్తలు,పలు కంపెనీల సిఈఓలు పాల్గొ న్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని అందరిని ఆహ్వానిస్తున్నానని, ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్‌గా ఉన్నామని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, దీని వల్ల ప్రపంచం లోనే అతి పెద్ద కార్ల కంపెనీల్లో ఒక్కటి అయిన కియా ఆంధ్రప్రదేశ్ కు వచ్చింద న్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామని, రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని, ప్రజల సొంతోష సూచిక పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఐఓటి, బిగ్ డేటా అనలిటిక్స్ ద్వారా వివిధ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పత్తి పంట వేస్తే నష్టం వస్తుంది అని తెలిసి ముందు గానే రైతులను పత్తి పంట వెయ్యకుండా అపగలిగామన్నారు. దీని వలన రైతులకు నష్టం రాకుండా జాగ్రత్త పడ్డామని, పాత తరం టెక్నాలజీలకు కాలం చెల్లిందని, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఫిన్ టెక్ ,బిగ్ డేటా లాంటి టెక్నాలజీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అద్భుతమైన యువతీ యువకులు ఉన్నారని, వారికి అధునాతన టెక్నాలజీలపై శిక్షణ ఇస్తున్నామని, త్వరలోనే బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆకాడమీ ప్రారంభించబోతున్నా మన్నారు. ప్రభుత్వ సమాచారానికి భద్రత కల్పించేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజి వేదిక పైకి తీసుకొస్తున్నామన్నారు. ఫింటెక్ వ్యాలీ ఏర్పాటు చేశామని, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి పెద్ద కంపెనీలు విశాఖపట్నంకు వచ్చాయని, పరిశ్రమలు, ఐటి, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో పెట్టుబడులు ఆకర్షించేందుకు అనేక పాలసీలు తీసుకువచ్చి రాయితీలు కల్పిస్తున్నామని లోకేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను స్యాండ్ బాక్స్‌గా భావించి మీరు అభివృద్ధి చేస్తున్న అధునాతన టెక్నాలజీలను రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్స్ చేయాలని, కంపెనీల ఏర్పాటుకు అనుమతులు, భూముల కేటాయింపులు, నిరంతర విద్యుత్, నీరు, మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజి వినియోగం ద్వారా తక్కువ వర్షపాతం ఉన్నా రెండంకెల వృద్ధి సాధించామని, 15 శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. క్లౌడ్ కంపెనీ లను ఆహ్వానించేందు క్లౌడ్ హబ్ పాలసీ తీసుకువచ్చామని, పై డేటా సెంటర్ రాష్ట్రానికి వచ్చిందని, మరిన్ని కంపెనీలు రాష్ట్రానికి రాబోతున్నాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ వినియోగంలో నెంబర్ ఒన్‌గా ఉందని, మీరు అమలు చేస్తున్న పాలసీలు, రాయితీల గురించి తెలుసుకున్నామని, ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే పూర్తి స్థాయి ప్రణాళిక తో మీ ముందుకు వస్తామని పలువురు పారిశ్రామిక వేత్తలు లోకేష్‌కు హామీ ఇచ్చారు. కాలిఫోర్నియాలో సిలికాన్ ఆంధ్రా యూనివర్సిటీ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొ న్నారు. తెలుగు భాష, మన సంస్కృతి, సాంప్రదాయాలు మర్చిపోతే మనకు గుర్తింపు, భవిష్యత్తు ఉండ దన్నారు. 1980 లో అప్పటి ముఖ్యమంత్రి అంజయ్యను ప్రధాన మంత్రి అవమనపర్చారని, తెలుగు వారి ఆత్మ గౌరవం కాపాడుకోవాలని నందమూరి తారకరామారావు రాజకీయాల్లోకి వచ్చి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడారని కొనియాడారు. అమెరికాకి వస్తే మన భాష,సంస్కృతి, సాంప్రదాయాలు మర్చిపోతారని అనుకున్నాకానీ ఇక్కడ అన్ని గుర్తు పెట్టుకుంటున్నారని, ఇండియాలో మర్చిపోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ఒక్కటేనని, సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయం కాపాడు కోవాలని అనేక కార్యక్రమాలు



నిర్వహిస్తున్నారన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సమయంలో రాష్ట్రానికి వచ్చి పిల్లలకు మన సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయం తెలిసేలా చేయాలన్నారు. సిలికానాంధ్రా తెలుగు భాష పరిరక్షణ ఎంతో కృషి చేస్తోందని, సిలికానాంధ్రా యూనివర్సిటీలో కూచిపూడి నాట్యం, కర్నాటిక్ మ్యూజిక్ భావిత రాలకు తెలిసే లా చేస్తున్నారని, తెలుగుభాష మీద రిసెర్చ్ జరగాలని, ఒక రిసెర్చ్ ప్లాట్ ఫార్మ్ ఏర్పాటు చేయాలని, దీనికి సిలికానాంధ్రా సహకారం కావాలన్నారు. భాషా పరిరక్షణ కోసం కావాల్సిన నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందని, కూచిపూడి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేస్తామని, కూచిపూడిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని, ఆంధ్రప్రదేశ్‌లో కూచిపూడి సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని, దీనికి సిలికాన్ ఆంధ్రా సహకరిం చాలని, కులం, మతం, ప్రాంతాలకతీతంగా ప్రజలు కలిసి ఉండాలని, తెలుగు భాష అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలన్నారు. అమెరికాలో తెలుగువారి తలసరి ఆదాయం సంవత్సరానికి 86 వేల డాలర్లుగా ఉందని, దీనిని 1 లాక్షా 50 వేల డాలర్లకు తీసుకివెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దీనికి మీ అందరి సహకారం కావాలని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు.

కరవు ప్రాంత రైతుల కోసం ప్రాజెక్టులు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


అమరావతి, సూర్య బ్యూరో : కరువు ప్రాంత రైతులను ఆదుకునే విధంగా రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కరువు నివారణ ప్రాజెక్టును అమలు పరుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ డ్రాఫ్ మిటిగేషన్ ప్రాజెక్టు క్రింద విజయవాడలోని మెట్రోపాలిటన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరువు జిల్లా లైన అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో పండించే పంటలలో తక్కువ ఉత్పాదకత, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని రైతుల జీవన ప్రమాణాలను పెంచే విధంగా ఆంధ్రప్రదేశ్ కరువు నివారణ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. ఈ ప్రాజెక్టు వలన కరువు నుండి పంట లను రక్షించడానికి అనుకూలమైన నీటి పారుదల పద్ధతులు, మెరుగైన భూసాం˘పరీక్షలకు దోహదపడతాయన్నారు. కరువును తట్టుకునే పంట రకాలు, ఉద్యాన వన పంటల కోసం మెరుగైన పద్ధతులను ప్రోత్సహించడంతో పాటు వర్షపు నీటి నిల్వ ద్వారా మరింత నీటిని అందుబాటులోనికి తీసుకురావడం జరుగుతుం దన్నారు. భూగర్భజలాలు రీచార్జీ చేయడం, పంటల ఎంపిక, మార్కెటింగ్ వంటి సమాచారం అందించడంలో ఈ ప్రాజెక్టు రైతులకు ఉపయోగ˘పడుతుం దన్నారు. ఈ ప్రాజెక్టు తక్కువ వర్షపాతం ఉన్న రాయలసీమ జిల్లాలలో పాటు ప్రకాశం జిల్లాలకు వర్తిస్తుందన్నారు. వర్షాధార వ్యవసాయం, భూగర్భ నీటి పారుదలపై ఆధారపడి ఉన్న రెండు హెక్టార్ల కంటే తక్కువగా ఉన్న చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ



తెగలకు చెందిన రైతులు ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తార న్నారు. గ్రామ పంచాయతీలో 500 మంది రైతుల చొపన ఎంపిక చేసి ఈ ప్రాజెక్టును అమలు చేస్తారన్నారు. మొత్తం 1,65,000 కుటుంబాలకు గాను 105 మండలాలలో 300 గ్రామపంచాయతీలలో అమలు జరుగుతుందన్నారు. ప్రాజెక్టు కాలపరిమితి 5 సంవత్సరాలు ఉంటుందన్నారు. ప్రాజెక్టులో అంతర్జా తీయ వ్యవసాయ అభివృద్ధి నిధి రూ.528 కోట్లు, నాబార్డ్ రూ.43.76 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.96.9 కోట్లు , ఎన్.ఆర్. ఈ.జి.యస్ రూ.294.16 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.17.13 కోట్లు , లబ్దిదారుల వాటా రూ. 61.47 కోట్లతో మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 1042 కోట్లుగా ఉందన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వర్షాభావ ప్రాంతా లలో 1,65,000 వ్యవసాయ కుటుంబాల ఆదాయాన్ని మెరుగుపరచ డంతో పాటు కరువు తట్టుకుని నిలబడి రైతుల్లో పరిజ్ఞానం, వనరుల వృద్ధి చేసే విధం గా ఉద్దేశించబడిందని మంత్రి సోమిరెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఐసి యా టోర్ పర్యవేక్ష కులుగా ఉంటారన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా వి.డి. ఎం కృష్ణదాసు, క్రాప్స్ స్పెష లిస్ట్ రాబర్ట్, వాటర్ స్పెషలిస్ట్ ఆండ్రైవ్ నేవ్యు ఇంకా శ్రీరామ్ సుబ్రహ్మణ్యం, ఎ. రవీంద్రన్, ఎన్.వెంకటేశ్వర్లు ప్రాజెక్టులో భాగస్వా ములుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



రైలు ప్రయాణం ఇక 'భద్రం'



- ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత
- బెంగుళూరు సబర్బన్ నెట్‌వర్క్ అభివృద్ధికి రూ.17వేల కోట్లు
- కాపలాలేని 4,267 లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపు
- 18వేల కిలోమీటర్ల మేర రైల్వేలైన్ డబ్లింగ్

రైలు ప్రయాణికుల భద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ స్పష్టం చేశారు. సాధారణ బడ్జెట్‌లో భాగంగా రైల్వే శాఖకు కేటాయింపులు చేశారు. రైల్వే మూలధన వ్యయం రూ.1.48లక్షల కోట్లు కాగా ముంబయిలో అర్బన్ రైల్వే వ్యవస్థ ఆధునీకీకరణకు రూ.లక్ష కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా 600 రైల్వే స్టేషన్లలో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు18వేల కిలోమీటర్ల మేర రైల్వేలైన్ డబ్లింగ్ పనులు చేయనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సాధారణ బడ్జెట్‌లో భాగంగా రైల్వే బడ్జెట్‌ను ప్రకటించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఇటీవల రైళ్లల్లో క్రమంగా చోరీలు, దాడులు జరుగుతోన్న నేపథ్యంలో వాటిని నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టారు. 2018-19కిగాను రైల్వే శాఖకు రూ.1,48,528 కోట్లను జైట్లీ కేటాయించారు. దేశంలోని అన్ని రైల్వే స్టేషన్లతో పాటు ప్రతి రైలులోనూ వైఫై సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని రైల్వే స్టేషన్లతో పాటు రైళ్లల్లోనూ సీసీటీవీలను ఏర్పాటు చేయనున్నారు. 25 వేల మందికి పైగా ప్రయాణికులు రాక పోకలు సాగిస్తోన్న రైల్వేస్టేషన్లలో ఎస్కలేటర్లను సిద్ధం చేయ నున్నా రు. 600 ప్రధాన రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరచనున్నారు. ముంబయిలో 90 కిలోమీటర్ల మేర రెండు లైన్ల నిర్మాణం కోసం రూ.11వేల కోట్లు, అదనంగా 150కిలోమీటర్ల సబర్బన్ నెట్‌వర్క్, కారిడార్ల అభివృద్ధికి రూ.40వేల కోట్లు ప్రకటించారు. బెంగళూరులో 160కి.మీ. సబర్బన్ నెట్‌వర్క్ అభివృద్ధి కింద రూ.17వేల కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా 18వేల కిలోమీటర్ల డబ్లింగ్ పనులు, 5వేల కి.మీ. మేర మూడు, నాలుగు లైన్ల ట్రాక్‌ల ను ఏర్పాటు చేయనున్నట్లు జైట్లీ ప్రకటించారు. 2018-19లో 3,600కి.మీ. రైల్వే లైన్‌ను పునరుద్ధరణతో పాటు కాపలాదారులు లేని 4,267 లెవెల్ క్రాసింగ్‌లను తొలగించనున్నారు. పెరంబూర్‌లోని రైల్వే కోచ్‌ల తయారీ పరిశ్రమతలో అధునాతన కోచ్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. వడోదరలో రైల్వే సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయనున్నట్లు జైట్లీ తెలిపారు.

పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం ఏదీ...

ఎన్డీఏ ప్రభుత్వం గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై ప్రజలు, కార్మిక సంఘాలు నిరాశ చెందారు. మూడు బడ్జెట్లు నిరాశ మిగల్చగా ఈసారైనా కేటాయింపులు ఘనంగా ఉంటాయని ఆశించినా ఫలితం లేకపోయింది. ముఖ్యంగా విజయవాడ డివిజన్‌లో గత పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ అన్యాయం జరుగుతూనే ఉంది. బడ్జెట్‌కి మూడు నెలల ముందుగానే కసరత్తు మొదలవుతోంది. డివిజన్ పరిధిలోని అవసరాలపై ఎంపీల విన్నపాలను రైల్వే బోర్డుకు పంపాల్సి ఉన్నా పెద్దగా పట్టించుకోకపోవడంతో బడ్జెట్ నెల ముందు నామమాత్రంగా సమావేశాలు జరిపి మమ అనిపించడం అనవాయితీగా మారిందనే విమర్శలున్నాయి. రాష్ట్రానికి మొత్తం ప్రాజెక్టుల కేటాయింపులు రూ. లక్ష కోట్లు కేటాయించాల్సి ఉండగా ఇప్పటికీ పదివేల కోట్లు కూడా దాటడం లేదు. విభజన అనంతరం ఏపీ రాజధాని విజయవాడ కీలకంగా మారిన నేపథ్యంలో కొత్త రైళ్లు ప్రాజెక్టులు రావాల్సి ఉన్నా పెద్దగా కేటాయింపులు లేవు. రెండేళ్ల కిందట బడ్జెట్‌లో విజయవాడ, తుళ్లూరు మధ్య కొత్తగా రైలు మార్గం ప్రకటించి నిధులు కేటాయించినప్పటికీ సర్వే పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు ఈ మార్గం పనులు పూర్తయి వినియోగంలోకి వస్తే రాజధానికి అనుసంధానం పెరుగు తుంది. ఖాజీపేట నుంచి విజయవాడ, దువ్వాడ నుంచి తడ వరకు చేపట్టిన మూడో మార్గం పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే సికింద్రాబాద్, విశాఖపట్నం మార్గాల్లో రద్దీ తగ్గుతుంది.

ఏపీకి ప్రత్యేక రైల్వే జోన్ ఏదీ

విభజన చట్టంలో ఉన్న ఏపీకి ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటించలేదు. సాంకేతిక కారణాలు చూపుతూ రైల్వే బోర్డు ఈ విషయాన్ని పక్కనపెట్టింది. అయిదేళ్ల కిందట రైల్వే బడ్జెట్‌లో ప్రకటించిన రైల్‌నీర్ ప్రాజెక్టు కూడా ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారిపోయింది. ఆ బడ్జెట్‌లో దేశంలోని 17 ప్రాంతాల్లో ఇప్పటికే ప్రారంభమై విజయవంతంగా నడుస్తున్నా ఒక్క విజయవాడలోనే ముందడుగు పడలేదు. ఈ ప్రాజెక్టు ప్రారంభమై ఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1500 మందికి ఉపాధి లభించేది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విజయవాడ నుంచి ముంబయి, హౌరా, రాజస్తాన్, నాగపట్టణం, షిర్డీ, బెంగళూరు తదితర ముఖ్య ప్రాంతాలకు నేరుగా రైళ్లు ప్రతిపాదనలో ఉన్న కొత్త రైళ్లు కూడా కలగానే మిగిలిపోయాయి. విజయవాడ రైల్వే స్టేషన్‌లో పీపీపీ విధానంలో రూ.180 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మల్టీఫంక్షనల్ కాంప్లెక్స్‌లు, వినోదు కేంద్రాలు, అత్యాధునిక వెయిటింగ్ హాళ్లు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉండడంతో ఈ బడ్జెట్‌లో విజయవాడ నుంచి కొత్త రైళ్లు ప్రాజెక్టులు ప్రకటిస్తారని ఆశించినా ప్రయోజనం లేకపోవడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాలకు కేటాయించినవి ఇవీ

కేంద్రం ప్రకటించిన 2018-19 బడ్జెట్లో తెలుగు రాష్ట్రాల్లో రైల్వేల అభివృద్ధికి నిధులు కేటాయించారు. అన్ని లెవెల్ క్రాసింగ్లను తొలగించి వంతెనల నిర్మాణం చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించింది. తుని రైల్వే క్రాసింగ్ వద్ద ఆర్వోబీ నిర్మాణానికి నిధులు ఇచ్చింది. అలాగే కోటిపల్లి -నరసాపురం రైల్వేలైన్కు ఇప్పటివరకు రూ.1080 కోట్లు కేటాయించగా.. తాజా బడ్జెట్లో రూ.430 కోట్లు కేటాయింపులు జరిపారు. శ్రీకాళహస్తి - నడికుడి రైల్వేలైన్కు రూ.450 కోట్లు, విజయవాడ- కాజీపేట మూడో లైన్కు రూ.100 కోట్లు కేటాయించారు. దువ్వాడ-రాజమహేంద్రవరం- ఒంగోలు - విజయవాడ రైల్వేస్టేషన్లను ఆధునీకరించాలని ఈ బడ్జెట్లో సంకల్పించారు. అలాగే పలు రైల్వేస్టేషన్లలో పాదచారుల వంతెనలకు బదులుగా ఎస్కలేటర్లను నిర్మించాలని నిర్ణయించారు. పెద్దపల్లి-లింగంపేట మార్గంలో 83 కి.మీలు, గుంతకల్లు - కల్లూరు మార్గంలో 40 కి.మీలు, నల్గొండ -లింగంగుంట మార్గంలో 129 కి.మీల మేర విద్యుదీకరణ చేయనున్నారు. ఓబులవారిపల్లి - వెంకటాచలం మధ్య 95 కి.మీల మేర కొత్త రైలు మార్గం ఏర్పాటు, దేవరపల్లి - పెనుగొండ మార్గంలో 49 కి.మీల మేర డబ్లింగ్ పనులకు కేంద్రం పచ్చజెండా ఊపింది.

ప్రధాన రైల్వే లైన్లకు నిధులు కరవు

- రైల్వే బడ్జెట్‌లో ఆశలు ఆవిరి
- కొత్త రైళ్లనూ ప్రకటించని జైట్లీ
- నరసాపురం-కోటిపల్లికి నిధులు ఇవ్వరా ?
- భీమవరం-నిడదవోలు డబ్లింగ్‌కు నిధులు అవసరం
- కొవ్వూరు-భద్రాచలం లైన్‌పై దృష్టి ఏదీ?

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్ ఈ ఏడాది ఊసూరుమనిపించింది. కేటాయింపులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నా అవి నెరవేరలేదు. కొత్త రైళ్ల ప్రకటన లేకపోగా నిధులు విడుదలలోనూ అన్యాయం జరిగింది. సాధారణ బడ్జెట్‌తోపాటే ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో ఈ ఏడా ది కూడా ఆశలు ఆవిరి అయ్యాయి. దీనికి సంబంధిం చిన కేటాయింపులు విడుదల మాత్రం బయటకు రావడానికి రెండు మూడు రోజులు సమయం పట్టనుంది. అయితే కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడ్డాక అప్పటి కేంద్రరైల్వే మంత్రి సురేష్‌ప్రభు జిల్లాలోని కీలక ప్రాజెక్టు లకు మాత్రం నిధులిచ్చారు. తర్వాత కొత్తగా రైల్వే మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పీయూష్ గోయల్ ఈసారి 2018-19 ఆర్థిక సంవ త్సర రైల్వే బడ్జెట్ ప్రవేశపె ట్టారు.

ఈ నేపథ్యంలో ఈసారి బడ్జెట్‌లో జిల్లా రైల్వే లైన్లపై ప్రజలు ఆశలు పెట్టుకున్నా రు. పశ్చిమగోదావరి జిల్లాలో రైల్వేబడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతీసారి వినిపించే మాట నరసాపురం-కోటిపల్లి రైల్వేలైన్. దీనిని 1925లో ప్రతిపాదించారు. అప్పటి నుంచి ఇది కాగితాలకే పరిమితమైంది. తర్వాత క్రమంలో కాకినాడ నుంచి కోటిపల్లి వరకూ రైల్వేలైన్‌ను ప్రతిపాదించి సుమారు రూ.54 కోట్లతో పూర్తిచేశారు. తర్వాత కోటిపల్లి నుంచి నరసాపురా నికి లైన్‌ను పొడిగించాల్సిఉంది. దీనికి 2000-01 బడ్జెట్‌లో రూ. 700 కోట్లు కేటాయించారు. అయితే పనులు మాత్రం పూర్తి కాలేదు. తర్వాత సర్వేపూర్తి, భూసేకరణ అన్ని పూర్తికాగా తర్వాత సంవత్సరాల్లో అంటే దాదాపుగా తొమ్మిదేళ్ల పాటు నిధులు కేటాయింపు లేదు. దీంతో ఈ పనులు పెండింగ్‌లో పడ్డాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అప్పటి రైల్వేమంత్రి సురేష్ ప్రభు 2017-18 బడ్జెట్‌లో ఏకంగా రూ. 450 కోట్లు కేటాయించారు. దీనికి సంబంధించిన క్షేత్రస్థాయి పనులు ప్రారంభించారు. ఇప్పటికే ఈ పనులకు సంబంధించిన వంతెనలకు టెండర్లు కూడా పిలిచారు. ప్రస్తుత బడ్జెట్ 2018-19లోసాధ్యమైనంత అధికంగా నిధులు కేటాయించి పనులు ముందుకు సాగడానికి కొత్త రైల్వే మంత్రి చేయూతనిస్తారని అంతా ఆశిం చినా ఫలితం లేకపోయింది.


ఇక మచిలీపట్నం - గుడివాడ - భీమవరం-నరసాపురం-నిడదవోలు రైల్వే లైన్ పనులు ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్నాయి. అటువంటి పనులకు గడిచిన మూడు బడ్జెట్‌లో కూడా ఆశాజనక కేటాయింపులు జరిగాయి. పనులు కూడా వేగవంతంగా పూర్తిచే యడం ద్వారా డబ్లింగ్ పనులు పూర్తయి లైన్ అందు బాటులోకి వస్తుందని అంతా ఆశిస్తున్నారు. ప్రారంభం లో పనులు నడిచిన విధంగా తర్వాత కాలంలో సాగక పోవడం పట్ల వచ్చిన నిధులను వినియోగించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతబడ్జెట్ 2017- 18లో రూ.122 కోట్లు కేటాయించారు. తిరిగి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయింపు మరిచిపోకుండా చేస్తే దీని ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు పూర్తవుతాయనే ఆశతో ప్రజలు ఉన్నా, ఫలితం లేకపోయింది..

కొవ్వూరు-భద్రాచలంపైనా ఆశలు...

1965లో కొవ్వూరు-భద్రాచలం రైల్వేలైన్‌ను ప్రతిపాదించారు. పశ్చిమ ఏజెన్సీలతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు పల్లెలకు రైలుమార్గం ఏర్పడనుంది. దీంతో సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు రవాణా ఇబ్బందిలేకుండా సాగుతుంది. అయితే 2010-11లో రూ.965 కోట్లు కేటాయించి దీనిని అప్పటి ఉమ్మడి రాష్ట్రం 50 శాతం భరించాలని ప్రతిపా దించింది. అయితే తర్వాత సంవత్సరాల్లో పెద్దగా ఈ లైన్‌కు కేటాయింపు లేదు. 2016-17లో మాత్రం రూ.5 కోట్లు ఇచ్చారు. గత బడ్జెట్‌లో దీనికి కేటాయింపులే లేవు.

కానరాని కొత్త రైళ్ల ప్రతిపాదన...

ఎప్పటిమాదిరిగానే సగటు రైల్వే ప్రయాణికుడు డిమాండు ఉన్న పాంతాలకు రైళ్లను నడపాలని కోరుతున్నారు. ప్రధానంగా తిరుపతి, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలకు రైళ్ల సంఖ్యను పెంచాలంటున్నారు. రాత్రిపూట రైళ్లతోపాటు, పగటిపూట అందరికీ సౌకర్యంగా ఉండే విధంగా రైళ్లను వేయాలంటున్నారు. అలాగే ప్రధాన రైల్వేస్టేషన్లల్లో సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉంది. ఏలూరు స్టేషన్‌లో లిఫ్ట్ సౌకర్యం గత బడ్జెట్‌లో ప్రతిపాదించినా ఇప్పటివరకూ పనులు ప్రారం భం కాలేదు. మరోవైపు ఏపీకి ప్రత్యేక రైల్వే జోన్ కేటాయిస్తామని విభజన చట్టంలో పొందుపరిచారు. కేంద్రం ఇప్పటికే మూడు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా ఈ విషయంలో రాష్ట్రానికి మొండిచేయి చూపింది. ఈ సారైనా ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం చేయాలని కోరినా ఫలితం లేకపోయింది. దీంతో పాటు రైల్వేలైన్లను పెంచాలన్న డిమాండ్ కూడా నెరవేరలేదు.



బడ్జెట్ బ్రీఫ్ కేసు వెనక

కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోయే ముందు ఆర్థిక మంత్రి పార్లమెంట్ భవనాన్ని చేరుకుని తన చేతిలోని బడ్జెట్ బ్రీఫ్‌కేస్‌ను చూపుతూ ఫొటోలకు ఫోజులు ఇవ్వడం ఏటా కనిపించే దృశ్యమే. దీనివెనక కూడా ఓ ఆసక్తి దాయకమైన కథ ఉంది. ఈ వ్యవహారం కూడా బ్రిటిష్ పరంపర నుంచి వచ్చినదే.

సంప్రదాయంగా మారిన పొరపాటు...

బడ్జెట్ ప్రవేశపెట్టబోయే ముందర బడ్జెట్ పత్రాలున్న బ్రీఫ్ కేస్ చేతబట్టుకుని ఆర్థికమంత్రి ఫోటోగ్రాఫర్లకు పోజులివ్వడం దాదాపు 150 ఏళ్ల నుంచి వస్తున్న సంప్రదాయం. భారతదేశానికి సంబంధించిన తొలి వార్షిక బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన బ్రిటీష్ ఆర్థిక మంత్రి జార్జి వార్డ్ హంట్ చేసిన ఒక పొరపాటుతో ఇలా బ్రీఫ్‌కేస్‌తో ఫోజులు ఇచ్చే సంప్రదాయం మొదలైంది. 1869లో భారతీయ వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన అప్పటి ఆర్థిక మంత్రి జార్జి వార్డ్ హంట్ బడ్జెట్ ప్రతులను ఇంటి వద్దే మరిచిపోయి సభకు వెళ్లిపోయాడు. తీరా సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి సభాపతి అనుమతి ఇచ్చాక చూసుకుంటే బడ్జెట్ పేపర్లు లేవు. తాను బడ్జెట్ ప్రతులను ఇంటి వద్దే వదిలేసి వచ్చానని అప్పుడు గాని గుర్తుకు రాలేదు. దీంతో ఆ తరువాతి ఏడాది నుంచి ఆర్థిక మంత్రులు ఎవరు వచ్చినా సరే. బడ్జెట్ పత్రాలున్న బ్రీఫ్‌కేస్ తాము మరచిపోలేదని చెప్పేందుకు గుర్తుగా మీడియా ముందు ఆ బ్రీఫ్‌కేస్‌ను ప్రదర్శించేవారు. ఆపై స్వతంత్ర భారతంలోనూ ఇన్నాళ్లుగా ఇదే సంప్రదాయం కొనసాగుతూ వస్తోంది.



కళకళలాడే చీరే కట్టి..

సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ దర్శకత్వంలో సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై. లి. అధినేత సి.కళ్యాణ్ నిర్మించిన చిత్రం 'ఇంటిలిజెంట్'. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఫుల్‌లెంగ్త్ ఎంటర్ టైనర్ ఇది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రిలీజ్ అవుతోంది. ఎస్.ఎస్.థమన్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఆడియోలోని మూడు పాటలను రిలీజ్ చేశారు. చివరి నాల్గవ పాట 'కళ కళ కళామందిర్ చీరే కట్టి' పాటను హైదరాబాద్ కూకట్‌పల్లి కళామందిర్ షోరూమ్‌లో లాంచ్ చేశారు. హీరో సాయిధరమ్‌కు, హీరో ఋన్ లావణ్య త్రిపాఠి, వి.వి.వినాయక్, నిర్మాత సి.కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సి.వి.రావు, కళామందిర్ కళ్యాణ్ పాల్గొన్నారు. భాస్కరభట్ల రాసిన 'కళ కళ కళా మందిర్' పాటను కళామందిర్ కళ్యాణ్ లాంచ్ చేశారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఫిబ్రవరి 4న రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్సులో ఘనంగా జరగనున్న విషయం తెలిసిందే!

సాయిధరమ్ తేజ్ చిరు సాయం

సూర్యాపేట జిల్లాకు చెందిన రంగుల నరేష్ యాదవ్ దివ్యాంగుడు. అంతర్జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టుకు ఎంపికైనా అక్కడికి వెళ్లేందుకు డబ్బులు లేక పారా అథ్లెట్ నరేష్ అనేక ఇక్కట్లు పడుతున్నాడు. ఈ విషయం తెలిసి వెంటనే హీరో సాయిధరమ్ తేజ్ స్పందించారు. నరేశ్ యాదవ్‌కు లక్ష రూపాయిల చెక్కును స్వయంగా అందజేశారు. నరేష్ గురించిన వివరాలు, వాలీబాల్ ప్రాక్టీస్‌కు సంబంధించిన వివ రాలను అడిగి తెలుసుకున్నారు. వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో విజయం సాధించాలని కోరుతూ నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



అందరూ మెచ్చే చిత్రం

నేచరల్ స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం అ. కాజల్ అగర్వాల్, రెజీనా కసండ్ర, ఈషా రెబ్బా, శ్రీనివాస్ అవసరాల, నిత్యామీనన్, మురళీ శర్మ, ప్రియదర్శి తదితరులు నటించారు. ప్రశాంత్ వర్మ దర్శకుడు. ప్రశాంతి త్రిపిరినేని నిర్మాత. ఈ సినిమా ఫిబ్రవరి 16న విడుదలవుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ వేడుకలో... ఎస్.ఎస్. రాజమౌళి మాట్లాడుతూ – ట్రైలర్ చూసిన వెంటనే సినిమా చూడాలనే ఆసక్తి ఏర్పడింది. అది కూడా ఒకరోజు ముందుగానే. సినిమా సూపర్‌హిట్ అవుతుందనే ఫీలింగ్ కలిగింది. నాని వరుసగా హిట్స్ మీద హిట్స్ కొట్టేస్తున్నాడు. నాని సినిమా అంటే డెఫనెట్ హిట్టేనని అందరికీ ఫీలింగ్ కలిగింది. దీన్ని దాటి మరో స్టెప్ పైకి వెళ్లాలని కోరుకున్నాను. రెజీనా లుక్ చూడగానే అందులో అందం, బోల్డ్‌నెస్ ఆకట్టుకుంది. ఈ అమ్మాయి ఈ ఒక రోలే చేస్తుందా! మరో సినిమా చేయదా! అని కూడా అనిపించింది. ఈ సినిమాలో నటించిన అందరినీ చూస్తుంటే, చాలా ఆసక్తిగా అనిపిస్తుంది. ఈ సినిమా ట్రెండ్ సెట్టర్ అవుతుందని భావిస్తున్నాను' అన్నారు. ఎం.ఎం.కీరవాణి మాట్లాడుతూ – వాల్‌పోస్టర్ అనే బ్యానర్ పేరే నాకు బాగా నచ్చింది. ప్రశాంత్ అండ్ టీంకి, నిర్మాతలు ప్రశాంతి, నాని సహా అందరికీ ఆల్ ది బెస్ట్' అన్నారు. అనుష్క మాట్లాడుతూ 'ఇందులో చేసిన 11 క్యారెక్టర్స్ అన్నీ సినిమాపై ఆసక్తిని క్రియేట్ చేసింది. సినిమా అందరికీ తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. నాని మాట్లాడుతూ – 'ఇదొక తిక్క సినిమా. మన అందరిలో కాస్త తిక్క ఉంటుంది. ఆ తిక్కను శాటినైస్ చేసే సినిమా ఇది. హీరోగా నాని సినిమా చేస్తున్నాడు కదా! ఇప్పుడు సినిమాలెందుకు అన్నవారున్నారు. ప్రొడ్యూస్ చేయడం ఏదేని లాభసాటిగా ఉంటుందా అని కూడా కొందరు అనుకున్నారేమో కానీ ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడం వల్ల నాకు నిర్మాతలపై గౌరవం పెరిగింది. నిర్మాతలందరికీ హ్యాట్సాఫ్. ప్రశాంత్ కథ చెప్పగానే, నాకు కొత్తగా అనిపించింది. తన దగ్గర ప్రొడ్యూసర్స్ లేరనిపించింది. ఈ కథను సరిగ్గా హ్యాండిల్ చేసే నిర్మాత కావాలనిపించింది. ఒక మంచి ప్రొడ్యూసర్‌నిస్తాను. నువ్వు తొందరపడొద్దు అని తనకి చెప్పాను. ఇద్దరు, ముగ్గురు పేర్లు అనుకున్నా, వారికి చెప్పే ధైర్యం నేనే చేయలేకపోయాను. కరెక్ట్‌గా నిన్నుకోరి అడిగా అడిగా సాంగ్ పాడే సమయంలో ప్రశాంత్ కనపడ్డాడు. తను చేప వాయిస్ ఓవర్ కోసం వచ్చినప్పుడు కథ విన్నాను. నాకు నచ్చింది ప్రశాంత్ ఈ సినిమాను నేనే ప్రొడ్యూస్ చేస్తున్నాను అని చెప్పాను. ఈరోజు వరకు నేను సినిమాలోనే సంపాదించాను. ఈ మొత్తాన్ని సినిమాపై పెట్టడానికి నేను రెడీ. ఇలాంటి ఐడియాను నేను సపోర్ట్ చేయకపోతే మంచి కథలు తెలుగులో రావని పించి నేనే సినిమాకు నిర్మాతగా మారాను' అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ – .'ఏదో చిన్నగా చేద్దామని అనుకున్నాను. కానీ నాని ఫీల్డ్‌లోకి రాగానే సినిమా చాలా పెద్దదైంది. నిత్యా, ఈషా, కాజల్, రెజీనా, ప్రియదర్శి, మురళీశర్మ అందరికీ థాంక్స్. నాని ఎక్కువ ఇన్‌వాల్వ్ అయిపోతారని చాలా భయపెట్టారు. కానీ ఆయన నా వర్క్ లో ఇన్‌వాల్వ్ కాలేదు. బెటర్‌మెంట్ కోసం కొన్ని సలహాలిచ్చారంతే. ఇక బడ్జెట్ విషయంలో కూడా నేను చెప్పిన దాని కంటే ఎక్కువే అయ్యింది. ఎంత పెరిగిందో నాకు కూడా తెలియదు. నాని కూడా ఎప్పుడూ డిస్కస్ చేయలేదు. గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్' అన్నారు. శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ – 'సినిమా చూసే ప్రేక్షకులు కొత్త అనుభూతికి లోనవుతారు.

కిర్రాక్ అనిపిస్తున్న ట్రైలర్



మంచి కథలను ఎంపిక చేసుకొని వరుస విజయాలతో దూసుకెళుతున్న హీరో నిఖిల్ సిద్దార్థ్ తాజాగా ఎ టివి సమర్పణలో ఎ కె ఎంటర్టైన్మెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించు కిర్రాక్ పార్టీలో నటిస్తున్నారు.. ఈ చిత్రానికి నిర్మాత రామ బ్రాహ్మమ్ సుంకర కాగా, దర్శకుడు శరన్ కొప్పిశెట్టి. ఈ చిత్రంలో నిఖిల్ కు జంటగా సిమ్రాన్ పరీన్జా, సంయుక్త హెగ్డే నటిస్తున్నారు ఈ సినిమా టీజింగ్ ట్రైలర్ ప్రసాద్ ల్యాబ్ లో దర్శకుడు తేజ అతిథిగా విచ్చేసి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ నిర్మాత అనిల్ సుంకర బ్యానర్లో సినిమా చేస్తున్నా. అందుకే రావడం జరిగింది. ఇక టీజర్ అయితే మళ్లీ. మళ్లీ చూసేలా అనిపిస్తోంది. నిఖిల్‌కు స్నేహితులుగా నటించిన వారందరూ చాలా న్యాచురల్ గా ఫ్రెష్ గా ఉన్నారు' అన్నారు.. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ... టీం అంతా చాలా అనుభవం ఉన్నవాళ్ళలా చేశారు. చాలా బాగొచ్చింది. కాలేజ్ డ్రాప్ లో వచ్చిన సినిమాల్లోనే బెస్ట్ ఫిల్మ్ గా నిలుస్తుందని మాత్ర ఖచ్చితంగా చెప్పగలను అని చెప్పారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ ఈ చిత్రలో నేను లీడర్ అయినా మా లీడర్ మాత్రం నిర్మాత అనిల్ సుకర గారే. హ్యాపీ డేస్ సినిమాతో ఇలానే కొత్తవారితో కలసి పనిచేసే అదే ఫీల్ ఇప్పుడు ఈ కిర్రాక్ పార్టీ చిత్రంతో కలుగుతోంది. సినిమా షూటింగ్ పూర్తి అయ్యేటప్పుడు మేము అంతా ఏడ్చేశాము. చాలా...చాలా ప్రత్యేకమైన సినిమా నాకు. తప్పకుండా అందరికీ నచ్చే సినిమా అవుతుంది.. హీరోయిన్స్ ఇద్దరూ బాగా నటించారు. అందరికీ మంచి సినిమా అవుతుందని ఆశిస్తున్నా అన్నారు. దర్శకుడు శరన్ మాట్లాడుతూ కన్నడలో బిగ్గెస్ట్ ఫిల్మ్ కిర్రిక్ పార్టీ... ఆ ఫ్లావర్ పోకుండా తెలుగు నేటివిటీ కి తగ్గట్టు చిత్రీకరించాము. అవకాశం ఇచ్చిన నిఖిల్‌కు, నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.




ఏదో మ్యాజిక్ జరిగేట్టే ఉంది

ఇటీవలకాలంలో చాలా పాజిటివ్ బజ్ తెచ్చుకున్న సినిమాల్లో నీదీ నాదీ ఒకే కథ' ఒకటి. వేణు ఊడుగుల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం గురించి గత కొన్ని రోజులుగా పరిశ్రమ వర్గాల్లో చాలా మంచిగా చెప్పుకుంటున్నారు. దీనికి తోడు.. అప్పట్లో ఒకడుండేవాడు, మెంటల్ మదిలో చిత్రాలతో మంచి

నీది నాదీ ఒకే కథ నుంచి విడుదలైన ఏదో జరిగే వీడియో సాంగ్‌కి సూపర్ రెస్పాన్స్

విజయాలందుకున్న శ్రీవిష్ణు నటిస్తున్న చిత్రం కావడంతో నీదీ నాదీ ఒకే కథ'పై అంచనాలు పెరగడం మొదలయ్యాయి. ఇప్పుడు ఈ చిత్రం నుంచి విడుదలైన ఏదో జరిగే' అనే వీడియో సాంగ్ చూసినవారందరికీ ఏదో మ్యాజిక్ జరిగేట్టే ఉందనిపిస్తోంది. చూస్తుంటే.. వేణు ఊడుగుల రూపంలో టాలీవుడ్‌కి మరో టాలెంటెడ్ డైరెక్టర్ పరిచయమవుతున్నట్లే కనబడుతున్నాడు. ప్రముఖ యువ కథానాయకుడు రారా రోహిత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తుండడం విశేషం!



జపం జపం జపం కొంగ జపం

బుల్లి తెర ప్రేక్షకులకు సుపరిచితమైన పేరు శామా సికందర్. ఇప్పుడు మరింత పావులర్ అవుతోంది. హాట్ హాట్ స్టిల్స్ తో పాటు కుర్రకారుతో సహా అందరి మతులు నిద్రలు చెడగొట్టేలా భంగిమలు ప్రదర్శిస్తోంది. పైన పిక్ చూస్తున్నారుగా. ఈ పిక్ తనే స్వయంగా షేర్ చేసుకుంది శామా. బీచ్ ఒడ్డున రెండు పీలికల్లాంటి వస్త్రాలు వేసుకుని తను కళ్ళు మూసుకుని ఏదో యోగా చేస్తూ మనం మాత్రం కనురెప్ప వేయనివ్వకుండా చేసిన ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు చాలా మంది స్మార్ట్ ఫోన్స్ లో షేర్ అవుతోంది. ఈ ఫోటో ఒకటికి రెండు సార్లు చూస్తే.. 'కొంగ జపం' అంటే ఏమిటో తెలియనివారికి యిట్టె తెలిసిపోతుంది. మరి ఇంత హాట్ గా రెచ్చిపోయి ఫోజులిచ్చే శామాకు బాలీవుడ్ లో అవకాశాలు వెల్లువలా రావాలే అని మీకు అనిపించినా పాపం ఆ ఒక్క విషయంలో మాత్రం తనను బ్యాడ్ లక్ వెంటాడుతూనే ఉంది. 1998లోనే ప్రేమ్ అగ్గన్ సినిమా ద్వారా తెరంగ్రేటం చేసిన శామా అది అట్టర్ ఫ్లాప్ కావడంతో అట్టే అవకాశాలు దక్కించుకోలేకపోయింది. ఇంతకీ శామా సికందర్ వయసు ఎంతో తెలుసా? 39.అంత వయసు ఉంది అనిపించనివ్వకుండా శామా సికందర్ ఏం చేస్తోందో మరి మనకు తెలియదు!


ఈస్ట్ ఇండియా కంపెనీలా దోచుకు తింటున్న

డిజిటల్ ప్రొవైడర్లపై ఉక్కుపాదం

తెలుగు చలన చ్రి వాణిజ్య మండలి అధ్యక్షులు పి. కిరణ్, సెక్రటరీలు ఎమ్. రామదాసు, కె. శివప్రసాదరావు, తెలంగాణ రాష్ట్ర ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు కె. మురళీ మోహన్, సెక్రటరీ సునీల్ నారంగ్ , దక్షిణాది ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు ఎల్. సురేష్, జాయింట్ సెక్రటరీ శ్రీరవి కొట్టరాకర, తమిళ సినిమా నిర్మాతల సంఘం అధ్యక్షుడు విశాల్, సెక్రటరీ కతీర్ సేన్, కర్ణాటక ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ఎన్.ఎమ్ సురేష్, కెరళ ఫిలిఛాంబర్ అధ్యక్షులు కె. విజయ్ కుమార్, కేరళ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సంఘం అధ్యక్షులు సియ్యాద్ కొక్కెర, కేరళ ఫిలిం నిర్మాతల సంఘం అధ్యక్షులు జి. సురేష్ కుమార్ , నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు తదితరులు కలిసి డిజిటల్ సర్వీసె ప్రొవైడర్స్ తీసుకుంటోన్న ఏకపక్ష నిర్ణయాల గురించి చర్చించుటకు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యింది.

ఈ సమావేశంలో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్‌వారు వసూలు చేయుచున్న ఛార్జీల గురించి మన సినిమా ప్రతిఫలం మనం అందుకోకుండా ఎక్కడి నుంచో వచ్చిన డిజిటల్ ప్రొవైడర్స్ అన్యాయంగా దోచుకుంటున్నారని అందరూ అభిప్రా యపడ్డారు. ఈస్ట్ ఇండియా కంపెనీలా తయారై అధికంగా డబ్బు గుంజుతున్నారని ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ వారిని రాకుండా ఆపేస్తున్నారని సభ్యులదరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్‌వారితో ఒక వారంలోగా సమావేశం ఏర్పాటు చేసి ధరల తగ్గింపు ఇతర్త్ర విషయాలపై చర్చించేందుకు నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులందరూ ముక్తకంఠంతో ఒక వారం రోజులు లోవుగా ఈసమస్యకు పరిష్కారం లభించని యెడల మార్చి 1, 2019 వతేదీ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని థియేటర్లను మూసివేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.

QUBE
UFO
PXD
SCRABBLE





భారత్, శ్రీలంక మధ్య రామసేతు వయసును తేల్చిన శాస్త్రవేత్తలు

చెన్నై : రామసేతు... భారత్‌లోని రామేశ్వరం, శ్రీలంకలోని మన్నార్‌లను కలిపే వంతెన. ఇది రామాయణ కాలంలో సీతాన్వేషణ అనంతరం లంకపై యుద్ధానికి వెళ్లే శ్రీరామ సైన్యం కోసం ఆంజనేయుని ఆధ్వర్యంలో వానర సేన నిర్మించిన వారధి అని అత్యధికులు నమ్ముతారన్న సంగతి తెలిసిందే. ఇక ఈ వంతెనను ఎప్పుడు నిర్మించారన్న విషయాన్ని తేల్చేందుకు ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఇన్‌కాయిస్) శాస్త్రవేత్తలు రెండేళ్ల పాటు శ్రమించారు. ఈ సేతువు దగ్గర ఉన్న సముద్ర శిలాజాలను పరీక్షించాలని నిర్ణయించి, వాటి నమూనాలను అమెరికాలోని బీటా ఎనలిటిక్స్‌కు పంపారు. సముద్ర గర్భంలో 600 మీటర్ల నుంచి కిలో మీటరు లోతులో ఈ వంతెన ఉండగా, సుమారు 35 కిలో మీటర్ల పొడవున ఉంది. ఈ వంతెనపై 75 సెంటీ మీటర్ల నుంచి 130 సెంటీ మీటర్ల లోతుకు తవ్వకాలు జరిపి, అక్కడ లభించిన సిలిసైడ్స్‌ను కార్బన్ డేటింగ్ ప్రక్రియ ద్వారా విశ్లేషిస్తే, ఇది 18,400 ఏళ్ల క్రితం నిర్మించినట్టు తేలిందని శాస్త్రవేత్తలు తెలిపారు. మూడు ప్రాంతాల్లో నమూనాలను సేకరించి పరీక్షలు చేయించామని, ఇన్‌కాయిస్‌తో పాటు చెన్నైలోని అన్నా యూనివర్శిటీ శాస్త్రవేత్తలు పాల్గొన్నారని వెల్లడించారు.

బడ్జెట్ ముఖ్యాంశాలు

- ఉప రాష్ట్రపతికి రూ. 4 లక్షలు, గవర్నర్లకు రూ. 3.5 లక్షలు.
- 2020లోగా 50 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ.



- రూ. లక్ష కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని చేరుకున్నాం.
- 2018-19లో డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం రూ. 80 వేల కోట్లు.
- గోల్డ్ మానిటైజేషన్ విధానంలో మరిన్ని మార్పులు తెస్తాం.
- 2017-18 సవరించిన బడ్జెట్ రూ. 21.54 లక్షల కోట్లు.
- 2018-19 స్థూల జాతీయ ఉత్పత్తిలో ద్రవ్య లోటు అంచనా 3.3 శాతం.
- 2018-19 బడ్జెట్ అంచనా రూ. 21.57 లక్షల కోట్లు.
- 12.6 శాతం పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు.



- పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాల పెంపు.
- ఐదేళ్లకోసారి ఎంపీల వేతనాల్లో మార్పు.
- రీజనల్ కనెక్టివిటీ కోసం కొత్తగా 56 విమానాశ్రయాలు, 11 హెలిప్యాడ్‌లు.
- ఈ సంవత్సరం జీఎస్టీ వసూళ్లు 11 నెలలే అందుతున్నాయి.
- 11 శాతం పెరిగిన వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు.
- 8.72 కోట్లకు చేరుకున్న పన్ను చెల్లింపుదారుల సంఖ్య.
- బ్లాక్‌మనీపై చేస్తున్న పోరాటం సత్ఫలితాలను ఇస్తోంది.
- 2016-17లో పన్ను చెల్లింపుదారులు 19.25 లక్షల మంది పెరిగారు.
- గత రెండేళ్లలో భారీగా పెరిగిన పన్ను వసూళ్లు.
- 40 శాతం పెరిగిన రిటర్న్‌లు దాఖలు చేసిన వారి సంఖ్య.
- మారని వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితులు.
- కొనసాగనున్న ప్రస్తుత శ్లాబ్ విధానం.
- వేతన జీవులకు ప్రయాణ, వైద్య ఖర్చులపై రూ. 40 వేల వరకూ పన్ను రాయితీ.
- సీనియర్ సిటిజన్ల వైద్య ఖర్చులకు మరింత రాయితీ.



- వయో వృద్ధులకు అదనపు రాయితీ రూ. 60 వేల నుంచి రూ. లక్షకు పెంపు.
- వయో వృద్ధుల డిపాజిట్లపై రూ. 50 వేల వరకూ టీడీఎస్ రద్దు.
- తీవ్ర అనారోగ్యాల బారిన పడ్డ సీనియర్ సిటిజన్లకు ఇల్‌నెస్ డిడక్షన్ రూ. 50 వేలు.
- రూ. 250 కోట్ల టర్నోవర్ ఉన్న కార్పొరేట్ కంపెనీలపై 25 శాతం పన్ను.
- స్టాండర్డ్ డిడక్షన్ ద్వారా ప్రభుత్వ ఆదాయంలో రూ. 8 వేల కోట్ల లోటు.
- మొబైల్ ఫోన్ల దిగుమతులపై కస్టమ్స్ సుంకాలు 15 నుంచి 20 శాతం పెంపు.
- దిగుమతి చేసుకునే వస్తువులపై సామాజిక అభివృద్ధి సెస్ పెంపు.
- సామాజిక అభివృద్ధి సెస్ 10 శాతానికి పెంపు.
- విద్యాభివృద్ధి సెస్ 4 శాతానికి పెంపు.



వాయు సేనకు మరో అస్త్రం

- ఆటోమేటిక్ కంట్రోల్ సిస్టమ్‌తో తొలిసారి ఎగిరిన యుద్ధ హెలికాప్టర్
- హిందుస్థాన్ ఏరోనాటిక్స్ అభివృద్ధి చేసిన చాపర్
- 5.8 టన్నుల బరువుండే యుద్ధ హెలికాప్టర్
- స్వీయ నియంత్రణ వ్యవస్థతో దాడులు చేసే సామర్థ్యం

బెంగళూరు : భారత వాయు సేన అమ్ముల పొదిలోకి మరో అత్యాధునిక అస్త్రం వచ్చి చేరింది. ప్రభుత్వ రంగ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) తయారు చేసిన 5.8 టన్నుల బరువైన దేశవాళీ తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ తన స్వీయ ఆటోమేటిక్ ఫ్లయిట్ నియంత్రణ వ్యవస్థ సాయంతో తొలిసారిగా ఎగిరింది. దాదాపు 20 నిమిషాల పాటు ఈ మల్టీరోల్ చాపర్ విజయవంతంగా ఆటోమేటిక్ విధానంలో ఎగిరిందని హెచ్ఏఎల్ చైర్మన్ టి సువర్ణ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హెచ్ఏఎల్ చీఫ్ టెస్ట్ పైలట్ వింగ్ కమాండర్‌గా గతంలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉన్ని కే పిళ్లై, టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ రాజేష్ వర్మ ఈ హెలికాప్టర్‌లో కూర్చుని ఆటోమేటిక్ వ్యవస్థ పని తీరును పరిశీలించారని, నగరంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న రక్షణ శాఖ ఎయిర్ పోర్టుపై నుంచి ఇది ఎగిరిందని తెలిపారు. భారత వాయు సేనకు ఈ తరహా




హెలికాప్టర్లను మొత్తం 15 అందించనున్నామని ఆయన తెలియజేశారు. సముద్ర మట్టానికి 5,400 మీటర్ల ఎత్తులో ఉండే సియాచిన్ తదితర ప్రాంతాల్లోనూ ఈ చాపర్లు సమర్థంగా పని చేస్తాయని చెప్పారు. రాత్రి పూటయినా, పగటి పూటయినా లక్ష్యాలను ఇది టార్గెట్ చేసే వ్యవస్థ ఉంటుందని వెల్లడించారు. ఏ రకమైన వాతావరణంలోనైనా టేకాఫ్, ల్యాండింగ్ తీసుకుంటుందని, ఇద్దరు ఇందులో ప్రయాణిస్తూ, శత్రు స్థావరాలపై బాంబులను కురిపించి రావచ్చని సువర్ణ రాజు వెల్లడించారు. దాడులు చేసే వ్యవస్థను కూడా ఆటోమేటిక్ కంట్రోల్ సిస్టమ్ స్వయంగా నిర్వహించే వీలు ఉందని తెలిపారు. కాగా, ఈ తరహా హెలికాప్టర్ల కోసం 2016 మార్చిలో చర్చలు ప్రారంభం కాగా, గత సంవత్సరం ఆగస్టులో కేంద్రం నుంచి క్లియరెన్స్ అందిన తరువాత హెచ్ఏఎల్ పని ప్రారంభించింది.

ఇది రైతు బడ్జెట్ : ప్రధాని



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు కురిపించారు. ఇది రైతు హిత బడ్జెట్ అని ఆయన అన్నారు. బడ్జెట్ అనంతరం ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. రైతులకు, సాధారణ పౌరులకు, వ్యాపారవేత్తలకు బడ్జెట్ అనుకూలంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌తో జీవిత విధానం మరింత సరళంగా మారుతుందన్నారు. అన్ని రంగాలపై బడ్జెట్‌ను కేంద్రీకరించారన్నారు. వ్యవసాయం నుంచి మౌళిక సదుపాయాల కల్పన వరకు కేటాయింపులు జరిగాయన్నారు. రైతులు, దళితులు, గిరిజన వర్గాలు ఈ బడ్జెట్ నుంచి లాభం పొందుతారన్నారు. గ్రామీణ భారతానికి ఈ బడ్జెట్ ద్వారా కొత్త అవకాశాలు వస్తాయని ప్రధాని మోడీ తెలిపారు. అన్ని తరహా పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని తీసుకున్న నిర్ణయం పట్ల ఆర్థిక మంత్రికి కంగ్రాట్స్ తెలిపారు. కనీస మద్దతు ధర రైతులకు విశేషంగా ఉపయోగపడుతుందని ప్రధాని చెప్పారు.



కస్‌గంజ్‌లో తుపాకులు, కత్తులతో యువకుల వీర విహారం

- సంచలనం సృష్టిస్తున్న వీడియో
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా కస్‌గంజ్‌లో ఘటన
- భారత్ మాతాకీ జై అని నినదించిన యువకుడిని కాల్చి చంపిన మరో వర్గం
- తాజా వీడియోపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు
- ప్రధాన నిందితుడి అరెస్ట్

లక్నో : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తర ప్రదేశ్‌లోని కస్‌గంజ్‌లో మత ఘర్షణలు చెలరేగి ఓ యువకుడు మరణించాడు. ఇప్పుడు ఈ ఘటనకు సంబంధించిన తాజా వీడియో ఒకటి బయటకు వచ్చి సంచలనం సృష్టిస్తోంది. చేతుల్లో తుపాకులు, కత్తులతో పెద్దగా అరుస్తూ యువకులు వీర విహారం చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర పేరుతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముస్లింలు మెజారిటీ ప్రాంతమైన బదునగర్ మీదుగా యాత్ర సాగుతుండగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ ప్రారంభమైంది. ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. ఇరు వర్గాలు కాల్పులకు దిగడంతో 22 ఏళ్ల చందన్ గుప్తా మరణించాడు. నౌషద్ అనే మరో వ్యక్తి గాయపడ్డాడు. తిరంగా యాత్ర సందర్భంగా 'వందేమాతరం', 'భారత్ మాతాకీ జై' అంటూ చందన్ గుప్తా నినాదాలు చేశాడు. భారత్‌లో నివసించాలంటే వందమాతరం అనాల్సిందేనని హెచ్చరికలు జారీ చేశాడు. ఈ ఘర్షణకు ఇదే కారణంగా తెలుస్తోంది. కాగా, తాజాగా వెలుగులోకి వచ్చిన కొద్ది నిడివి ఉన్న వీడియోలో తుపాల మోత స్పష్టంగా వినిపిస్తోంది. యువకులు కత్తులు, తుపాకులతో మరో వర్గంపై దూసుకురావడం కనిపించింది. చందన్ గుప్తా మృతికి ముందు ఎవరో మేడపై నుంచి ఈ వీడియోను చిత్రీకరించారు. చందన్ గుప్తా హత్యకు సంబంధించి ప్రధాన నిందితుడు సలీంను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. తాజా వీడియోపై



పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కస్‌గంజ్ ఘర్షణలపై నివేదిక ఇవ్వాలని ఉత్తర ప్రదేశ్‌ను కేంద్ర ప్రభుత్వం కోరింది.



కన్నడ సీమలో మెగా బ్రదర్స్ సవాల్

- వేర్వేరు పార్టీలకు చిరంజీవి, పవన్ ప్రచారం
- త్వరలో కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు
- జేడీఎస్ తరపున పవన్ ప్రచారం చేస్తారని ప్రకటించిన కుమారస్వామి
- కాంగ్రెస్ తరపున ప్రచారం చేయనున్న చిరంజీవి
- కోలార్, బళ్లారి, బెంగళూరు, బీదర్, రాయచూర్ జిల్లాల్లో పర్యటనలు

బెంగళూరు : త్వరలో కర్నాటక ఎన్నికలు జరగనుండడంతో కాంగ్రెస్ నేతగా చిరంజీవి వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేయనుండగా, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జేడీఎస్‌కు ప్రచారం నిర్వహిస్తారని తెలుస్తున్నది. దీనితో మెగా బ్రదర్స్ మధ్య ఎటువంటి మాటల యుద్ధం జరుగుతుందో అన్న విషయమై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఇప్పటికే పవన్ కల్యాణ్ ప్రచారానికి వస్తున్నారని జేడీఎస్ అధ్యక్షుడు హెచ్‌డి కుమారస్వామి ప్రకటించేశారు. కన్నడ సీమలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలైన కోలార్, బెంగళూరు, బళ్లారి, రాయచూర్, చిక్‌బళ్లాపూర్, బీదర్ తదితర జిల్లాల్లో చిరంజీవి, పవన్ కల్యాణ్‌కు ఉన్న అభిమానుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇక వారి ఓట్లను టార్గెట్‌గా చేసుకున్న రాజకీయ పార్టీలు సాధ్యమైనన్ని ఎక్కువ రోజుల పాటు హీరోలతో ప్రచారం చేయించాలని చూస్తున్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున చిరంజీవితో ప్రచారం చేయించే బాధ్యతలను కన్నడ రెబల్ స్టార్ అంబరీష్‌కు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అప్పగించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే చిరంజీవి ప్రచారం చేయాల్సిన రూట్ మ్యాప్ కూడా సిద్ధమైందని, ఆయన వస్తానని హామీ ఇచ్చారని సమాచారం. 2013లో అసెంబ్లీ ఎన్నికల్లో చిరంజీవి చేసిన ప్రచారం కాంగ్రెస్ పార్టీకి లాభించింది. ఆ పార్టీ అధికారంలోకి కూడా వచ్చింది. ఇప్పుడు కూడా చిరంజీవిని పిలిచి ప్రచారం చేయించాలని సిద్ధరామయ్య నిర్ణయించి విషయాన్ని అధిష్ఠానానికి చేరవేసినట్లు, అధిష్ఠానం సైతం అందుకు అంగీకరించి, ప్రచారం నిమిత్తం వెళ్లాలని కోరినట్లు తెలుస్తోంది. ఇక మెగా బ్రదర్స్ రంగంలోకి దిగి, ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేస్తుంటే ఎలా ఉంటుందో?

లాటరీ ద్వారా వీసాలకు స్వస్తి

- డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం
- తల్లిదండ్రులతో నివసించే అవకాశం మైనర్లకే
- ప్రతిభ ఆధారిత వీసాల జారీ
- పలు కీలక సంస్కరణలను ప్రతిపాదించిన ట్రంప్



వాషింగ్టన్ : లాటరీ తీయడం ద్వారా వీసాలను ఇస్తున్న విధానానికి స్వస్తి చెప్పాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. వలస చట్టాలను సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతిభ ఆధారిత వలస విధానాన్ని తెచ్చేందుకు పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని ఆయన పిలుపు ఇచ్చారు. తొలిసారిగా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన ట్రంప్ తనపై ఉన్న దురభిప్రాయాలను తొలగించే ప్రయత్నం చేశారు. తనతో కలసి పని చేసి అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడాలని డెమోక్రాట్లకు పిలుపు ఇచ్చిన ట్రంప్ నాలుగు ప్రధాన సంస్కరణలను ప్రతిపాదించారు. ఎటువంటి పత్రాలూ లేకుండా అమెరికాలో కాలుపెట్టిన 18 లక్షల మంది డ్రీమర్లకు పౌరసత్వం ఇచ్చేందుకు కృషి చేస్తామని, మెక్సికో సరిహద్దులో గోడ సహా సరిహద్దు భద్రత, లాటరీ ద్వారా వీసాల జారీకి ముగింపు, కుటుంబ సమేతంగా వలసలను నివారించడం కోసం కలసి పని చేద్దామని ఆయన కోరారు. రెండు పార్టీల సభ్యులతో కలసి నడిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని దాదాపు 80 నిమిషాలు సాగిన ప్రసంగంలో ట్రంప్ చెప్పారు. నిపుణులైన వారికి, అమెరికా వృద్ధికి కృషి చేస్తూ, ఇక్కడి వారిని గౌరవించే స్వభావంతో పాటు విద్య, ఉద్యోగ అర్హతలు, గుణగణాలు ఉన్నవారికి ప్రతి క్షణమూ స్వాగతం పలుకుతామని ట్రంప్ చెప్పారు. వీసాల నియంత్రణ అంశాన్ని ప్రస్తావిస్తూ, భార్యాభర్తలు, వారి మైనర్ పిల్లలకు మాత్రమే వీసా స్పాన్సర్‌షిప్‌ను పరిమితం చేద్దామని అన్నారు. ప్రస్తుత వీసా విధానంలో వలసదారుడు తన దూరపు బంధువులను కూడా అమెరికాకు తెస్తున్నాడని, ఆ అవకాశం లేకుండా చేయాల్సి ఉందని అన్నారు. దేశంలో ఉన్న అణు ఆయుధాలను ఆధునికీకరించుకోవాల్సిన అవసరం కనిపిస్తోందని, అయితే, వాటిని వాడకూడదని అభిప్రాయపడ్డ ట్రంప్ ఎలాంటి దాడినైనా నిలువరించేలా రక్షణ వ్యవస్థను పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఈ భూమిపై ఉగ్రవాదం ఆనవాళ్లు లేకుండా చేసేందుకు కలసి నడిచే ప్రభుత్వాలకు అమెరికా తన వంతు సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. గత సంవత్సరం ప్రతిజ్ఞ చేసినట్టుగా సిరియాలో ఐఎస్ఐఎస్ అధీనంలోని 100 శాతం భూమిని విడిపించామని తెలియజేశారు. ఈ విషయాన్ని చెప్పడానికి తానెంతో గర్వపడుతున్నానని అన్నారు. అయితే, ఉగ్రవాదం పూర్తిగా తొలగిపోలేదని, వారిని పూర్తిగా ఓడించే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ట్రంప్ దంపతుల మధ్య విభేదాలు?



వాషింగ్టన్ : స్టార్మీ డేనియల్స్ అనే శృంగార తారతో డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని, ఈ విషయం బయటపెట్టకుండా ఉండేందుకు ఆమెకు పెద్ద మొత్తంలో ఆయన చెల్లిస్తున్నారనే వార్తలు వెలువడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు, ఆయన సతీమణి మెలానియాకు మధ్య విభేదాలు తలెత్తాయనే వదంతులు వ్యాపించాయి. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు ముగింపు ప్రసంగం ఇచ్చేందుకు ట్రంప్ స్విట్జర్లాండ్ వెళ్లారు. కానీ, ఆ సమావేశానికి మెలానియా హాజరు కాకపోవడం, అలాగే యుఎస్‌లో బుధవారం తొలిసారి కాంగ్రెస్‌లో ప్రసంగించే కార్యక్రమానికి ట్రంప్‌తో కలసి రాకుండా మెలానియా విడిగా రావడం వంటివి ఆ వదంతులకు ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో వైట్ హౌస్ మీడియా కార్యదర్శి సారా శాండర్స్ స్పందిస్తూ, ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులతో మెలానియా ముచ్చటించాలనుకున్నారని, అందుకే, ట్రంప్ వచ్చిన అనంతరం మెలానియా వచ్చారని తెలిపారు.

తాను ధరించిన ఖరీదైన జాకెట్‌పై వివరణ ఇచ్చిన రాహుల్



న్యూఢిల్లీ : మేఘాలయ రాష్ట్రంలో వచ్చే నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధి ఆ రాష్ట్రంలో పర్యటించారు. యువ ఓటర్లను ఆకట్టుకునే నిమిత్తం కాంగ్రెస్ యూనిట్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన రాహుల్ ఖరీదైన జాకెట్‌ను ధరించారు. ఇంత ఖరీదైన జాకెట్‌ను రాహుల్ ధరించడంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. గతంలో ప్రధాని నరేంద్ర మోడీని 'సూట్ బూట్ సర్కార్' అంటూ రాహుల్ చేసిన విమర్శలను ఈ సందర్భంగా మేఘాలయ బీజేపీ శాఖ ప్రస్తావించింది. సూట్ బూట్ సర్కార్ నల్ల ధనాన్ని అరికట్టిందని, దేశంలో అవినీతిని పారదోలిందని, కాంగ్రెస్ మాత్రం ఇక్కడ సమస్యల ప్రస్తావనకు బదులుగా తమ అసమర్థతను చాటుకుంటోందని ట్విట్టర్ వేదికగా బీజేపీ నాయకులు మండిపడుతూ, రాహుల్ ఫోటోలను పోస్ట్ చేశారు. కాగా, ఈ విమర్శలపై రాహుల్ స్పందిస్తూ, తాను మేఘాలయాకు చేరుకున్నప్పుడు ఈ జాకెట్‌ను తనకు అభిమానంతో కానుకగా ఇచ్చారని అన్నారు. ప్రముఖ బ్రిటిష్ బ్రాండ్ బర్‌బెర్రీ తయారు చేసిన ఖరీదైన జాకెట్‌ను రాహుల్ ధరించారు. దీని ఖరీదు దాదాపు రూ. 63 వేలు.

విమానాన్ని కిందికి దించిన టాయిలెట్ సమస్య



ఓస్లో : టాయిలెట్ సమస్య కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించిన ఘటన జర్మనీలో జరిగింది. నార్వేకు చెందిన విమానం ఒకటి ఓస్లో నుంచి జర్మనీలోని మ్యూనిచ్‌కు వెళుతుండగా విమానంలో టాయిలెట్ సమస్య తలెత్తింది. అప్పటికి విమానం బయలుదేరి గంట దాటింది. ఆ సమయంలో టాయిలెట్ సమస్యను గుర్తించిన అధికారులు వెంటనే విమానాన్ని వెనక్కి మళ్లించారు. ఆ సమయంలో విమానంలో మొత్తం 186 మంది ప్రయాణికులు ఉండగా వారిలో 70 మంది ప్లంబర్లు ఉన్నారు. అంత మందీ ప్రయత్నించినా సమస్యను పరిష్కరించలేకపోవడంతో తప్పని పరి స్థితుల్లో విమానాన్ని వెనక్కి మళ్లించారు. టాయిలెట్ సమస్యను విమానం బయటి వైపు నుంచి సరిచేయాల్సి ఉండడంతో అంత మంది ఉన్నప్పటికీ ఏమీ చేయలేకపోయారని విమాన ప్రతినిధి ఒకరు తెలిపారు. టాయిలెట్ సమస్య తలెత్తినప్పుడు విమానం పది వేల అడుగుల ఎత్తులో ఎగురుతోంది. సమస్యను పరిష్క రించేందుకు తమ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నప్పటికీ విమానం గాలిలో ఉండడం వల్ల సాధ్యపడలేదని రోర్క్‌జోప్ కంపెనీ తెలిపింది. విమానంలో ప్లంబర్లు అందరూ ఈ కంపెనీ ఉద్యోగులే. విమానం తిరిగి ఓస్లో చేరుకున్న తరువాత సమస్యను పరిష్కరించిన అనంతరం మరునాడు విమానం తన గమ్యస్థానానికి చేరుకుంది.

ఒడిశా సీఎంపై కోడి గుడ్లతో దాడికి పాల్పడిన మహిళ



బాలాసోర్ : ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌పై ఓ మహిళ కోడిగుడ్లతో దాడికి దిగిన ఘటన బాలాసోర్‌లో చోటు చేసుకుంది. ఆ వివరాల్లోకి వెళితే, బాలాసోర్‌లో సీఎం నవీన్ పట్నాయక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. అక్కడ ఆయన మాట్లాడుతున్న సమయంలో సభికుల్లో నుంచి వేదిక వద్దకు వచ్చిన ఒక మహిళ ఆయనపై కోడిగుడ్లను విసిరేసింది. దీనిని గమనించిన ఆయన భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆయనకు రక్షణగా నిల్చున్నారు. దీంతో ఆయనకు ఎటువంటి గాయాలూ కాలేదు. వెంటనే పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

తాట తీస్తే కానీ తాళి కట్టలేదు



కర్నూలు : తనను ప్రేమించి, రహస్యంగా సహ జీవనం చేస్తున్న ప్రియుడు వేరొకరితో పెళ్లికి సిద్ధపడడంతో ఆమె సివంగిలా మారింది. ప్రియుడిని అందరి ముందు చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పడమే కాకుండా అతని చేతే తాళి కట్టించుకుంది. ఈ ఘటన కర్నూలు జిల్లా పాణ్యంలోని రామ్‌భూపాల్ రెడ్డి కాలనీలో చోటు చేసుకుంది. కాలనీకి చెందిన దివ్యాబాయి, నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమకు పెద్దలు అడ్డు చెప్పడంతో, రహస్యంగా సహ జీవనం కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో, తన అత్త కూతురును పెళ్లి చేసుకునేందుకు చంద్రశేఖర్ సిద్ధమయ్యాడు. దీనితో, నంద్యాలలో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి చంద్రశేఖర్‌కు చెప్పుతో దేహశుద్ధి చేసింది. తనకు న్యాయం చేయాలని పెద్దలను వేడుకుంది. దీనితో, టెక్కెలోని సుంకులమ్మ ఆలయంలో వీరిద్దరి వివాహాన్ని పెద్దలు జరిపించారు.

బీజేపీని వీడను... కావాలనుకుంటే బయటకు తోసేయండి



న్యూఢిల్లీ : బీజేపీ సీనియర్ నేత, అసంతృప్త వాది, కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీని తాను వీడనని, పార్టీకి తాను దూరం కావాలనుకోవడం లేదని అన్నారు. కావాలంటే బీజేపీయే తనను బయటకు తోసేయవచ్చన్నారు. యశ్వంత్ సిన్హా ఇటీవలే రాష్ట్ర మంచ్ పేరుతో ఓ రాజకీయ వేదిక ఏర్పాటు చేశారు. బీజేపీ సభ్యుడిగా ఉండడం కన్నా ఓ భారతీయ పౌరుడిగా ఉండడమే పెద్ద విషయమని ఆయన అన్నారు. 'నేను పార్టీని వీడను. కానీ, వారు కోరుకుంటే నన్ను బహిష్కరించుకోవచ్చు' అని సిన్హా అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. రాష్ట్ర మంచ్ అనేది రైతులు, నిరుద్యోగుల ఉద్యమమని, ఢిల్లీ, భోపాల్‌లలో కూర్చున్న వారికి రైతుల కష్టాలు తెలియవని ఎద్దేవా చేశారు. ఇటీవలి ఆర్థిక సర్వే సైతం నిరుద్యోగం, రైతుల సమస్యలు, విద్యా సంబంధిత సమస్యలను ఎత్తిచూపించిందన్నారు.

ఐపీఎల్‌కు 7.7 లక్షల ట్వీట్లు

బెంగళూరు : మన దేశంలో ఐపీఎల్‌కు ఉన్నంత క్రేజ్ ఏ లీగ్‌కు ఉండదు. అలాంటి లీగ్‌లో ఆటగాళ్ల ఎంపికకు జనవరి 27, 28న బెంగళూరులో వేలం నిర్వహించారు. ఈ రెండు రోజులు సామాజిక మాధ్యమాల్లో ఐపీఎల్ హాట్ టాపిక్‌గా మారింది. ఐపీఎల్‌పై ఈ రెండు రోజుల్లో చేసిన ట్వీట్లు ఎన్నో తెలుసా.. సుమారు 7,70,000. ఇందులో ఎక్కువగా ఇంగ్లాండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ గురించే నెటిజన్లు మాట్లాడు కున్నారట. అంతేకాదండోయ్ వేలాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన వారి సంఖ్య కూడా భారీగా పెరిగిందట. గతంతో పోలిస్తే 335శాతం పెరిగిందట. తాజాగా ట్విటర్ గణాంకాలను ఓ సర్వే సంస్థ వెల్లడించింది. ఇందులో జనవరి 27, 28న ఐపీఎల్ గురించే నెటిజన్లు ఎక్కువ ట్వీట్లు చేసినట్లు తెలిపింది. ఐపీఎల్ 2018 ఆక్షన్ హ్యాష్ ట్యాగ్ పేరిట సుమారు 7,70,000లకు పైగా ట్వీట్లు నమోదు కాగా అందులో 2, 30,000 ట్వీట్లు ఇంగ్లాండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌పై నమోదయాయట. ఈ ఏడాది నిర్వహించిన వేలంలో స్టోక్స్ అందరి కంటే ఎక్కువ ధరకు అమ్ముడైన సంగతి తెలిసిందే. రాజస్థాన్ రాయల్స్ స్టోక్స్ కోసం రూ.12కోట్లు వెచ్చించింది.



భారత్ శుభారంభం



- 6 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం
- డూప్లెసిస్ వీరోచిత శతకం వృథా
- సొంత గడ్డపై చిత్తుగా ఓడిన సఫారీలు
- ఆరు మ్యాచ్‌ల సీరీస్‌లో భారత్‌కు 1-0 ఆధిక్యం



డర్బన్ : వన్డే సీరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. సౌతాఫ్రికా పర్యటనలో భాగంగా ఆరు మ్యాచ్‌ల వన్డే సీరీస్ గురువారం ప్రారంభమైంది. ఇందులో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ (112; 119 బంతుల్లో 10 ఫోర్లు) అద్భుతమైన ఆటకు యంగ్‌స్టర్ అజయంక రహనే (79; 86 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) తోడవ్వడంతో టీమిండియా విజయం నల్లేరుమీద నడక అయింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 269 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ (20), శిఖర్ ధావన్ (35) శుభారంభాన్నిచ్చారు. వీరిద్దరు కలిసి తొలి వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసి పరవాలేదనిపించారు. అయితే పేలవమైన షాట్‌కు రోహిత్ మూల్యం చెల్లించుకోగా... ఊహించని రీతిలో ధావన్ పెవీలియన్‌కు చేరడంతో భారత్ కొంత కష్టాల్లో పడ్డట్టు కనిపించింది. అయితే విరాట్ శతకంతో ఆకట్టుకోగా... రహనే బాధ్యతాయుతమైన ఆటతీరుతో చక్కని భాగస్వామ్యాన్ని నమోదు చేసి భారత్‌ను కష్టాల్లో నుంచి బయటపడేయడంలో సాయపడ్డాడు. అయతే ఆఖరుల్లో ఆరు పరుగుల తేడాతో ఈ ఇద్దరు వికెట్లు చేజార్చకోవడంతో మిగిలిన పనిని విరాట్ పాండ్యా (3), ధోనీ (4) పూర్తి చేశారు. నిర్ణీత 50 ఓవర్లకు గాను మరో 4.3 ఓవర్లు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించి ఆరు మ్యాచ్‌ల సీరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిలకడగా ఆడింది. ఓపెనర్ హషీమ్ ఆమ్లా (16; 17 బంతుల్లో 1 ఫోర్లు)ను బుమ్రా సౌతాఫ్రికా జట్టు స్కోరు 30 వద్ద ఔట్ చేశాడు. అయితే మరో ఓపెనర్ డికాక్ (34; 49 బంతుల్లో 4 ఫోర్లు) డుప్లెసిస్ (120)తో కలిసి స్కోరును పరుగులు పెట్టించాడు. రెండో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం అందించాడు. నిలకడగా ఆడుతున్న అతడిని జట్టు స్కోరు 83 పరుగుల వద్ద చాహల్ ఎల్బీగా పెవిలియన్ పంపించాడు. అయితే రీప్లేలో అది నాటౌట్‌గా తేలింది. ఈ క్రమం లో వరుసగా మార్క్రమ్ (9), డుమిని (12), డేవిడ్ మిల్లర్ (7)ను మణికట్టు ద్వయం కుల్‌దీప్, చాహల్ వరుసగా ఔట్ చేయడంతో ఆ జట్టు కష్టాల్లో పడింది. ఈ లోపు డుప్లెసిస్ అర్ధశతకం సాధించాడు.

డుప్లెసిస్ విలువైన భాగస్వామ్యాలు

జట్టు తక్కువ పరుగులకే విలువైన వికెట్లు కోల్పోయినా దక్షిణాఫ్రి కా సారథి డుప్లెసిస్ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. అతడికి ఆల్‌రౌండర్ క్రిస్ మోరిస్ (27; 43 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అండిలే ఫెహ్లుక్ వాయో (27 నాటౌట్; 33 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) అండగా నిలిచారు. ముఖ్యంగా మోరిస్ చక్కగా షాట్లు ఆడాడు. డుప్లెసిస్‌తో కలిసి స్పిన్నర్ల బౌలింగ్‌లో నిలకడగా ఆడాడు. 35 ఓవర్ల తర్వాత పేసర్లు రంగంలోకి దిగగానే భీకరమైన షాట్లు ఆడాడు. మరో వైపు డుప్లెసిస్ వేగం పెంచాడు. వీరిద్దరూ 6వ వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి స్కోరును 200 దాటించారు. ఈ క్రమంలో భారీ షాట్ ఆడబోయిన మోరిస్‌ను కుల్‌దీపే ఔట్ చేశాడు. అప్పుడు జట్టు స్కోరు 208. మోరిస్ పెవిలియన్ చేరినా ఫెహ్లుక్వాయోతో కలిసి డుప్లెసిస్ నిలకడగా ఆడాడు. శతకం సాధించాడు. ఆ తర్వాత చెలరేగి ఆడి వరుసగా బౌండరీలు, సిక్సర్లు బాదే శాడు. దీంతో స్కోరు 250 దాటేసింది. అయితే ధారాళంగా పరుగులిచ్చిన భువినే జట్టు స్కోరు 264 వద్ద డుప్లెసిస్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత ఫెహ్లుక్ వాయో రాణించడంతో దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. భువి 10 ఓవర్లు వేసి 71 పరుగులు ఇచ్చాడు.

సహనానికీ ఓ హద్దు ఉంటుంది

- నాలుగేళ్లయినా నిధులివ్వడం లేదు
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీలేదు
- ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలి
- నాలుగేళ్లుగా సహనంతో ఉన్నాం
- టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్



ఢిల్లీ, సూర్య ప్రతినిధి : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై టీడీపీ ఎంపీలు భగ్గుమంటున్నారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని, నాలుగేళ్లయినా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఓర్పు, సహనానికి ఓ హద్దు ఉంటుందని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీలేదని చెప్పారు. ఏపీ ప్రజల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ కాబట్టి నాలుగేళ్లుగా సహనంతో ఉన్నామన్నారు. ఏపీకి అన్యాయం జరిగితే పదవులు వదులు కోవడానికి సిద్ధం అన్నారు.

బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం



- విశాఖ రైల్వే జోన్ హామీలపై ప్రకటన ఎందుకు చేయలేదు
- కడప ఉక్కు పరిశ్రమ, దుగరాజపట్నం పోర్టు ఏమయ్యాయి
- విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్ ఏమైంది
- రాష్ట్ర ప్రజలకు ఈసారీ నిరాశే ఎదురయ్యింది
- ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

విజయవాడ, సూర్యబ్యూరో : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఇది పూర్తిగా ఓట్ల గారడి బడ్జెట్ అని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఏపీసీసీ కార్యాల్యం నుంచి ప్రకటన విడుదలచేశారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని చట్టబద్ధమైన ప్రధాన హామీలకు కేటాయింపులు లేవని అన్నారు. ముఖ్యంగా రాజధానికి, రెవెన్యూ లోటు భర్తీకి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వడంలేదని చెప్పారు. కడప ఉక్కు పరిశ్రమ, దుగరాజపట్నం పోర్టు ఏమయ్యాయి విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖ రైల్వే జోన్ హామీలపై ప్రకటన ఉంటుందనుకున్న రాష్ట్ర ప్రజలకు ఈసారీ నిరాశే ఎదురయ్యింది. ఎన్నికల దృష్ట్యా మెట్రో రైలుకు 17 వేల కోట్ల కేటాయింపు చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాలకు 11,500 కోట్లు అవసరం కాగా 385 కోట్లు కేటాయించారు. ఇవన్నీ చూస్తే విభజిత ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని స్పష్టం అవుతోంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేంద్రం ముందు తాకట్టు పెట్టారని, ప్రత్యేక హోదాను చంద్రబాబు అడగ్గానే లేదని స్వయంగా బీజేపీ నేతలు చెప్పడం చూస్తుంటే ఏపీకి బీజేపీ, టీడీపీ లు ఇద్దరూ ఉమ్మడిగా ద్రోహం చేశారని స్పష్టం అవుతుంద్నారు.కొత్త నీటి పథకాలు గాని, రైతుల్ని రక్షించగల పథకాలు, నిధులు గాని లేవని రఘువీరారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి తనకున్న అవినీతి, ఇతర అవసరాలకోసం రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టారని అన్నారు. బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు లేకపోవడానికి చంద్రబాబు వైఖరే కారణమ్ని అన్నారు. ఢిల్లీని మించిన రాజధానిని నిర్మించి ఇస్తామని చెప్పిన మోదీ మాటలు ఏమైయాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి మొండి చేయి చూపిందని, రాష్ట్ర ప్రజలను మోసగించిందని రఘువీరారెడ్డి అన్నారు.


యో యో తప్పని సరిగా పాసవ్వాలి



న్యూఢిల్లీ : భారత జట్టులో స్థానం సంపాదించాలంటే సదరు ఆటగాడు ముందుగా యో యో తప్పనిసరిగా పాసవ్వాలి. తాజాగా ఇదే పద్ధతిని ఐపీఎల్‌లోనూ రానున్నట్లు సమాచారం. ఐతే ఈ పరీక్షను అన్ని ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్లకు నిర్వహించడం లేదు. ఒక్క రాజస్థాన్ రాయల్స్ మాత్రమే తమ జట్టులోని ఆటగాళ్లకు యో యో తప్పనిసరి చేయాలని యోచిస్తోందట. యో యోలో పాసయ్యేందుకు రాజస్థాన్‌కు ఎంపికైన పలువురు భారత ఆటగాళ్లు సాధనలో నిమగ్నమయ్యారట. అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో రాణించాలంటే ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం యో యో నిర్వహించడంలో తప్పులేదని... ఐపీఎల్ లాంటి టోర్నీకి ఇది సరైన నిర్ణయం కాదని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరి రాజస్థాన్ యో యో తప్పనిసరి చేస్తుందో లేదంటే ఆ నిర్ణయాన్ని విరమించుకుంటుందో చూడాలి మరి. ఈ ఏడాది 11వ ఐపీఎల్ సీజన్ ఏప్రిల్ 7న ముంబైలో ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే.

బడ్జెట్‌లో ఏపీకి పంగ నామాలు

టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి పంగ నామాలు పెట్టినట్టుందని తెలుగుదేశం పార్టీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం జేసీ మాట్లాడుతూ జైట్లీ బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్థాయిని మరిచి కేంద్రం చుట్టూ తిరిగినా ప్రయోజన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి అన్యాయం జరిగిందని తెలిపారు.

విశాఖ రైల్వేజోన్‌పై శీతకన్ను



- ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీకి చెక్
- కేంద్ర బడ్జెట్‌లో కనిపించని వైనం
- 'విభజన' హామీలపై దృష్టిపెట్టని కేంద్రం
- కొన్ని రంగాలకే కేటాయింపులు
- ప్రత్యేక హెూదా తుంగలో తొక్కి...
- ప్రత్యేక ప్యాకేజీ సైతం హుష్‌కాకి
- ఏపీలో రాజకీయ వేడి రగులబోతోందా?
- ప్రతిపక్షాల చేతికి అస్త్రాలు దొరికాయా?
- అధికార, ప్రధాన ప్రతిపక్షం వైఖరి ఎలా ఉండబోతోంది?
- ఎన్నికలకు ముందు చివరి బడ్జెట్‌లోనూ ఏపీకి రిక్తహస్తమే



(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : వచ్చే 2019 దేశ సార్వత్రిక ఎన్నికలలో దక్షణాధిన బలపడాలని యోచిస్తున్న బీజేపీ ఆ దిశగా కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు మాత్రం అన్యాయం చేసింది. మరీ ముఖ్యంగా ఏపీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందంటూ రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. దీంతో ఏ రాష్ట్రంలోని బీజేపీ నేతలు సైతం సంకట స్థితిని ఎదుర్కొంటున్నారు. ఏపీలో బలపడాలని భావిస్తున్న బీజేపీ నేతలకు ఈ బడ్జెట్‌లో ఈ రాష్ట్రానికి ఫలాన చేశామని చెప్పుకొనేందుకే ఏమీ లేకుండా పోయింది. దేశ సార్వత్రిక ఎన్నికలు మరో ఏడాది మాత్రమే సమయం ఉంది. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నందున ఏపీలో బలపడాలని భావిస్తున్న బీజేపీ సర్కార్ సహజంగానే ఏపీకి ప్రత్యేక హోదా, ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కింద భారీగా నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయిస్తూ విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలుచేసే దిశగా ప్రాముఖ్యత ఇస్తుందని అందరూ భావించారు. విశాఖ రైల్లే జోన్‌పై, ఏపీ కొత్త రాజదానికి నిధుల మంజూరుపై ఈ బడ్జెట్‌లోనే కేంద్ర సర్కార్ స్పష్టత ఇస్తుందని యోచించారు. కానీ ఏడాది బడ్జెట్‌లోనూ ఈ అంశాలలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ షాక్ ఇచ్చింది.

విభజన బిల్లు హామీలకు గ్రహణం...?

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు2014ను పార్లమెంట్ ఆమోదించి నాలుగేళ్లు గడుస్తోంది. విభజన చట్టంలోని హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం గంపెడాశలు పెట్టుకుంది. రాజధాని లేకుండా ఏర్పడిన నూతన రాష్ట్రానికి కేంద్రం నుంచి భారీగా నిధులు వస్తాయని ఎంతగానో ఆశించింది. అయితే, నాలుగేళ్లుగా నిరాశే మిగులుతూ వస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లోనూ అదే నిరాశేను మరోసారి కేంద్రంలోని బీజేపీ సర్కార్ మిగిల్చింది. ప్రతి బడ్జెట్‌కు ముందు నిధులు వస్తాయని లెక్కలేసుకోవడం, చివరకు ఉసూరుమనడం పరిపాటిగా మారింది. ఈ నాలుగేళ్లలో ఇప్పటిదాకా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఐదు సార్లు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. విభజన చట్టంలో పొందుపరిచిన హామీల్లో కొన్ని నెరవేరినా వాటికి పూర్తిస్థాయి నిధుల కేటాయింపులు జరగలేదు. ఎన్డీయే ప్రభుత్వం గురువారం తన చివరి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌లోనూ న్యాయం జరుగుతుందని ఆశగా చూసిన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ నిరాశే మిగిలింది.

కేంద్రంపై అధికార, ప్రధాన ప్రతిపక్షం ఒత్తిడి ఏదీ...?

జాతీయ ప్రయోజనల కోసం కేంద్రంతో కలిశాం అని చెప్పే టీడీపీ గానీ ప్రత్యేక హోదా ఇస్తే బీజేపీతో కలుస్తామని చెప్పిన వైసీపీ కానీ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో ఘోరంగా విఫలమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దు, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తే చాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒప్పుకున్నారు. ప్యాకేజీ కింద ఇప్పటిదాకా పైసా కూడా టీడీపీ ప్రభుత్వం రాబట్టలేకపోయింది. నాలుగేళ్లుగా కేంద్రం హామీలను అమలు చేయకపోయినా, నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నా రాష్ట్రంలోని టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీ గట్టిగా గట్టిగా నిలదీసిన దాఖలాలు లేవు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో రాజధాని నిర్మాణం, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో ఇప్పటి వరకు పైసా కూడా విడుదల కాలేదు. 2018-19 బడ్జెట్‌లోనూ పైసా ఇవ్వలేదు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి కేవలం రూ.970 కోట్లు వచ్చాయి. ఇప్పటిదాకా చేసిన పనులకు గాను ఇంకా రూ.3,217 కోట్లు రావాల్సి ఉంది. రెవెన్యూ లోటు కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3,100 కోట్లు రావాల్సి ఉండగా, పైసా కూడా ఇవ్వలేదు.

విశాఖ రైల్వే జోన్ ఇక కలగానే మిగులునా...?

రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీ భవిష్యత్ కోసం నాడు రాష్ట్ర విభజన బిల్లులో ఈ అంశాన్ని చేర్చారు. విశాఖపట్నం రైల్వే జోన్ 50 ఏళ్లనాటి డిమాండ్. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఈ హామీని చేర్చారు. విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో కలిసి విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. నాడు ఈ హామీలు కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ చేసినా ఈ అంశాలను నాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ కూడా అంగీకరించింది. నేడు స్వయంగా బీజేపీ సర్కార్ కేంద్రంలో ఉంది. అయినా రాష్ట్ర విభజన జరిగి దాదాపు నాలుగేళ్లవుతున్నా ఈ హామీ అమలుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రైల్వే జోన్ ఆవశ్యకతను ఏనాడూ కేంద్రం దృష్టికి అటు టీడీపీ గానీ బీజేపీ నేతలు గానీ తీసుకెళ్లలేదన్న విమర్శలున్నాయి. ప్రత్యేక రైల్వే జోన్ సాధన కోసం ప్రతిపక్ష వైసీపీ నాలుగేళ్లుగా పోరాడుతోంది. అయితే ఇప్పుడు కేంద్రంతో జతకట్టాలని చూస్తున్న వైసీపీ నాయకత్వం బడ్జెట్‌లో విశాఖ రైల్వే జోన్‌కు ప్రాధాన్యత ఇవ్వని క్రమంలో బీజేపీపై దూకుడు ప్రదర్శిస్తుందా లేక కేవలం విన్నపాలతో సరిపుచ్చుతుందా అన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

రాజీనామాకు రెడీ

- ఇప్పటికే చాలా సార్లు మేము కేంద్ర మంత్రులతో భేటీ అయ్యాం
- చంద్రబాబు నాయుడు చాలా సార్లు ఢిల్లీకి వచ్చారు
- విభజన తరువాత నష్టపోయిన ఏపీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన వెనకే ఉంటాం
- టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు



ఢిల్లీ, సూర్య ప్రతినిధి : అన్ని రాష్ట్రాలకు ఏ విధంగా నిధులు ఇచ్చామో అదే విధంగా ఏపీకి కూడా ఇస్తామంటే ఎలా అని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ చాలా సార్లు తాము కేంద్ర మంత్రులతో భేటీ అయ్యామని, చంద్రబాబు నాయుడు చాలా సార్లు ఢిల్లీకి వచ్చారని అన్నారు. అయినప్పటికీ ఏపీ గురించి పట్టించుకోకపోతే ఎలా అని అన్నారు. కొత్త రాజధానిని ఏ రాష్ట్రమూ నిర్మించడం లేదని, లోటు బడ్జెట్‌తో రాష్ట్ర పాలనను ప్రారంభించామని తెలిపారు. దేశంలో ఏపీ తప్ప లోటు బడ్జెట్ ఏ రాష్ట్రంలోనూ లేదని అన్నారు. ఏపీ విభజన తరువాత నష్టపోయిందని, వెనకబడి ఉన్న ఈ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రత్యేకంగా ప్యాకేజీ ఇచ్చి అయినా ఆదుకోండని చెబుతున్నామని అన్నారు. చంద్రబాబు నాయుడు ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన వెనకే ఉంటామని, అవసరమైతే రాజీనామా చేయమన్నా చేస్తామని చెప్పారు.తాము రాష్ట్రానికి కావాల్సిన నిధులను అడిగింది ఒక లెక్కలో ఉంటే, వారు ఇచ్చేది మరో లెక్కలో ఉంటోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. పోలవరం జాతీయ ప్రాజెక్టని, అది నిర్ణీత సమయంలో పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, దానికి కూడా తామే కేంద్ర ప్రభుత్వాన్ని అడుక్కోవలసి వస్తోందని అన్నారు. ఏపీకి న్యాయం చేస్తున్నామని చెప్పడానికి ఏపీకి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాల్సిందని అభిప్రాయపడ్డారు. తమిళనాడు, కర్ణాటకకు నిధులు ఇచ్చినట్లు ఏపీకి కూడా సమానంగా నిధులు ఇస్తామంటే ఎలా అని, ఏపీ లోటు బడ్జెట్‌లో ఉందని చెప్పారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·